PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 10 | విజయవాడ, శనివారం 10 ఆగస్టు 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 10 August 2024 | Rs

కమ్యూనిస్టు యోధునికి కన్నీటి వీడ్కోలు

పరిశోధన నిమిత్తం బుద్ధదేవ్ భౌతికకాయం ఆస్పత్రికి అప్పగింత

బుద్ధదేవ్ భట్టాచార్య భౌతికకాయాన్ని కోల్‌కతాలోని ఎస్‌ఆర్‌ఎస్ మెడికల్ కళాశాలకు అప్పగించేందుకు వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం

6

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనుల సాంప్రదాయ డోలును వాయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లో పేదరిక నిర్మూలన

విశాఖ, విజయవాడ, తిరుపతిలలో స్టడీ సర్కిల్స్

ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లోని పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చంద్రబాబు కళాక్షేత్రం ప్రాంగణంలోకి రాగానే గిరిజన సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. గిరిజన మహిళలతో కలిసి ఆయన దింసా నృత్యాన్ని చేశారు. అలాగే సాంప్రదాయ గిరిజన వాయిద్యాలను వాయించారు. అక్కడ వున్న గిరిజనులు బాబు తలపై కొమ్ముకొయ్యను పెట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల ఎగ్జిబిషన్‌ను ఆయన్ రిశీలించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం తీసుకొచ్చిన చైతన్యం కార్యక్రమాన్ని తిరిగి చైతన్యం 2.0గా తీసుకురానున్నట్లు తెలిపారు. ఆఫ్రికా తర్వాత అత్యధిక గిరిజనులు ఉన్న దేశం భారతదేశమేనని అన్నారు. రాష్ట్రంలో కూడా 30లక్షల మంది గిరిజనులు వున్నారని తెలిపారు. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా గిరిజనుల జీవన ప్రమాణాల్లో ఏ మాత్రం మార్పులు లేకపోవడానికి సిగ్గుపడాలన్నారు. ఎన్‌టి రామారావు గిరిజన ప్రాంతాల్లో ఆశ్రమపాఠశాలలను ఏర్పాటు చేస్తే తాను వచ్చాక పెద్ద ఎత్తున గురుకులాలను తీసుకువచ్చామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాబోదనను మెరుగుపరిచేందుకు స్థానికంగా చదువుకున్న యువత వుంటే వారికే శిక్షణ ఇచ్చి ఉపాధ్యాయులుగా పెట్టుకునేందుకు జీఓ నెంబర్ 3ని తెస్తే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు మిగతా 2లో

రైతులను వదలని ఇ-క్రాప్ బెడద

- ఆచూకీ లేని ట్యాబ్‌లు
- ఫోన్లలో డేటా సేకరణ

గుర్తింపునకు నోచుకోని కౌల్దార్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

టిడిపి కూటమి ప్రభుత్వంలోనూ రైతులను 'ఇ-పంట' బెడద వదల్లేదు. గత వైసిపి ప్రభుత్వం రైతులకు అమలు చేసే అన్ని పథకాలకూ ఇ-క్రాప్‌ను తప్పనిసరి చేయడంతో రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు నానా అవస్థలూ పడ్డారు. ప్రభుత్వం చేసే అరకొర సాయాన్నీ కోల్పోయారు. కొత్త ప్రభుత్వంలోనైనా ఇ-క్రాప్ తంటా తప్పుతుందనుకున్న అన్నదాతలకు నిరాశే ఎదురైంది. ఖరీఫ్‌లో ఇ-క్రాప్ బుకింగ్స్‌ను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి ఆ మేరకు కిందికి ఆదేశాలిచ్చింది. ఇదిలా ఉండగా రైతుల పొలాల వద్దకెళ్లి ఏ పంట వేశారో ప్రత్యక్షంగా పరిశీలించి రైతును చేలో నిలబెట్టి ఫొటో తీసుకొని భూమి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. అందు కోసం గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన వేలాది ట్యాబ్‌లు పనిచేయకుండా పోయాయని జిల్లాల నుంచి ఫిర్యాదులందుతున్నాయి. ఆచూకీ లేకుండా పోయినవి కొన్నయితే పని చేయనివి మరికొన్ని. పేరు ఊరు లేని కంపెనీల నుంచి నాసిరకం ట్యాబ్‌లను ఎక్కువ డబ్బు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ఒక్కో ట్యాబ్‌కు రూ.12 వేల వరకు ఖర్చు చేశారని, మండలానికి కనీసం పది పన్నెండు కొన్నారని, విలువ రూ.పది కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీనిపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. అవసరమైతే విచారణ జరిపించే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

సమస్యలు యథాతథం

రాష్ట్రంలో ఖరీఫ్‌లో వ్యవసాయ, ఉద్యానవన, కూరగాయ పంటలన్నీ కలుపుకొని కోటి ఇరవై లక్షల ఎకరాల్లో సాగవుతాయి. వాటన్నింటినీ ఇ-క్రాప్‌లో నమోదు చేయాలి. రైతు సేవా కేంద్రాల (ఆర్‌బికె) సిబ్బంది గడువు లోపు ఆ పని చేయాలి. రెవెన్యూ, వ్యవసాయ, అనుబంధ డిపార్టుమెంట్ల జాయింట్ అజమాయిషీలో ఇ-క్రాప్ బుకింగ్స్ జరగాలి. కలెక్టర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు దశలవారీ చెకింగ్స్, సూపర్ చెకింగ్స్ చేయాలి. గతంలో కొనుగోలు చేసిన ట్యాబ్‌లు పని చేయకపోవడంతో ఈసారి సిబ్బందిని మొబైల్ ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని నమోదు చేయమన్నారు. యాప్ అన్ని మొబైల్స్‌లో సపోర్టు చేయట్లేదన్న ఫిర్యాదులొస్తున్నాయి. వెర్షన్ మారిన ప్రతిసారీ అప్పటి వరకు అప్‌లోడ్ చేసిన డేటా ఎగిరిపోతోంది. ఎర్రర్స్ వస్తున్నాయి. నెట్ ప్రోబ్లమ్ సరేసరి. గతంలోనూ ఈ సమస్యలు వచ్చాయి. అయినా ఇ-క్రాప్‌ను కొనసాగించారు. ఇళ్లు, ఆఫీసుల వద్ద నుంచి సిబ్బంది రైతుల వివరాలు అప్‌లోడ్ చేయడం, రైతు ఫొటో తీసుకోవాల్సిన అవసరం లేదన్న నిబంధన సడలింపు, వెబ్‌ల్యాండ్‌లో డేటాకు సరిపోకపోవడం, పలు సాంకేతిక కారణాల వలన రైతుల వివరాలు సక్రమంగా ఎక్కట్లేదు. దాంతో రైతులు సున్నావడ్డీ, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటల అమ్మకాల వంటి సౌకర్యాలను, ఇతర ప్రభుత్వ సహాయాలను పొందలేకపోయారు. ఈ తంతులో అనర్హుల డేటా నమోదూ జరుగుతోంది. వారు ఎంచక్కా ప్రభుత్వ సాయాలను అక్రమ మార్గాల్లో చేజిక్కించుకుంటు న్నారు.

వాస్తవ సాగుదారులకు ప్రాణ సంకటం

ఎలాంటి గుర్తింపు పత్రాల్లేని కౌలు రైతులకు ఇ-క్రాప్ ప్రాణ సంకటంగా తయారైంది. కొన్నేళ్లుగా బాధలు పడుతున్నారు. గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) ఉన్న వారి పేర్లే ఇ-క్రాప్‌లో ఎక్కుతాయి. భూయజమాని సమ్మతితోనే కౌలు రైతులకు సిసిఆర్‌సిలు అనడంతో వాటి జారీ నామమాత్రంగా ఉంటోంది. దాంతో వాస్తవంగా భూమిపై శ్రమించే వారికి కాకుండా భూ యజమానులకు పథకాలు అందుతున్నాయి. చివరికి పండించిన పంట అమ్ముకోవాలన్నా ఓనర్లపై ఆధారపడటమో లేదంటే దళారులకు తెగనమ్ముకోవడమో జరుగుతోంది. ఈ తడవ ఇ-క్రాప్ వెర్షన్‌లో కౌలు రైతుల కాలమ్ పెట్టారు. అయితే సిసిఆర్‌సి ఉన్నవారినే ఎక్కిస్తున్నారు. ప్రభుత్వ సిబ్బంది పొలం వద్దకెళ్లి విచారించి పంట వేసిన కౌలు రైతుల పేర్లు ఎక్కించట్లేదు. ఆ వెసులుబాటు యాప్‌లో లేదు.

రెజ్లింగ్‌లో అమన్‌కు కాంస్యం

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం

10

వక్ఫ్ బిల్లుపై 31 మందితో జెపిసి

- ముగిసిన పార్లమెంట్

పంచాయతీలకు పంద్రాగస్టు నిధుల పెంపు

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

6

భూములను కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

- వ్యవసాయం, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం
- 'క్విట్ ఇండియా' స్ఫూర్తితో నిరసనలు

3

CREDAI
HYDERABAD

#CREDAIbility
అంటే అందరూ మెచ్చే హైదరాబాద్‌లో
మీకు నచ్చిన ఇల్లు ఎంచుకోవడం.
(మెర్‌సర్స్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే, 2023)

9-11 Aug, 2024
కొంపల్లి, శ్రీ కన్వెన్షన్



TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.

Title Sponsor: OM SREE BUILDERS & DEVELOPERS LLP Experience Happiness
Powered By: APARNA Lead the future
Palladium Sponsor: VASAVI GROUP You dream. We deliver.
Platinum Plus Sponsor: JAIN CONSTRUCTIONS
Platinum Sponsors: indis, Shree Krishna Homes, PrimarK, MAKUTA Crown of Excellence, Janapriya UPSCALE, GK Builders & Developers
Diamond Sponsors: OORJITA, RAGHURAM, HIVISION DEVELOPERS, SUMADHURA Foundation of Happiness
Silver Sponsors: CHAVALA, SUNYUGA Infra Pvt. Ltd., Beams & Columns, AMRUTHA Projects, SBI, Brihaspathi
Silver Plus Sponsor: Schindler
Premium Sponsors: SHANTASRIRAM CONSTRUCTIONS, Modi Builders, MODI PROPERTIES, KAPIL PROPERTIES, BHARATHI CONSTRUCTIONS, CHEELA Life Spaces Pvt. Ltd., GHMC, TG RERA
Banking Partner: Union Bank of India
Event Partner: NAMDHARI EVENTS

లక్కీ డ్రా కూపన్‌తో
కారు గెలుచుకోండి!

అతి పెద్ద వన్-స్టాప్ ప్రాపర్టీ షోను
సందర్శించండి!

Scan & know more
www.credaihyderabad.in
Call: 040 - 40151614

సిఎస్‌తో నావికాదళ వైస్ అడ్మిరల్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భారత నావికాదళ ప్రధాన కేంద్రం న్యూఢిల్లీ వైఎస్ అడ్మిరల్ ఎవై సర్దేశాయి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ రాష్ట్రంలో నావికాదళ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీలో రియర్ అడ్మిరల్ గిరిష్ కె గార్గ్ (విఎస్ఎం) రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కారదర్శి ఆర్‌పి సిసోడియా పాల్గొన్నారు.

జిల్లాల్లో జెండా ఎగురవేసే మంత్రులు వీరే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న జిల్లాల్లో జాతీయ జెండా ఎగురవేసే మంత్రుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ శుక్రవారం విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆ జిల్లా కలెక్టరు దినేష్‌కుమార్ ఎగురవేస్తారు.

వ.స	మంత్రి పేరు	జిల్లా పేరు
1	పవన్ కల్యాణ్	కాకినాడ
2	నారా లోకేష్	గుంటూరు
3	కె అచ్చెన్నాయుడు	శ్రీకాకుళం
4	కొల్లు రవీంద్ర	కృష్ణా
5	నాదెండ్ల మనోహర్	పల్నాడు
6	పి నారాయణ	ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు
7	వంగలపూడి అనిత	అనకాపల్లి
8	సత్యకుమార్ యాదవ్	చిత్తూరు
9	నిమ్మల రామానాయుడు	పశ్చిమ గోదావరి
10	ఎన్‌ఎండి ఫరూక్	వైఎస్‌ఆర్ కడప
11	ఆనం రామనారాయణరెడ్డి	తిరుపతి
12	పయ్యావుల కేశవ్	అనంతపురం
13	అనగాని సత్య ప్రసాద్	విశాఖపట్నం
14	కొలుసు పార్థసారధి	ఏలూరు
15	డోలా బాలవీరాంజనేయస్వామి	ప్రకాశం
16	గొట్టిపాటి రవికుమార్	బాపట్ల
17	కందుల దుర్గేష్	తూర్పుగోదావరి
18	గుమ్మడి సంధ్యారాణి	పార్వతీపురం మన్యం
19	బిసి జనార్ధన్ రెడ్డి	నంద్యాల
20	టిజి భరత్	కర్నూలు
21	ఎస్ సవిత	శ్రీసత్యసాయి
22	వాసంశెట్టి సుభాష్	అమలాపురం
23	కొండపల్లి శ్రీనివాస్	విజయనగరం
24	మండపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి	అన్నమయ్య

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

- గత సిఐడి అదనపు ఎస్‌పి విజయ్ పాల్

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణరాజు చేసిన ఫిర్యాదు ఆధారంగా గుంటూరు నగరపాలెం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ గత సిఐడి అదనపు ఎస్‌పి విజయ్ పాల్ దాఖలు చేసిన కేసులో హైకోర్టు పోలీసులకు నోటీసులిచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను ఈ నెల 20కు వాయిదా వేస్తూ జస్టిస్ విఆర్ కృపాసాగర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కులాలు, వర్గాల మధ్య విబేధాలు రేకెత్తేలా రాఘురామ మాట్లాడి గత ప్రభుత్వాన్ని అస్థిరపాలు చేశారంటూ సిఐడి 2021లో కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణ సమయంలో తనను హింసించి, గాయపరిచారంటూ రఘురామ అప్పటి సిఐడి అధికారి విజయ్ పాల్, గత సిఎం వైఎస్ జగన్, అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు డిజి సీతారామాంజనేయులుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు ఇవ్వాలని పాల్ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

జులైలో పెరిగిన ట్రక్కుల అద్దెలు

- శ్రీరామ్ మొబిలిటీ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది జులైలో దేశంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు సహా అద్దెలు కూడా పెరిగాయని శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్ తెలిపింది. గడిచిన నెలలో యూజ్డ్ కమర్షియల్ వాహనాల ధరలు కూడా భారీగా పెరిగాయని తెలిపింది. ప్యాసింజర్ వాహనాల ధరలు తగ్గాయని పేర్కొంది. ద్విచక్ర వాహన ధరలు స్థిరంగా ఉన్నాయని వెల్లడించింది. ఉపయోగించిన వాణిజ్య వాహనాల ధరలు 5 శాతం నుండి 47 శాతం మధ్య పెరిగాయని పేర్కొంది. కోల్‌కతా-గౌహతి-కోల్‌కతా మార్గంలో ట్రిప్ అద్దెలు 3.9 శాతం పెరిగాయని వెల్లడించింది.

త్వరలో మహిళలకు ఉచిత ప్రయాణం

- 12న ఆర్‌టిసిపై సిఎం సమీక్ష
- మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తూ మహిళలతో మాట్లాడుతున్న చంద్రబాబు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రవాణా శాఖలో ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రవాణాశాఖ, ఆర్‌టిసిపై సమీక్షిస్తారని తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఆర్‌టిసి హెడ్ క్వార్టర్స్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో ఆర్‌టిసి మొత్తం నిర్వీర్యమైందన్నారు. కొత్త బస్సులు కొనుగోలు చేయకపోవడంతో ఆర్‌టిసి పాత బస్సులతోనే నడుస్తోందని అన్నారు. ప్రభుత్వంలో విలీనం చేసినా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ ప్రభుత్వం మళ్లీ అమరావతి బ్రాండ్ ఎసి బస్సులకు పూర్వవైభవం తీసుకొస్తామని తెలిపారు. ఓవర్ లోడ్, ఫిట్‌నెస్ లేకుండా, తిరుగుతున్న వాహనాలపై తనిఖీలు చేసి జప్తు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేస్తామని, బస్సులకు అనుగుణంగా డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది నియామకాలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన ఆర్‌టిసి స్థలాలకు విముక్తి కల్పిస్తామన్నారు. బస్టాండ్‌లలో పారిశుధ్య పనులపై దృష్టిసారిస్తామన్నారు. ఆర్‌టిసిలో ప్రయాణికుల ఆదాయంతోపాటు కార్గో, స్థలాల అద్దెలు వంటి ప్రత్యామ్నాయ ఆదాయాలను పెంచుతామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆర్‌టిసి ఉద్యోగుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. కారుణ్య నియామకాల్లో జాప్యాన్ని నివారించి వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కాలం చెల్లిన బస్సులన్నింటినీ తొలగించి, కొత్త బస్సులను ప్రవేశపెడతామన్నారు. ఆర్‌టిసిలో ఏడు వేల మంది సిబ్బంది కొరత వుందని, భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఆర్‌టిసి ఇడి కెఎస్ బ్రహ్మానందరెడ్డి, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

గాజు గ్లాసు గుర్తుపై ఇతర పార్టీల అప్పీళ్లు

ప్రజాశక్తి-అమరావతి

ఎన్నికల గుర్తులపై అభ్యంతరాలు ఉంటే వాటిని ఎలక్షన్ ట్రిబ్యునల్ ముందు లేవనెత్తాలేగానీ కోర్టుల్లో కాదని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టులో వాదించింది. గాజు గ్లాసు కేటాయింపు విషయంలో పిటిషనర్ తన అభ్యంతరాలను ట్రిబ్యునల్‌లో లేవనెత్తాలని ఇసి చెప్పింది. ఈ మేరకు రాతపూర్వక అఫిడవిట్ దాఖలు చేయాలని జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌ను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఆదేశించింది. గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై ఇసి చర్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయంటూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ, దళిత బహుజన పార్టీలు గత ఎన్నికలప్పుడు హైకోర్టును ఆశ్రయించాయి. ఎలక్షన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాలని సింగిల్ జడ్జి వాటిని కొట్టేయడాన్ని సవాల్ చేస్తూ అప్పీళ్లను దాఖలు చేశాయి. జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అఫిడవిట్ దాఖలు నిమిత్తం డివిజన్ బెంచ్ తదుపరి విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది.

తెలంగాణ గురుకులంలో మరో విద్యార్థి మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి శుక్రవారం మృతిచెందారు. జులై 26న కూడా ఓ విద్యార్థి చనిపోయాడు. ఆ ఘటనను మరువకముందే అస్వస్థతతో మరో విద్యార్థి మృతిచెందడం కలకలం రేపుతోంది. వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. తోటి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌కు చెందిన అడ్మాల కృష్ణారెడ్డి-ప్రియాంక దంపతుల కొడుకు అడ్మాల అనిరుద్(11) పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. గురువారం రాత్రి భోజనం అనంతరం విద్యార్థులందరూ పడుకోగా.. అర్ధరాత్రి 12 గంటల తరువాత అనిరుద్ కడుపులో నొప్పిగా ఉందని తోటి మిత్రులకు చెప్పాడు. అయినా ఏడుస్తూనే పడుకున్నాడు. ఉదయం 5గంటల సమయంలో వ్యాయామ ఉపాధ్యాయుడు అందరినీ నిద్రలేపారు. కానీ, అనిరుద్ కడుపులో బాగా నొప్పి ఉందంటూ ఏడవడంతో కేర్ టేకర్ మదనయ్య వెంటనే కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే విద్యార్థి మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకొని విగతజీవిగా ఉన్న కొడుకును చూసి బోరున విలపించారు. తమ కొడుక్కు ఎలాంటి అనారోగ్య సమస్యలూ లేవని తల్లిదండ్రులు, బంధువులు తెలిపారు. కాగా, అస్వస్థతకు గురైన అదే తరగతికి చెందిన మరో ఇద్దరు విద్యార్థులు మల్యాల మండలం తక్కళ్లపల్లికి చెందిన హేమంత్, మెట్‌పల్లి మండలం ఆత్మకూరుకి చెందిన మొండి మోక్షిత్‌ను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి మెట్‌పల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మోక్షిత్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో నిజామాబాద్ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెట్‌పల్లి ఆర్‌డిఒ శ్రీనివాస్ పాఠశాలలోనే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. భయాందోళనకు గురైన తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తున్నారు. అధికారులు ప్రత్యేక సెలవులు ఇచ్చి.. పాఠశాలలో సమస్యలను పరిష్కరించి, విద్యార్థుల మృతికి కారణాలు తెలుసుకొని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకుని భరోసా ఇస్తేనే తిరిగి పాఠశాలకు పంపిస్తామని తల్లిదండ్రులు చెబుతున్నారు.

సిబ్బంది నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాఠశాలను సందర్శించి ఘటనపై ఆరా తీశారు. విద్యార్థి మృతిపై సిబ్బంది నిర్లక్ష్య సమాధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందికి పాఠశాలలో జరిగిన విషయం తెలియకపోవడం పట్ల ఎమ్మెల్యే విస్మయం వ్యక్తం చేశారు. విద్యార్థులు చనిపోతున్నా సిబ్బంది తీరులో మార్పు రాలేదన్నారు. విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు.

8 రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

- ఎపి, తెలంగాణలో ఒక ప్రాజెక్టు
- పిఎంఎవై-యు 2.0కి ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎనిమిది రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, కేంద్ర మంత్రివర్గ సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రైల్వే మంత్రిత్వశాఖకు సంబంధించిన ఎనిమిది ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఆ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.24,657 కోట్లని పేర్కొంది. ఎనిమిది ప్రాజెక్టుల్లో ఒకటి మల్కన్‌గిరి - పాండురంగాపురం (భద్రాచలం మీదుగా) 173.61 కిలోమీటర్ల మేర కొత్త మార్గం ఉంటుంది. ఇది తూర్పుగోదావరి, భద్రాద్రి కొత్తగూడెం, మల్కన్‌గిరి (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా) జిల్లాలను కవర్ చేస్తుంది.

కొత్త లైన్ ప్రతిపాదనలు ప్రత్యక్ష కనెక్టివిటీని, ఇండియన్ రైల్వేలకు మెరుగైన సామర్థ్యాన్ని అందిస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఏడు రాష్ట్రాల్లోని 14 జిల్లాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్‌ను కవర్ చేస్తూ ఎనిమిది ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇండియన్ రైల్వే ప్రస్తుత నెట్‌వర్క్ మరో 900 కిలోమీటర్లు పెరుగుతుంది. ఈ ప్రాజెక్టులతో 64 కొత్త స్టేషన్ల నిర్మాణం అవుతాయని, ఆరు వెనుకబడిన జిల్లాలకు భద్రాద్రి కొత్తగూడెం, రాయగడ, తూర్పుసింగ్‌బం, మల్కన్‌గిరి, కలహండి, నబరంగ్‌పూర్‌కు కనెక్టివిటీని మెరుగు పరుస్తుందని తెలిపింది. 510 గ్రామాలు, దాదాపు 40 లక్షల జనాభా వీటి పరిధిలోకి వస్తారని పేర్కొంది.

పిఎంఎవై-జి కింద మైదాన ప్రాంతంలో రూ.1.20 లక్షలు... హిల్స్ ప్రాంతంలో రూ.1.30 లక్షలు

2024-25 నుండి 2028-29 మధ్యకాలంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ (పిఎంఎవై-జి) అమలు కోసం గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న రెండు కోట్ల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం కింద మైదాన ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ము కాశ్మీర్, లడఖ్, ఈశాన్య రాష్ట్రాలు వంటి హిల్ స్టేట్స్, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని రూ.1.30 లక్షలు అందించనున్నట్లు తెలిపింది. 2024-25 నుండి 2028-29 వరకు రెండు కోట్ల ఇళ్ల నిర్మాణానికి ఖర్చు చేసే రూ.3,06,137 కోట్లలో కేంద్ర వాటా రూ.2,05,856 కోట్లు, రాష్ట్ర వాటా రూ.1,00,281 కోట్లు ఉంటుందని తెలిపింది.

పిఎంఎవై-యు 2.0కి మంత్రివర్గం ఆమోదం

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పిఎంఎవై-యు) 2.0కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కింద రాష్ట్రాలు, కేంద్రం కలిసి ఒక కోటి ఇళ్ల నిర్మాణాల కోసం పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఐదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో సరసమైన ధరతో ఇల్లు నిర్మించడం, కొనుగోలు చేయడం లేదా అద్దెకు తీసుకోవడం వంటివి చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కింద రూ.2.30 లక్షల కోట్ల ఖర్చు చేస్తుంది. పిఎంఎవై-యూ కింద 1.18 కోట్ల ఇళ్ల మంజూరు కాగా, ఇప్పటికే 85.5 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించారు.

సిపిపి ఆమోదం

కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన హార్టికల్చర్ సమగ్ర అభివృద్ధి మిషన్ కింద క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ (సిపిపి)కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.1,765.67 కోట్ల గణనీయమైన పెట్టుబడితో దేశంలో ఉద్యానవన రంగాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. జీవ ఇంధనాల రంగంలో తాజా పరిణామాలకు అనుగుణంగా, మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రధాన మంత్రి జి-వ్యాన్ యోజనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

మరో నాలుగు మృతదేహాలు లభ్యం

తిరువనంతపురం : కేరళ వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో శుక్రవారం మరో నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయి. కాంతన్‌పర, సూచిపర కలిసే అనకాప్‌లో ఈ మృతదేహాలను గాలింపు బృందం గుర్తించింది. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని బృందం తెలిపింది. మృతదేహాలను గుర్తించిన ఈ ప్రాంతం పూర్తిగా అటవీప్రాంతం. నిటారుగా ఉన్న కొండలు, జలపాతాలు ఉన్న ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు కష్టంగా మారాయి. అయినా అటవీ శాఖ, పోలీసులు, అగ్నిమాపక దళం, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు, వాలంటీర్లు ఆ ప్రాంతంలో సోదాలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉందని నిర్ధారణ కావడంతో సోదాలు ముమ్మరం చేశారు. కొండచరియలు విరిగిపడిన పుంఛిరిమట్ట, ముండకై, చురల్‌మల తదితర ప్రాంతాల్లోనూ పెద్దఎత్తున సోదాలు కొనసాగుతున్నాయి.

వయనాడ్ బాధిత కుటుంబాలకు రూ.10 వేల తక్షణ సాయం

వయనాడ్ జిల్లాలోని ముండకై, చురల్‌మల కొండచరియలు విరిగిపడిన ఘటనలో ప్రతి బాధిత కుటుంబానికి రూ. 10 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. ముండకై, చురల్‌మాల ప్రాంతంలో విపత్తు వల్ల కట్టుబట్టలతో మిగిలిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం పునరావాస శిబిరంలో ఉంటున్న ఒక్కో కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేలు అందజేస్తారు.

ఐఎఎస్ అధికారుల బదిలీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఐఎఎస్ అధికారులను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాదు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. శాప్ ఎమ్‌డిగా గిరీషాను, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ బి నవ్యను కర్నూలు జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. ఎపి గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి ఎస్.భార్గవిని గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్‌గా నియమించారు. కొత్తమాసు దినేష్‌కుమార్‌ను ఎపి ఫైబర్‌నెట్ ఎమ్‌డిగా నియమించారు. ప్రస్తుత ఎమ్‌డిగా ఉన్న ప్రవీణ్ ఆదిత్యను ఎపి గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, ఎపి డ్రోన్ కార్పొరేషన్ ఎమ్‌డిగా నియమించారు. అలాగే ప్రవీణ్ ఆదిత్యకు ఎపి మారిటైం బోర్డు సిఇఒగా నియమించారు. అలాగే ఎపి ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ అథారిటీ ఎమ్‌డిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వెయిటింగ్‌లో ఉన్న డి హరితను అనంతపురం జిల్లాజాయింట్ కలెక్టర్‌గా నియమించారు. అలాగే షెడ్యూలు క్యాస్ట్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ విసి అండ్ ఎమ్‌డిగా ఉన్న చినరాములును తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. చిత్తూరు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు. సీతంపేట ఐటిడిఏ పిడి తాటిముక్కల రాహుల్‌కుమార్‌ను పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. పార్వతీపురం ఐటిడిఏ పిఓ సేధు మాదవన్‌ను విజయనగరం జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. ప్రస్తుత విజయనగరం జాయింట్ కలెక్టర్‌గా ఉన్న కొల్లాబత్తుల కార్తీక్‌ను నెల్లూరు జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఐఎఫ్ఎస్ అధికారి అనంత శంకర్‌ను ప్లానింగ్ విభాగం జాయింట్ సెక్రటరీగా నియమించారు.

ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లకు 'క్రీమీ లేయర్' వర్తించదు

- బిజెపి ఎంపిలకు మోడీ హామీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లకు క్రీమి లేయర్ సూత్రం వర్తించదని బిజెపి ఎంపీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం హామీ ఇచ్చారు. బిజెపిలోకి ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు శుక్రవారం పార్లమెంట్ హౌస్‌లో మోడీతో సమావేశమయ్యారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును వారు ప్రధాని వద్ద ప్రస్తావించారు. మోడీ స్పందిస్తూ, ఇది కేవలం ఒక పరిశీలన మాత్రమే అని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లలో క్రిమిలేయర్‌ను వర్తింపచేయబోమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సమావేశం అనంతరం కేంద్ర మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఫగ్గన్ సింగ్ కులస్తే ఎక్స్ పోస్టు ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ, ఇతర ఎంపీలు పాల్గొన్నారు.

ఈ విషయాన్ని ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో మంత్రి మేఘావాల్ కూడా వెల్లడించారు. ఎస్‌సి, ఎస్‌టిల్లో క్రిమిలేయర్ అనేది సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పరిశీలన మాత్రమేనని, ఈ విషయంలో ప్రజల్ని ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టించవద్దని కోరారు.

ఎంపిల తేనీటి విందు

- మోడీ, రాహుల్ పలకరింపులు

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు. పార్లమెంట్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహ పలువురు అధికార, విపక్ష నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. అనధికారికంగా జరిగిన భేటీలో మోడీ, రాహుల్ ఒకరినొకరు నవ్వుతూ పలకరించుకున్నారు. సభలో ఉప్పునిప్పుగా ఉండే ఈ అగ్రనేతలిద్దరూ ఇలా ఒకేచోట కూర్చున్న ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

వాస్తవంగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12 వరకు జరగాల్సి ఉండగా.. ఉభయ సభలూ శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. అనంతరం పార్లమెంట్ ఆవరణలో సాయంత్రం 4 గంటల సమయంలో ఈ భేటీ జరిగింది. మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోఫాలో కూర్చోగా.. పక్కనే కుర్చీలో రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, డిఎంకె ఎంపీ కనిమొళి తదితరులు వరుసగా కూర్చున్నారు. ఎదురుగా మరో సీట్లో రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా ఉన్నారు.

ఉక్కు పోరాటానికి గిరిజన మహిళల మద్దతు

- ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి : పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటానికి గిరిజన మహిళలు మద్దతు తెలిపారు. అరకు నుంచి పలువురు మహిళలు తరలివచ్చారు. థింసా నృత్యాలు ప్రదర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1275వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వ రంగంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయాలని చూడటం దారుణమన్నారు. ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి వర్కింగ్ క్యాపిటల్, సొంత గనులు కేటాయించి పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో కర్మాగారం నడిచేలా చూడాలని కోరారు.

'ఉపాధి'కి అదనంగా రూ.2,812.89 కోట్లు మంజూరు

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2024-25 ఆర్థిక సంవత్సరానికి మదర్ శాంక్షన్ కింద కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఉపాధి హామీ 21.5 కోట్ల పనిదినాలకు వేతనాల చెల్లింపుల కోసం రూ.5,743.90 కోట్లు మంజూరు చేసిందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆమోదించిన 15 కోట్ల పనిదినాలకు సంబంధించి వేతనాల నిధులు రూ.2,934.80 కోట్లు మంజూరు చేయడంతోపాటు నిధులు కూడా విడుదల చేసిందన్నారు. ఇందుకు అదనంగా ప్రస్తుతం రూ.2,812.98 కోట్లను మంజూరు చేస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2,809.10 కోట్లు రోజువారీ వేతన ఎఫ్‌టిఒల అప్‌లోడ్ ఆధారంగా నేరుగా వేతనదారుల ఖాతాలకు జమయ్యాయని, మిగిలిన మొత్తాలు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే వేతనదారుల ఖాతాలకు జమవుతాయని పేర్కొన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు స్ఫూర్తితో ఆదివాసీల సంప్రదాయాలను కాపాడుతాం

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆదివాసీల సంస్కృతికి నిదర్శనమైన ఆదివాసీల భాషను సంరక్షించి సవర భాషకు లిపిని నిక్షిప్తం చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు స్ఫూర్తితో ఆదివాసీల సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ సంస్కృతి, సమిష్టి జీవన విధానానికి ప్రాథమిక సాక్ష్యం ఆదివాసీలని, పరస్పర సహకారానికి నిలువుటద్దం గిరి పుత్రులు అని కొనియాడారు. సహజ వాతావరణంలో స్వచ్ఛమైన జీవన విధానంలో జీవనం సాగిస్తున్న గిరిపుత్రుల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

శ్రీశైలానికి కొనసాగుతున్న వరద

- పది గేట్ల ద్వారా నీరు విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో యథావిధిగా పది గేట్లను 14 అడుగుల మేర ఎత్తి 3,50,110క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుంచి 2,89,265 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 40,311 క్యూసెక్కుల నీటితో కలిపి 3,29,576 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. జలాశయ నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 204.3520 టిఎంసిలుగా నమోదైంది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 25,000 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 2,400 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి (ముచ్చుమర్రి మల్యాల)కు 844 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

- గ్రీవెన్స్‌లో మంత్రి నిమ్మల, ఎమ్మెల్సీ దువ్వారపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్జీదారుల నుంచి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వారు తీసుకున్నారు. వచ్చిన వినతలను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపారు. మాజీ మంత్రి విడదల రజిని బంధువు తన భూమిని కొనుగోలు చేసి ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని పల్నాడు జిల్లా యడ్లపల్లికి చెందిన ధనరాజుపల్లి కోటయ్య ఫిర్యాదు చేశారు.

కక్షలు, వేధింపులు, హత్యలకు జగన్ మారుపేరు : నిమ్మల

కక్షలు, కేసులు, వేధింపులు, హత్యలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మారుపేరు అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్ల జగన్‌ది పాలన అనడం కంటే 144 సెక్షన్ పాలన అని చెప్పుకుంటే బాగుంటుందన్నారు. కుటుంబ కలహాల మధ్య జరిగిన తగదాల వల్ల సుబ్బారాయుడు మరణించారని, దానికి కూడా రాజకీయ రంగు పులిమి టిడిపికి అంటగట్టే విష ప్రయత్నం జగన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ హత్యను సైతం తమకు అంటగట్టే ప్రయత్నం చేసి విఫలమయ్యారన్నారు. అందువల్లే నంద్యాలలో ఈ డ్రామాకు తెరలేపారని విమర్శించారు.

సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లో పేదరిక నిర్మూలన

మొదటి పేజీ తరువాయి

చేసిందని తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో జీఓ నెంబర్ 3ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పుడు విశాఖలో ఎన్నికల కోడ్ వున్నందున జీఓ నెంబర్ 3పై ఎలాంటి ప్రకటన చేయలేక పోతున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి దినోత్సవం జరపాలని జీఓ ఇచ్చింది కూడా తమ ప్రభుత్వమేనని అన్నారు. ఆదివాసీ మహిళ రాష్ట్రపతిగా ద్రౌపతి ముర్ము ఉండటం అందరికీ గర్వకారణమన్నారు. సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అరకు కాఫీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మార్చామని పేర్కొన్నారు. మైదాన ప్రాంతాల్లోని గిరిజనులు కూడా వెనుకబడి ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలు నిలిపివేస్తే లేటరైట్ పేరుతో మళ్లీ తీసుకొచ్చారన్నారు. గిరిజన పిల్లల కోసం తిరుపతి, విశాఖ , విజయవాడలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. గిరిజన సమరయోధుల కోసం చింతపల్లి మండలం లంబసింగిలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గిరిజన ప్రాంతంలో తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

గిరిజన గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటు చేస్తామని, తాగునీరు, విద్యుత్, వైద్యం ఇలా అన్ని మౌళిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తామన్నారు. పసుపు పంటను ప్రోత్సహిస్తామని తెలిపారు. పాడేరులో రూ 500 కోట్లతో మెడికల్ కాలేజీని పూర్తిగా చేస్తామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం మొట్టమొదట ఐటిడిఎను స్థాపించారని అన్నారు. అలాగే అప్పటిదాకా సజ్జలు, జొన్నలు, రాగులు లాంటి చిరుధాన్యాలు మాత్రమే భోజనం చేసే గిరిజనులకు రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చి ఆహారంలో పెనుమార్పులు తీసుకువచ్చారని అన్నారు. గిరిజనుల అభివద్ధి కోసం ఇచ్చిన లక్ష పాతికవేల ఎకరాల భూమిని ఇస్తే వైసిపి నాయకులు అందులో గంజాయిని పండించేలా ఒత్తిళ్లు చేశారని అన్నారు. గంజాయి కేసుల్లో 70 శాతం మంది గిరిజన పిల్లలు జైల్లో మగ్గిపోతున్నారన్నారు.సూత్రధారులు మాత్రం బయటే ఉన్నారని అన్నారు. క్యారక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి కన్నబాబు, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య

మారుతీప్రసాద్ (ఫైల్)

ప్రజాశక్తి-సోమందేపల్లి

అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... సోమందేపల్లి మండల కేంద్రంలోని రాంబాబు కాలనీలో నివాసం ఉన్న చేనేత కార్మికుడు మారుతీ ప్రసాద్ (36) గత 20 ఏళ్లుగా చేనేత మగ్గంపైనే జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించేవారు. ఈ మధ్యకాలంలో మరమగ్గాల ప్రభావంతో హ్యాండ్‌లూమ్ మగ్గాలకు ఆదరణ తగ్గింది. హ్యాండ్‌లూమ్ మగ్గాలు లేకపోవడంతో ప్రసాద్‌కు ఉపాధి లేకుండా పోయింది. ఈ క్రమంలో కుటుంబ అవసరాల నిమిత్తం దాదాపు రూ.3 లక్షల వరకు అప్పులు చేశారు. ఉపాధి లేక చేసిన అప్పు తీర్చడం కష్టమయ్యింది. దీంతో మనస్తాపానికి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య శశికళ, 9వ తరగతి చదువుతున్న కుమార్తె హర్షిత, 7వ తరగతి చదువుతున్న కుమారుడు మధుసూదన్ ఉన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు ప్రత్యేక అతిథిగా చల్లపల్లి సర్పంచ్

పైడిపాముల కృష్ణకుమారి

ప్రజాశక్తి-చల్లపల్లి :

న్యూఢిల్లీ ఎర్రకోటలో ఈ నెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కృష్ణా జిల్లా చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారికి రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ సంస్థ ద్వారా ప్రత్యేక అతిథిగా ఆహ్వానం అందింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ డైరెక్టర్ విఆర్ కృష్ణతేజ మైలవరపు ఉత్తర్వులు అందించారు. కృష్ణకుమారి గతంలో జడ్‌పిటిసిగా పనిచేసి ప్రస్తుతం చల్లపల్లి సర్పంచ్‌గా ప్రజలకు సేవచేస్తున్నారు. సుపరిపాలన, క్లీన్ అండ్ గ్రీన్ అంశాల ప్రాతిపదికన పంచాయతీరాజ్ శాఖ అధికారులు సర్పంచ్‌లను ఎంపిక చేశారు. చల్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఒడిఎఫ్ ప్లస్‌గా ఉండడం, ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిశుభ్రత, తాగునీటి సరఫరా తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నారు. 14న ఢిల్లీలోని జన్ పథ్‌లోని డా అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో జరిగే "పాజిటివ్ ఇంపాక్ట్ ఆఫ్ వుమెన్ లీడర్షిప్ ఇన్ పంచాయతీ" జాతీయ వర్క్ షాప్‌లో కృష్ణకుమారి పాల్గొంటారు

విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు

అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

భూములను కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

- వ్యవసాయ, కార్మిక రంగాన్ని కాపాడుకుందాం
- 'క్విట్ ఇండియా' స్ఫూర్తితో నిరసనలు
- కేంద్ర కార్మిక సంఘాలు, ఎస్‌కెఎం నేతృత్వంలో

:విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత కమిటీల పిలుపు మేరకు 'క్విట్ కార్పొరేట్-సేవ్ ఇండియా' నినాదంతో శుక్రవారం ధర్నాలు, నిరసన ర్యాలీలు చేపట్టారు. దేశ సంపదను లూఠీచేసే కార్పొరేట్ సంస్థలను బహిష్కరిద్దాం.. వ్యవసాయ, కార్మిక రంగాన్ని కాపాడుకుందామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో దేశంలో కార్పొరేటీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ లెనిన్ సెంటర్‌లో రైతు సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావు మాట్లాడుతూ దేశ సంపదను, సహజ వనరులను కొల్లగొడుతూ దేశాన్ని పట్టిపీడిస్తున్న బహుళజాతి కంపెనీలను తరిమికొట్టి, వ్యవసాయాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నిరసనలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై కేశవరావు పాల్గొని మాట్లాడారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో చేపట్టిన నిరసనలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవసాయం వద్దని, రైతు సంక్షేమమే ముద్దని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతు సంక్షేమానికి కట్టుబడి ప్రోత్సాహకాలు ప్రకటించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన అవసరముందని తెలిపారు. పెదకాకాని, మంగళగిరి, కొల్లిపర, ఫిరంగిపురంలో నిరసనలు తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం వరకూ ప్రదర్శన చేశారు. చిలకలూరిపేటలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, సత్తెనపల్లిలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య పాల్గొని మాట్లాడారు. వినుకొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. తిరుపతి బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద నిరసనలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించేలా మోడీ ప్రభుత్వం మూడు నల్లచట్టాలను తీసుకొచ్చి భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక రైతులకు మేలు చేసేలా పంచవర్ష ప్రణాళికలు, రైతులకు 40 శాతం రుణాలు ఇవ్వాలని అప్పట్లో చట్టాలు చేశారని, నేడు వాటన్నింటికీ తూట్లు పొడుస్తూ డిపాజిట్లను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. చిత్తూరు జిల్లాల్లో నిరసనలు చేపట్టారు. అనకాపల్లి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద, నక్కపల్లి మండలం పాటిమీద గ్రామంలో రైతులు నిరసన తెలిపారు. విశాఖ జిల్లాలోని జగదాంబ సెంటర్, వడ్లపూడి రైల్వే వేగన్ వర్క్‌షాప్, శ్రీనగర్ సెంటర్, అక్కిరెడ్డిపాలెం జంక్షన్, పెందుర్తి కార్మికనగర్‌లో సిఐటియు ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. హెచ్‌పిసిఎల్ గేట్ వద్ద జరిగిన ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడారు. 'క్విట్ కార్పొరేట్-సేవ్ అగ్రికల్చర్' నినాదంతో అనంతపురం జిల్లా కేంద్రంతో పాటు మున్సిపాల్టీలు, మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతపురంలోని లలిత కళాపరిషత్ కూడలి నుంచి వందలాది మంది టవర్‌క్లాక్ వరకు ప్రదర్శన చేశారు. కర్నూలు కలెక్టరేట్ దగ్గర ఆందోళన నిర్వహించారు. ఆదోనిలో మున్సిపల్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ నిరసన ప్రదర్శన చేశారు. నంద్యాల బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం ఎదుట ధర్నా, నందికొట్కూరు, మహానంది, బండిఆత్మకూరు, బేతంచర్లలో నిరసనలు తెలిపారు. ఏలూరు జిల్లాలోని ఏలూరు విజయ విహార్ సెంటర్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కె.భాషా, ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి (అన్నే భవనం) కె.శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి (స్ఫూర్తి భవనం) డేగా ప్రభాకర్ పాల్గొన్నారు. కార్పొరేట్లను తరిమికొడదామని పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రకాశం చౌక్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. తాడేపల్లిగూడెంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోలీసు ఐ ల్యాండ్ వద్ద నిరసన తెలిపారు.

విజయనగరం కలెక్టరేట్ వద్ద ధర్నా, జిసిసి సబ్బుల పరిశ్రమ వద్ద నిరసన చేపట్టారు. క్విట్ ఇండియా రోజును పురస్కరించుకుని ఎల్‌బిజి నగర్‌లో ఐద్వా ఆధ్వర్యాన ప్రతిజ్ఞ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ర్యాలీ, అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. శ్రీకాకుళం నగరంలో ఎన్‌జిఒ హోం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. రిలయన్స్ స్మార్ట్ షాపు ఎదుట నిరసన తెలిపారు.

నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు రైతులు నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిరసన తెలిపారు. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో హెడ్ పోస్టాఫీసు వద్ద, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గడియార స్తంభం సెంటర్‌లో ఈ నిరసనలు తెలిపారు. లేబర్ కోడ్లు రద్దు చేయాలని, రైతు నల్లచట్టాలను తొలగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల ఆత్మహత్యలను నివారించాలని కోరారు.

ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా తగ్గిన వరద

- ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 2,66,107 క్యూసెక్కులు

ప్రజాశక్తి - విజయవాడ

ఎగువన ఉన్న ప్రాజెక్టుల నుండి నీటి విడుదల కొనసాగుతుండడంతో ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి శుక్రవారం స్వల్పంగా తగ్గింది. సాయంత్రం 6 గంటల సమయానికి ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో 2,66,107 క్యూసెక్కులు కాగా, అదేస్థాయిలో అవుట్‌ఫ్లో ఉంది. దీనిలో 2,51,750 క్యూసెక్కుల నీటిని బ్యారేజీకి చెందిన మొత్తం 70 గేట్లలో 60 గేట్లను ఆరు అడుగులు, మరో 10 గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రధాన కాల్వలకు 14,357 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు బ్యారేజి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు తెలిపారు. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతోంది.

వైసిపికి ఆళ్ల నాని రాజీనామా

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు జిల్లాలో వైసిపికి షాక్ తగిలింది. ఆ పార్టీకి మాజీ డిప్యూటీ సిఎం ఆళ్ల నాని రాజీనామా చేశారు. ఏలూరు జిల్లా అధ్యక్ష, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవులకు రాజీనామా చేస్తూ శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. 'వ్యక్తిగత కారణాలతో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు, ఏలూరు జిల్లా అధ్యక్ష, నియోజకవర్గ బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మాత్రం పేర్కొనలేదు. 2004, 2009లో కాంగ్రెస్ తరుపున ఏలూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి 2013లో వైసిపిలో చేరారు. 2014 ఎన్నికల్లో ఏలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. తర్వాత ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా

వైసిపి అధ్యక్షునిగా, ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పదవులు నిర్వహించారు. 2017లో శాసన సభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఏలూరు ఎమ్మెల్యేగా గెలుపొంది డిప్యూటీ సిఎం, ఆరోగ్య శాఖ మంత్రిగా పదవులు చేపట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ ఓటమి చవిచూశారు. దీంతో, అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు.

విశాఖ మెట్రో మళ్లీ మొదటికేనా?

- 2019లో డిపిఆర్ ప్రతిపాదన రూ.18 వేల కోట్లు
- నిర్మాణంలో జాప్యంతో మరో రూ.4 వేల కోట్లకు పెరిగిన అంచనా వ్యయం
- టిడిపి కూటమి ప్రభుత్వ హయాంలో డిజైన్ మళ్లీ మారే అవకాశం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కథ మళ్లీ మొదటికి రానుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 2016 నుంచీ మెట్రో అంటూ విశాఖ ప్రజలను ఊరించడమే కనిపిస్తోంది. గతంలో చంద్రబాబు హయాంలో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.8,500 కోట్లు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2019లో ఈ ప్రాజెక్టును విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. దీనికి అనుగుణంగా రూపొందించిన డిపిఆర్‌లో అంచనా వ్యయం రూ.18 వేల కోట్లుగా పేర్కొంది. ఆరు నెలల క్రితం ఇంజనీరింగ్ నిపుణుల తాజా అంచనాల ప్రకారం వ్యయం మరో రూ.4 వేల కోట్లు పెరిగి రూ.22 వేల కోట్లకు చేరింది. విశాఖలోని మెట్రో కార్యాలయ అధికారులు తాజాగా చెప్తున్న దాని ప్రకారం... మెట్రో రైలు డిజైన్ మళ్లీ మారే అవకాశాలున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్షను బట్టి ఇదే అర్థమవుతోందని వారు తెలిపారు. విశాఖ జన సాంద్రత క్రమేపీ పెరుగుతోంది. ఇప్పటికే 26 లక్షలకు జనాభా చేరుకోవడంతో మెట్రో ఆవశ్యకత ఏర్పడింది. మెట్రో రైలు ప్రాజెక్టు విషయమై కేంద్రంలోని మోడీ సర్కారు చేసే ఆర్థిక సాయంపై నోరెత్తడం లేదు. మెట్రో పనులతోపాటు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) అధికారులు పది ఫ్లై ఓవర్‌లు విశాఖ నగరంలో నిర్మాణం చేయాల్సి ఉంది. ఈ పనుల కోసం సుమారు తొమ్మిది వేల మంది వివిధ రకాల కార్మికులు అవసరమవుతారని అంచనా. కానీ, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా డిజైన్‌పై చర్చ... ఆనక వాయిదా... అనే చందంగా పరిస్థితి ఉంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు విశాఖ పర్యటనలో భాగంగా ఎయిర్ పోర్టు లాంజ్‌లో జరిపిన ప్రాజెక్టుల సమీక్షలో 'విశాఖ మెట్రోపై మళ్లీ సమావేశం'లో చూద్దాం అని అన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్లో మెట్రోపై ఎటువంటి ప్రకటనా లేకపోవడం ఈ ప్రాజెక్టుపై అనుమానాలు రేకెత్తిస్తోంది.

విశాఖలోని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ కార్యాలయం

కాగితాలకే పరిమితమైన డిపిఆర్‌లు

2017లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎస్సెల్ ఇన్‌ఫ్రా కన్సార్టియం ఈ పనులకు కన్సల్టెంట్‌గా ముందుకొచ్చింది. అప్పట్లో విశాఖ నగరంలో 44 కిలోమీటర్ల మాత్రమే మెట్రో రైలు ప్రాజెక్టు పొడవు ఉంది. 2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం దీన్ని 144 కిలోమీటర్లకు పెంచింది. భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి భీమిలి మీదుగా అనకాపల్లి వరకూ ఈ లైన్ ఉండబోతున్నట్టు పేర్కొంది. పాత కన్సార్టియం బిడ్‌ను 2019 డిసెంబరు 30న రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అయితే, గత రెండు ప్రభుత్వాలూ మెట్రోపై డిపిఆర్‌లకే పరిమితమయ్యాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌ను సాగదీస్తూ వస్తోంది. కేవలం రూ.200 కోట్లు ఖర్చు చేస్తే రైల్వే జోన్ ఏర్పాటు కానుంది. కానీ, భూమిని రాష్ట్రం ఇవ్వడం లేదని ఒకసారి, డిపిఆర్ పరిశీలన పూర్తి కాలేదని మరోసారి ఇలా సాకులు చెబుతూ సాగదీస్తోంది.

మెట్రో రైలుకు నగరం మధ్యలోంచి లైన్ వేసేటప్పుడు అండర్ గ్రౌండ్‌లో లోతు ఎంత? ఎలా పనులు చేయాలి? నేలపై ఎలా చేపట్టాలి? ముఖ్యంగా నిధుల సమీకరణ పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్నలు మెట్రో రైలు ప్రాజెక్టుతో అనుసంధానంగా పనులు నిర్వహించే ఆర్‌విఎన్‌ఎల్ నిపుణులకు ఇప్పటికీ అంతుపట్టడం లేదు. ముఖ్యంగా కేంద్ర సహకారం, ప్రభుత్వ బడ్జెట్ మెట్రో పనులు సాగడానికి ఆస్కారమిస్తాయా? అంటూ ఆర్ఐఎన్ఎల్ అధికారి ఒకరు 'ప్రజాశక్తి' వద్ద వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అమరావతి, పోలవరమే ఉన్నట్టు స్పష్టమవుతోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంతెంత?

పిపిపిలో చేపట్టే ఈ మెట్రో రైలు ప్రాజెక్టులో డిజైన్ ఏదైనా, ఖర్చు అంచనా ఎంతైనా 60 శాతం బిడ్డింగు పాడుకునే ప్రయివేట్ సంస్థదే. మిగిలిన 40 శాతంలో ఫిఫ్టీ-ఫిఫ్టీ అంటే చెరో 20 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది. సదరు ప్రయివేట్ ఆపరేటర్‌కే సర్వాధికారాలు దీనిపై లభించనున్నాయి. షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, ఇతర వాణిజ్యపరమైన జంక్షన్లు విశాఖ నగరం చుట్టూ అంటే మెట్రో రైలు ప్రాజెక్టుకు ఇరువైపులా ఆ ప్రయివేటు ఆపరేటరే ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఉంటుంది.

అంబేద్కర్ స్మృతివనంలో జగన్ పేరు ధ్వంసం

- వైసిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ

అంబేద్కర్ స్మృతివనం వద్ద మెటల్‌తో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పేరును గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన స్మృతివనంలోకి ప్రవేశించిన దుండగులు లైట్లు ఆపేసి సిబ్బంది వద్ద ఫోన్లు లాక్కొని వాటిని పగుల కొట్టి, వారిని బయటకు పంపేశారు. అనంతరం ఈ స్మృతి భవనంలో శిలా ఫలకంపై ఉన్న జగన్ పేరును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై వైసిపి నేతలు శుక్రవారం ఆందోళన చేపట్టారు. వైసిపి శాసన మండలి పక్ష నేత లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్మృతివనంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఘటనపై పోలీసులు స్పందించి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం వద్ద పట్టిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆదేశాల మేరకే రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని విమర్శించారు. అంబేద్కర్ స్మృతిభవనంపై దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు దగ్గర్లోనే ఉన్నా.. ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తొలుత స్మృతివనం వద్దకు వైసిపి నేతలు వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ప్రధాన గేటు వద్దే వారిని ఆపే ప్రయత్నం చేశారు. దీంతో కొద్దిసేపు అక్కడ పోలీసులకు, వైసిపి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ముఖ్యనేతలను లోపలకు వెళ్లేందుకు పోలీసులు అంగీకరించడంతో వివాదం సద్దుమణిగింది. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్‌ను, ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్‌కు వైసిపి నేతలు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, పశ్చిమ నాయకులు పోతిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్‌మోహన్ రెడ్డి పేరు తొలగించిన దృశ్యం

వైసిపి నీచరాజకీయం : మంత్రి డోలా

రాజకీయ లబ్ధి కోసం వైసిపి నీచ రాజకీయం చేస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి విమర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును ఆగంతకులు తొలగిస్తే వైసిపి నేతలు నానా యాగీ చేస్తున్నారని ఒక ప్రకటనలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ప్రభుత్వానికి ఆపాదించటం సరికాదని, ఈ ఘటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎవరి పేరు తొలగించలేదని, అలాంటి పనులు చేయాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులుగా పనిచేసిన మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్ దళితులకు ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు.

10 కిలోల గంజాయి స్వాధీనం

- గంజాయి రవాణ కేసులో 10 మంది అరెస్టు

ప్రజాశక్తి-విజయనగరకోట

విజయనగరంలోని బాబామెట్ట నుంచి డబుల్ కాలనీకి వెళ్లే దారిలో గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న నలుగురు నిందితులను, వేర్వేరు ప్రాంతంలో గంజాయి సేవించిన మరో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. వారి వద్ద నుంచి పది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి వకుల్ వెల్లడించిన వివరాల మేరకు.. విజయనగరం 2వ పట్టణ పోలీసులకు వచ్చిన సమాచారంతో సిఐ కె రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ మురళి, సిబ్బంది గురువారం బాబామెట్ట నుండి డబుల్ కాలనీకి వెళ్లే రహదారిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. గంజాయితో వెళుతున్న నలుగురు నిందితుల్లో శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసకు చెందిన పఠాన్ బాషా అలీ రెండేళ్లుగా బాబామెట్టలో నివాసం ఉంటున్నాడు. ఒడిశా - అరకు సమీపంలోని కించుమండ సంతలోని గుర్తుతెలియని వ్యక్తి వద్ద పది కిలోల గంజాయి కొనుగోలు చేసి, వాటిని ఇతరులకు విక్రయించే క్రమంలో పోలీసులకు అలీ పట్టుబడ్డాడు. అతనిపై ఇది వరకే గంట్యాడ పోలీసు స్టేషన్లో ఒక గంజాయి కేసు, బాపట్ల జిల్లాలో ఒక గంజాయి కేసు ఉన్నాయని తెలిపారు. అతనితో పాటు విజయనగరానికి చెందిన షేక్ కాశీషా, పాత్రో మారయ్య, భోగాపురానికి చెందిన తూతిక శ్యామ్ పట్టుబడ్డారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

గంజాయి సేవిస్తున్న విద్యార్థులు అరెస్టు

విజయనగరం జిల్లా భోగాపురం పోలీసు స్టేషను పరిధిలో గంజాయి సేవిస్తున్న ఇంజనీరింగు, డిప్లమా, మోటల్ మేనేజెమెంటు, డిగ్రీ చదువుతున్న నలుగురు విద్యార్థులను, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదుచేసినట్లు ఎస్‌పి తెలిపారు. గంజాయికి సంబంధించి సమాచారం తెలిసిన వారు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు 8712644836కు సమాచారాన్ని అందించాలని ఎస్‌పి కోరారు.

సీనియార్టీ ప్రాతిపదికన సర్దుబాటు

- తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో సర్వీస్ సీనియార్టీ తీసుకోవాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామిశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు జరిగిన వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లలో స్టేషన్ సీనియార్టీ పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. కేవలం సర్వీస్ సీనియార్టీనే తీసుకున్నారని తెలిపారు. దీనివల్ల సీనియర్ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సర్వీస్ సీనియార్టీ తీసుకుంటేనే సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందన్నారు.

భారత బొమ్మలకు తగ్గిన డిమాండ్

- ఎగుమతుల్లో పతనం

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో భారత బొమ్మలకు డిమాండ్ తగ్గింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో భారత బొమ్మల ఎగుమతులు 152.34 మిలియన్ డాలర్లకు తగ్గాయి. 2022-23లో 153.89 మిలియన్ డాలర్లతో పోల్చితే స్వల్పంగా తగ్గాయి. 2021-22లో 177 మిలియన్లుగా నమోదయ్యాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో గ్లోబల్ డిమాండ్ తగ్గడమే ఇందుకు కారణమని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

"భారత్ ప్రధానంగా అమెరికా, బ్రిటన్, జర్మనీ దేశాలకు అధికంగా బొమ్మలను ఎగుమతి చేస్తోంది. ఆయా దేశాలకు బొమ్మల ఎగుమతులు 16-20 శాతం క్షీణించాయి. 2023-24లో 65 మిలియన్ డాలర్ల బొమ్మల దిగుమతులు జరిగాయి." అని వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద రాజ్యసభకు లిఖితపూర్వకంగా తెలిపారు.

అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూలతలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఎర్ర సముద్ర సంక్షోభానికి తోడు బొమ్మలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ క్షీణించడంతో ఎగుమతులు స్వల్పంగా తగ్గాయని మంత్రి జితిన్ పేర్కొన్నారు. బొమ్మల ఎగుమతులను పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ రంగానికి ఆర్థిక సహాయం, ప్రోత్సాహక పథకాలను అందించే ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు.

ఈక్విటీ ఎంఎఫ్ పెట్టుబడుల్లో తగ్గుదల

న్యూఢిల్లీ : ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు తగ్గాయి. ప్రస్తుత ఏడాది జులైలో తొమ్మిది శాతం తగ్గి రూ.37,113 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం జూన్‌లో రూ.40,608 కోట్ల ఈక్విటీ ఎంఎఫ్ పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ ఈక్విటీ ఫండ్స్‌లో వరుసగా 41వ నెలలో నికర పెట్టుబడులు నమోదయ్యాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) తెలిపింది.

ఆకాశ ఎయిర్ 1.10 కోట్ల మందికి సేవలు

న్యూఢిల్లీ : విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ భారత్‌లో తన రెండవ వార్షికోత్సవాన్ని నిర్వహించుకున్నట్లు శుక్రవారం వెల్లడించింది. గడిచిన రెండేళ్లలో 1.10 కోట్ల మంది ప్రయాణికులను గమ్యానికి చేర్చినట్లు తెలిపింది. ప్రజలు, సంస్కృతులు, ప్రాంతాలను కలపడం ద్వారా విమాన ప్రయాణం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చే తమ ప్రయత్నానికి అనుగుణంగా మూడంకెల వృద్ధిని నమోదు చేసినట్లు ఆ సంస్థ సిఇఒ వినయ్ దూబె తెలిపారు. ఆకాశ ఎయిర్ ప్రస్తుతం దేశంలో 22 గమ్య స్థానాలు, అయిదు అంతర్జాతీయ నగరాలకు సేవలందిస్తోందన్నారు.

సిగ్నేచర్ గ్లోబల్ రెవెన్యూలో 135% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 135 శాతం వృద్ధితో రూ.400 కోట్ల రెవెన్యూ సాధించినట్లు రియాల్టీ డెవలపర్ సిగ్నేచర్ గ్లోబల్ వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.170 కోట్ల రెవెన్యూ నమోదు చేసినట్లు పేర్కొంది. గడిచిన క్యూ1లో ముందస్తు అమ్మకాలు 255 శాతం పెరిగినట్లు తెలిపింది. 2024-25లో రూ.10,000 కోట్ల అమ్మకాలు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

సంపాదకీయం

'విద్వేష' బిల్లు!

ముస్లింల పట్ల విషం చిమ్మి, దేశ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు (సవరణ) బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ (రెపీల్) బిల్లులను ప్రవేశపెట్టడం దారుణం. ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపినా అది తాత్కాలిక ఊరట మాత్రమే! ఈ బిల్లు భిన్నత్వంలో ఏకత్వానికి వ్యతిరేకంగా ఉండడమేగాక రాజ్యాంగం కల్పించిన మత హక్కుకు వ్యతిరేకమైనది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26, 27, 28, 29, 30కి విరుద్ధంగా ఉంది. భూమి రాష్ట్ర జాబితాకు సంబంధించినది. కానీ, కేంద్రం బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా సమాఖ్య వ్యవస్థపై దాడికి పాల్పడింది. ఈ బిల్లు ద్వారా ముస్లిమేతరులు కూడా వక్ఫ్ పాలక మండలిలో సభ్యులుగా ఉండాలనే నిబంధన పెడుతున్నారు. ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా భావించాలి. విద్వేషపూరిత, రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం పూర్తిగా ఉపసంహరించుకునేలా అటు పార్లమెంటులో ప్రతిఘటించడంతోపాటు పార్లమెంటు వెలుపల ప్రజాక్షేత్రంలోనూ విశాల ఐక్యతతో లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఉద్యమించడం అవసరం.

ముస్లింలు తమ దేవుని పేరుపై ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేసిన స్థిర, చరాస్తులను వక్ఫ్ ఆస్తులు అంటారు. వక్ఫ్ ఆస్తిని ఎవరికీ అమ్మడం లేదా బదలాయించడం కుదరదు. వక్ఫ్ నుంచి వచ్చే ఆదాయం సాధారణంగా విద్యా సంస్థలు, శ్మశాన వాటికలు, మసీదులు, షెల్టర్ హోమ్‌ల వంటివాటి నిర్వహణకు ఉపయోగిస్తారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు ప్రభుత్వాలు నామినేట్ చేసిన సభ్యులతో కూడిన చట్టబద్ధమైన సంస్థ వక్ఫ్ బోర్డు. బోర్డు ప్రతి ఆస్తికి ఒక కస్టోడియన్‌ను నియమిస్తుంది. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని ఉద్దేశిత ప్రయోజనాలకు ఉపయోగించేలా చూస్తుంది. 1964లో స్థాపించబడిన సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ దేశమంతటా గల రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులను పర్యవేక్షిస్తుంది. సలహాలు, సూచనలు అందిస్తుంది. వక్ఫ్ చట్టం ప్రకారం.. ఒక ఆస్తిని 'వక్ఫ్ ప్రాపర్టీ'గా గుర్తించే అధికారాన్ని వక్ఫ్ బోర్డుకు కల్పించారు. ఒక ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించాలా లేదా అనే వివాదం తలెత్తినప్పుడు, చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం ట్రిబ్యునల్ నిర్ణయమే అంతిమంగా ఉంటుంది. ఒక ప్రాపర్టీ వక్ఫ్ ఆస్తినా?, లేక ప్రభుత్వ భూమినా? అనేది జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారని సవరణ బిల్లులో ప్రతిపాదించారు. తద్వారా వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వాధిపత్యం ఏర్పడుతుంది. అది బదలాయింపులకు దారి తీయొచ్చు. వక్ఫ్ చట్టంలోని మౌలికాంశాలపై దాడి చేస్తున్నందునే ఈ సవరణ బిల్లును ముస్లింలు, లౌకిక శక్తులు వ్యతిరేకిస్తున్నారు.

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లు ప్రవేశపెడుతూ వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమని చెప్పడం పార్లమెంటును, దేశాన్నీ తప్పుదారి పట్టించడమే! ఇది ముమ్మాటికీ విద్వేష సృష్టికే! త్వరలో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజల్లో మత విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ధి పొందడానికి చేసిన ఒక ప్రయత్నమన్న మాట వాస్తవ దూరం కాదు. బిల్లులను ప్రవేశపెట్టడానికి మంత్రి సిద్ధమైనప్పటి నుండే ప్రతిపక్షాల నిరసన ప్రారంభమైంది. ఆయా పార్టీల నేతలు సవరణ బిల్లును నిర్ద్వంద్వంగా ఖండించడం, గట్టిగా ప్రతిఘటించడంతో పాలకపక్షం గుక్కతిప్పుకోలేకపోయింది. బిల్లును ఇండియా వేదికలోని పార్టీలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకించాయి. వైసిపి ఎంపి మాట్లాడుతూ సంప్రదింపులు లేకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సవరణ బిల్లును ఆ పార్టీ వ్యతిరేకిస్తుందా లేక సర్కారుకు భవిష్యత్తులో తలొగ్గుతుందా అన్న స్పష్టత రావాల్సి ఉంది. తెలుగుదేశం పార్టీ బిల్లుకు మద్దతు ఇవ్వడం తన లౌకిక స్వభావానికి ద్రోహం చేయడమే అవుతుంది. బిజెపి ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తోంది. తరువాత క్రిస్టియన్లు, ఆ తరువాత జైనులు, సిక్కులు, పార్శీలు... ఇలా మైనార్టీలను దెబ్బ తీస్తూ పోవాలని చూస్తోంది. అయితే, ఇలాంటి విద్వేష, విభజన రాజకీయాలను భారత ప్రజలు ఎప్పుడూ సమర్ధించరు. దేశ సమైక్యత, సమగ్రత, మత సామరస్యాలను కాపాడుకుంటారు. అందుకు పాలకుల కుట్రలను అప్రమత్తంగా ఎదుర్కోవాలి!

మహనీయుల మాట



పెట్టుబడిదారీ విధానం
తన గొయ్యిని
తానే తవ్వుకుంటుంది.
- కారల్ మార్క్స్

Karl Marx

విశ్లేషణ

ప్రజా రాజధానిగా అమరావతి

మెరుగైన రాజధానిని అమరావతిలో నిర్మిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ నాయకత్వంలోని వైసిపి అమరావతిని విచ్ఛిన్నం చేసింది. కేంద్రం, బిజెపి అండతో మూడు రాజధానుల నాటకం ఆడింది. రాష్ట్రానికి రాజధానినే లేకుండా చేసిన పాపం వీరిదే. ఇతర కారణాలతో పాటు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసిన వైసిపి ని ఆగ్రహంతో ప్రజలు ఓడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధానిని వేగంగా నిర్మించాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన టిడిపి కూటమి ప్రభుత్వంపై ఉంది.

2014లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం గుంటూరు జిల్లా తుళ్లూరు, మంగళగిరి ప్రాంతంలోని 29 గ్రామాలలోని 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో అమరావతి రాజధానిని ప్రకటించింది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోని 56 మండలాలతో 8352 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో క్యాపిటల్ రీజియన్ (సిఆర్‌డిఎ) ఏర్పాటు చేశారు. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం తాత్కాలిక సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణాలతో సరిపెట్టింది. ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోడీ, కేంద్ర బిజెపి ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నది. అమరావతి శంకుస్థాపనకు వచ్చిన మోడీ చెంబుడు నీళ్ళు, గుప్పెడు మట్టి ఇచ్చి ఎ.పి ప్రజల నోట్లో మట్టి కొట్టారు.

సిహెచ్. బాబూరావు

జగన్ మాట తప్పారు. మడమ తిప్పారు. మూడు రాజధానుల పేరుతో రాజధానిని, రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. 9617 కోట్ల రూపాయల అంచనాలతో అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను అర్థంతరంగా నిలిపివేశారు. 10 శాతం నుండి 95 శాతం వరకు పూర్తయిన కట్టడాలను పూర్తిచేయలేదు. వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. వృథాగా పడేశారు. భూములు ఇచ్చిన రాజధాని రైతులకు కౌలు సక్రమంగా చెల్లించలేదు. రాజధాని ప్రజలకు ఇచ్చిన చట్టబద్ధమైన హామీలను గాలికి వదిలేశారు. ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసం కొనసాగింది. ఉద్యమించిన రైతులను అణిచివేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు. కేంద్రం, బిజెపి ప్రేక్షక పాత్ర వహిస్తూ కపట నాటకమాడింది. రాజధానికి, మాకు సంబంధం లేదంటూ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అమరావతిలో 40 కేంద్ర ప్రభుత్వ సంస్థలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలు చేపట్టలేదు. రైల్వే ప్రాజెక్టుల ప్రస్తావనే మరిచారు.

> టిడిపి, జెడియు తదితర పార్టీల మద్దతుతో బిజెపి, మోడీ ప్రభుత్వం నడుస్తోంది. ఈ స్థితిలోనైనా రాజధాని అమరావతికి, రాష్ట్రానికి నిధులు ఇస్తారని ప్రజలు ఆశపడ్డారు. విభజన చట్ట ప్రకారం రాజధాని నిర్మాణ పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర సర్కార్ 51,687 కోట్ల రూపాయలతో తొలి అంచనాలు రూపొందించినా, కేంద్ర బడ్జెట్‌లో 15 వేల కోట్ల రూపాయలు రాజధానికి గ్రాంట్ కాకుండా ప్రపంచ బ్యాంకు నుండి అప్పు ఇస్తామని ప్రకటించి మరోసారి నిరాశ పరిచారు. విభజన చట్టంలో పొందుపరిచిన విజయవాడ-అమరావతి మెట్రో రైల్ ఊసే ఎత్తలేదు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లకు ఆమోదం తెలుపుతున్నామని ముందు పకటించినా, బడ్జెట్‌లో నిర్దిష్టంగా నిధులు కేటాయించలేదు.

నేడు దేశ ప్రజలు బిజెపికి మెజారిటీ సీట్లు ఇవ్వకుండా బలాన్ని కుదించారు. టిడిపి, జెడియు తదితర పార్టీల మద్దతుతో బిజెపి, మోడీ ప్రభుత్వం నడుస్తోంది. ఈ స్థితిలోనైనా రాజధాని అమరావతికి, రాష్ట్రానికి నిధులు ఇస్తారని ప్రజలు ఆశపడ్డారు. విభజన చట్ట ప్రకారం రాజధాని నిర్మాణ పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర సర్కార్ 51,687 కోట్ల రూపాయలతో తొలి అంచనాలు రూపొందించినా, కేంద్ర బడ్జెట్‌లో 15 వేల కోట్ల రూపాయలు రాజధానికి గ్రాంట్ కాకుండా ప్రపంచ బ్యాంకు నుండి అప్పు ఇస్తామని ప్రకటించి మరోసారి నిరాశపరిచారు. విభజన చట్టంలో పొందుపరిచిన విజయవాడ-అమరావతి మెట్రో రైల్ ఊసే ఎత్తలేదు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లకు ఆమోదం తెలుపుతున్నామని ముందు ప్రకటించినా, బడ్జెట్‌లో నిర్దిష్టంగా నిధులు కేటాయించలేదు.

ప్రపంచ బ్యాంకు షరతులు, అప్పు చెల్లింపు అంశాలపై స్పష్టత లేదు. గందరగోళం కొనసాగుతున్నది. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్‌పై నోరు మెదపకుండా కేంద్రం ఇచ్చే అప్పును బలపరుస్తూ మాట్లాడటం విచారకరం. 2014-19లో సింగపూర్, ప్రపంచ బ్యాంకు, విదేశీ సంస్థల అప్పులు, నమూనాలపై చర్చలు సాగాయి. ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఆ అనుభవాల నుండి నేర్చుకోకుండా ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని మరింతగా అప్పుల్లో ముంచటం సరికాదు. తెలుగుదేశం, జనసేన పార్టీలు రాజధాని అప్పు కాదు, గ్రాంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రజల తరపున ఒత్తిడి చేయాలి. గతంలో గుజరాత్‌లో గిఫ్ట్ సిటీకి వేలాది కోట్ల రూపాయలు ఇచ్చిన కేంద్రం, రాజధాని లేని మన రాష్ట్రానికి నిధులు ఎందుకు ఇవ్వరని నిలదీయాలి. లేని ఎడల రాబోయే నాలుగేళ్ళు అప్పులే తప్ప, గ్రాంట్లు రావు. ప్రపంచ బ్యాంకు షరతుల పేరుతో ప్రజలపై భారాలు పడే ప్రమాదం ఉంది.

2014-15 సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 29,966 మంది రైతుల నుండి 34,400 ఎకరాల భూములను రాజధాని కోసం సమీకరించింది. రైతులు, కూలీలు, పేదలు, స్థానిక ప్రజల జీవనోపాధి, భద్రతకు చట్టబద్ధంగా అనేక సంక్షేమ, సహాయ చర్యలను ప్రకటించారు. రైతులకు ఎకరం భూమి తీసుకుని మెట్టకు 1250 చదరపు గజాలు, జరీబు భూములకు 1450 చదరపు గజాల ప్లాట్లు అభివృద్ధి చేసి రెండు సంవత్సరాలలో ఇస్తామని చట్టంలో పేర్కొన్నారు. రాజధాని నిర్మాణంతో భూముల విలువలు పెరిగి రైతులు కోటీశ్వరులు అవుతారని ఆశ పెట్టారు. రాజధాని వాసులకు ఉపాధి, ఉచిత విద్య, వైద్యం, భూమి లేని వారికి పెన్షన్ తదితర ఎన్నో హామీలు ఇచ్చినా, అవి పూర్తి స్థాయిలో టిడిపి ప్రభుత్వ హయాంలోనూ అమలు కాలేదు. దళిత, బలహీన వర్గాల పేదల నుండి ఎసైన్డ్ భూములు తీసుకొని వారికి ఇతరులతో సమానంగా కాకుండా తక్కువ ప్యాకేజీ ప్రకటించి ఆ నాటి ప్రభుత్వమే వివక్షత పాటించింది.

వైసిపి ప్రభుత్వం మెరుగైన ప్యాకేజీ, సౌకర్యాలని చెప్పి అధికారం లోకి రాగానే మాట తప్పింది. సక్రమంగా కౌలు చెల్లించలేదు. 4318 మంది పేదలకు పెన్షన్ నిలిపివేసింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకపోగా, భూములకు విలువ లేకుండా చేసింది. రాజధాని ప్రాంతాన్ని చిట్టడివిలా మార్చింది. గత ఐదేళ్లుగా పెరిగిన కంపను తొలగించడానికే 30 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని మంత్రి ప్రకటించారు. చిన్న వ్యాపారాలు మూతపడ్డాయి. కనీసం ఇల్లు అద్దెకు వచ్చే వారు కూడా లేకపోవడంతో రాజధాని వాసులు అన్ని విధాలా నష్టపోయారు.

ఇప్పుడైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. రాజధాని నిర్మాణంలో జాప్యం జరిగినందున మరో పది సంవత్సరాల పాటు కౌలు, పెన్షన్ పొడిగించాలి. అసైన్డ్ రైతులకు సమాన ప్యాకేజీ ఇవ్వాలి. ఇప్పటి వరకు అమలు జరగని ఉచిత విద్య, వైద్యం, ఉపాధి కల్పన, ప్రతి గ్రామంలో అన్న క్యాంటీన్లు, రుణ మాఫీ, రాజధాని నిర్మాణంలో స్థానికుల భాగస్వామ్యం తదితర చట్టబద్ధమైన అంశాలను సంపూర్ణంగా అమలు చేయాలి. స్థానికంగా ఇల్లు లేని పేదలకు స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణం చేయాలి. పేదలకు, చిరుద్యోగులకు రద్దు చేసిన పెన్షన్ పునరుద్ధరించాలి. రైతులు, పేదలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. మిగిలిపోయిన 4181 ఎకరాల భూములను ప్రభుత్వం బలవంతంగా కాకుండా, రైతులతో చర్చలు జరిపి సామరస్యంగా అవసరమైన మేరకు తీసుకోవాలి.

ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వ విధ్వంసాన్ని వివరంగా తెలిపారు. అయితే భవిష్యత్తులో రాజధాని నిర్మాణం, కేంద్రం నుండి నిధులు, ప్రజా రాజధాని నిర్మాణంపై నమూనా అంశాలు అందులో పేర్కొనలేదు. గత అనుభవాల దృష్ట్యా రాజధాని అమరావతిపై అనిశ్చితి, గందరగోళం ఆస్కారం లేకుండా మళ్లీ మార్పులకు ఆస్కారం లేకుండా చట్టబద్ధంగా, వ్యవస్థీకృతంగా తగు ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు భరోసా కల్పించాలి. నవ నగరాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఎలా ఉన్నా, ఐదు సంవత్సరాలలో అమలు చేయగలిగిన ఆచరణాత్మక ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగాలి. శాసనసభ, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణాలను పూర్తిచేయాలి. నిలిచిపోయిన నిర్మాణాలను తక్షణం చేపట్టాలి.

అమరావతి లోని 29 గ్రామాల అభివృద్ధితో పాటు క్యాపిటల్ రీజియన్ లోని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని ప్రాంతాలలో పారిశ్రామిక, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అమరావతికి రోడ్డు, రైలు, రవాణా మార్గాల ద్వారా అనుసంధానం పెంచాలి. సచివాలయాన్ని, ప్రభుత్వ కార్యాలయాలను పూర్తి స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే రీతిలో తీర్చిదిద్దాలి. మరోవైపు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని రాజధానితో పాటే చేపట్టాలి.

సిపిఎం, పలు ప్రజాసంఘాలు, అభ్యుదయ వాదులు భూ సమీకరణ పరిమితులు, లోపాల గురించి ముందు నుండి చెబుతూనే ఉన్నాయి. పదేళ్ల అనుభవం భూ సమీకరణ తీరు, చట్టం వైఫల్యాలను ఎత్తి చూపింది. రాజధానిపై ప్రజల ఆకాంక్షలను పాలక పార్టీల నేతలు దుర్వినియోగం చేశారు. అమరావతి, విశాఖపట్నం ప్రాంతాలలో భూముల కుంభకోణాలు, అవినీతి, అక్రమాలు బట్టబయలు అయ్యాయి. భూములు ఇచ్చిన రైతులు, స్థానిక పేదలకు, రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలే తప్ప, నేతలకు కాదు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పులు, విదేశీ సంస్థలు, కార్పొరేట్ నమూనాలు, భూముల అమ్మకాలపై ఆధారపడకుండా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సాధించాలి. అక్రమాలకు ఆస్కారం లేకుండా అమరావతి నిర్మాణాలను పూర్తి చేయాలి. అమరావతి రైతులు, పేదలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలి. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు /

> ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వ విధ్వంసాన్ని వివరంగా తెలిపారు. అయితే భవిష్యత్తులో రాజధాని నిర్మాణం, కేంద్రం నుండి నిధులు, ప్రజా రాజధాని నిర్మాణంపై నమూనా అంశాలు అందులో పేర్కొనలేదు. గత అనుభవాల దృష్ట్యా రాజధాని అమరావతిపై అనిశ్చితి, గందరగోళం ఆస్కారం లేకుండా మళ్లీ మార్పులకు ఆస్కారం లేకుండా చట్టబద్ధంగా, వ్యవస్థీకృతంగా తగు ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు భరోసా కల్పించాలి. నవ నగరాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఎలా ఉన్నా, ఐదు సంవత్సరాలలో అమలు చేయగలిగిన ఆచరణాత్మక ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగాలి. శాసనసభ, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణాలను పూర్తిచేయాలి.

జనవాక్యం

జీవో 117 రద్దు చేయాలి

రాష్ట్రంలో జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని దాదాపు అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ ప్రతినిధులు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 117ను రద్దు చేస్తామని, 3,4,5 తరగతుల విలీనాన్ని వెనక్కి తీసుకుంటామని పాఠశాల విద్యను గాడిలో పెడతామని, ఉపాధ్యా యుల పని ఒత్తిడిని తగ్గిస్తామని హామీలు ఇచ్చారు. అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక జీవో నెంబర్ 117ను రద్దు చేయకపోగా అదే జీవోతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. టీచర్ల పని సర్దుబాటు ద్వారా 3,4,5 తరగతుల బోధనకు ఎస్జీటీలను పంపి అక్కడ ఉన్న స్కూల్ అసిస్టెంట్లను మరో హైస్కూల్‌కు పంపాలని, తద్వారా సబ్జెక్ట్ టీచర్ల కొరత తీర్చాలని, అలాగే పది లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసి వేయాలని ప్రభుత్వం యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల ఎంతోమంది టీచర్లు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. ఇది ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారుతుంది. కాబట్టి సర్దుబాటు ప్రక్రియ నిలిపివేయాలి. పదోన్నతులు చేపట్టి ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయుల లోటును భర్తీ చేయాలి. మూడు నాలుగు ఐదు తరగతుల విలీనాన్ని వెనక్కి తీసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఇద్దరు ఎస్జీటీలను నియమించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా.

ఎందుకోసం ఈ అస్పష్ట నైతిక నియమావళి?

ఎస్. కృష్ణస్వామి

ఈ మధ్య కేంద్ర ఆరోగ్య శాఖ, జీవ పరిశోధనలకు సంబంధించిన ఐ.సి.ఎం.ఆర్ తయారుచేసిన మార్గదర్శకాలను విడుదల చేసింది. వైద్య అవసరాల కోసం, పరిశోధనల కోసం సేకరించే కొన్ని జీవ పదార్థ నమూనాలు మిగిలిపోతూ ఉంటాయి. అవి ఎవరికి సంబంధించినవో ఒక్కోసారి తెలియకుండానే మిగిలిపోతాయి. చట్ట ప్రకారం, నిల్వ ఉంచాల్సినవి తప్ప మిగిలినవన్నీ పారవేస్తూ ఉంటారు. వీటిని వృథా కాకుండా తిరిగి కొత్త పరిశోధనలలో వాడటం కొంత చౌకగా, ఉపయోగకరంగా, ఉంటుంది. భవిష్యత్తు వైద్య అవసరాలకు సులువుగా ఉంటుంది. కొత్త పరిశోధనలకు, అవసరమయ్యే ప్రత్యేకతలు ఉండే నమూనాలను గుర్తించి తీసి పెడతారు. వ్యక్తిగతీకరింపబడిన వైద్య పరిశోధనలకూ, సరైన సమాచార సేకరణకూ, పాక్షికతలను సరిదిద్దుకోవడానికి ఈ నమూనాలు బాగా ఉపయోగపడతాయి. ఇది చౌకగా కూడా ఉంటుంది. అయితే దీని కోసం డయాగ్నస్టిక్స్ పరిశోధనా సంస్థలు ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకోవాల్సి ఉంటుంది. ఐ.సి.ఎం.ఆర్ అందుకు పాటించాల్సిన నైతిక నిబంధనావళిని తయారుచేసి, ఈ ఏడాది జూన్ 19న ప్రకటించింది. అయితే అమెరికా ఎఫ్.డి.ఏ నియంత్రణలతో పోలిస్తే ఇవి బలహీనంగా ఉన్నాయి. రోగుల హక్కులపై, ప్రైవసీపై, నమూనాలు ఇతరత్రా దుర్వినియోగం అయ్యే అవకాశాలపై, నైతిక అంశాల అంశాలపై ఇది ప్రభావం చూపుతుంది.

అతిక్రమణకు చర్యలు లేవు

ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శాలపై ఉన్న విమర్శ ఏమంటే, తప్పు చేసిన వారిపై, దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు లేవు. జరిమానాలు లేవు. చట్టపరమైన శిక్షలు, ఆర్థిక పరిహారాలు లేనప్పుడు, కంపెనీలు నైతికాంశాలను పక్కన పెడతాయి. ఈ పరిశోధనల వల్ల వచ్చే ఉత్పత్తులను తక్కువ ధరలకు ఇస్తే చాలు అన్నట్టు అస్పష్టంగా చెప్పారు. దీన్ని కూడా కంపెనీలు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వ్యాఖ్యానించుకొని, అమలు కాకుండా చేయవచ్చు.

పరిశోధనా శాలలలో మిగిలిపోయిన జీవ పదార్థ నమూనాలను రెండోసారి కూడా పరిశోధనలకు వాడుకోవలసిన అవసరముందనే వాదన బలంగా ఉన్నా, ఆచరణలో చాలా జాగ్రత్తలు అవసరం. వ్యక్తులు తమ సొంత వైద్య అవసరాల కోసం నమూనాలను ప్రయోగశాలలకు ఇస్తారు. అయినప్పుడు వాటిని ఇతర ప్రయోజనాలకు వాడవచ్చునా? అనేది ఒక ముఖ్యమైన నైతిక ప్రశ్న. ఒక్కోసారి జీవ పదార్థ నమూనా ఎవరిదో తెలియని పరిస్థితి కూడా ఉంటుంది. భవిష్యత్తు పరిశోధనలకు ఉద్దేశించబడకుండా కూడా ఉండొచ్చు. అలాంటప్పుడు ఈ నమూనాలు ఉపయోగించే ఆసుపత్రులు, కంపెనీలు డేటా భద్రతకూ, పారదర్శకతకూ పూచి పడాల్సి ఉంటుంది. ఈ పరిశోధన ఫలితాల వల్ల రోగులకు ఖర్చు తగ్గేలా చూడాల్సిన బాధ్యత ఉంటుంది.



> జీవ నమూనాలను పరిశోధనల కోసం రెండవసారి వాడొచ్చు అనేది అనేక సమస్యలకు కారణం కావచ్చు. పరిశోధనలలోనే లోటుపాట్లకు దారితీయొచ్చు. భవిష్యత్తు అవసరాలకు జీవ నమూనాలను అవసరానికి మించి ఎక్కువగా సేకరణ జరగొచ్చు. లేదా అవసరమైనదాని కంటే తక్కువగా వాడి మిగుల్చుకోవచ్చు. ఇటువంటివి జరగకుండా, నిరోధించాల్సి ఉంటుంది. ఏదైనా పరీక్షకు, ఎంత, పరిణామంలో జీవ పదార్థ నమూనా అవసరమవుతుందనేది ముందే నిర్ణయించుకోవాలి. అప్పటికప్పుడు కాకుండా, ముందే నిర్ణయించుకున్న మేరకు మాత్రమే తీసుకోవడం ఒక మంచి పద్ధతి. అయితే ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలలో దీని గురించిన స్పష్టత లేదు.

సమస్యాత్మకం

జీవ నమూనాలను పరిశోధనల కోసం రెండవసారి వాడొచ్చు అనేది అనేక సమస్యలకు కారణం కావచ్చు. పరిశోధనలలోనే లోటుపాట్లకు దారితీయొచ్చు. భవిష్యత్తు అవసరాలకు జీవ నమూనాలను అవసరానికి మించి ఎక్కువగా సేకరణ జరగొచ్చు. లేదా అవసరమైనదాని కంటే తక్కువగా వాడి మిగుల్చుకోవచ్చు. ఇటువంటివి జరగకుండా, నిరోధించాల్సి ఉంటుంది. ఏదైనా పరీక్షకు, ఎంత, పరిణామంలో జీవ పదార్థ నమూనా అవసరమవుతుందనేది ముందే నిర్ణయించుకోవాలి. అప్పటికప్పుడు కాకుండా, ముందే నిర్ణయించుకున్న మేరకు మాత్రమే తీసుకోవడం ఒక మంచి పద్ధతి. అయితే ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలలో దీని గురించిన స్పష్టత లేదు.

అట్లాగే వ్యక్తి శరీరంపై వ్యక్తికే పూర్తి అధికారం ఉంటుందనే భావన, వ్యక్తి సమాజ హితాన్ని కోరుకుంటాడనే భావన, న్యాయ భావన-నైతిక సూత్రాలకు పునాది అవుతుంది.

వ్యక్తి ఇచ్చే సమ్మతి మొదటిసారి చేసే పరీక్షలకు మాత్రమే పరిమితం అవుతుంది. మిగిలిపోయిన నమూనాలపై, వీలైనంతవరకు మరోసారి సమ్మతి తీసుకోవడం, కష్టసాధ్యమైనా సరే అవసరమని అర్థం చేసుకోవాలి. ఇటువంటి నైతిక నియమావళిని పట్టించుకోకపోతే ఏమవుతుందనేది 'హేలా కణాల క్రమం' కథనంలో అర్థమవుతుంది. హెర్నెట్టా లాక్స్ అనే ఒక మహిళకు సంబంధించిన కణాలను, ఆమె అనుమతి లేకుండానే సంగ్రహించారు. ఆ కణాల నుండి అనేక కణాలను వరుస క్రమంలో, సృష్టిస్తూ పోయి అనేక పరిశోధనలు చేశారు. హేలా కణాలు బయో మెడికల్ రీసర్చ్‌లో చాలా విలువైన పాత్రనే నిర్వహించాయి. కానీ ఆ కణాల సొంతదారైన మహిళ సమ్మతి లేకపోవడం సమస్యగా మారింది. అట్లాగే వారసత్వం, రోగి హక్కులు, నష్ట పరిహారం లాంటి అనేక అంశాలు ముందుకు వచ్చాయి.

అలాగే నూతన పరిశోధనలకు సంబంధించిన డేటా విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. రహస్యంగా ఉండాల్సిన, వ్యక్తి గుర్తింపులు, సమూహాల గుర్తింపులు బహిరంగం కావడానికి జన్యు డాటాలో అవకాశం ఉంది. ఉత్తర అమెరికాలోని 'హవసుపాయి' అనే ఇండియన్ తెగ నుండి తీసుకున్న రక్త నమూనాల విషయంలో, కోర్టులలో జరిగిన పోరాటం చరిత్రకెక్కింది. ఆ తెగలోను, మరో తెగలోను డయాబెటిస్‌కు సంబంధించిన జన్యు అధ్యయనాలు జరిగాయి. మిగిలిపోయిన రక్త నమూనాలను అనేకసార్లు వాడి ఈ పరిశోధనలు చేశారు. అయితే అందుకు హవసుపాయి తెగ సమ్మతిని తీసుకోలేదు. ఈ పరిశోధన ఫలితాలు ప్రచురింపబడినప్పుడు, ఈ తెగవారు ప్రతిఘటించారు. ఇటువంటి నైతిక సంక్లిష్టతలు అనేకం ఉంటాయి.

మొత్తం మీద ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలు అస్పష్టంగా ఉన్నాయి. పరిశోధనలు చౌకగా జరిగినా, నియంత్రణలు పటిష్టంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. లాభాల వేటలో, దుర్వినియోగానికి అవకాశం ఉంది. రోగుల హక్కులకే కాదు, పరిశోధనా ఫలితాలు రోగులకు అందుబాటు ధరలో ఉండాలంటే, గట్టి పర్యవేక్షణ అవసరం.

(స్వేచ్ఛానుసరణ)

కవిత్వం

నెర్రెలుబారిన మా సీమ నేల

దాహం దాహం అంటూ
దీన స్వరంతో అర్థిస్తున్నా
గొంతు తడిపే నాథుడు
కనుచూపు మేరల్లో చూసినా
ఏ ఒక్కరూ కనపడట్లేదు...!
నాటి రాయల కాలంలో
సిరి ధాన్యాలు పండే పంట భూములు
నేడు బీటలుగా మారి
నిర్వీర్యమై కరువు సీమగా
ముద్ర వేసుకుంటుంటే...!
ఆ ముద్రను చెరిపే భగీరథుని జాడ
ఇంకనూ అంతు చిక్కలేదు...!
రత్నాలు, వజ్ర వైఢూర్యాలనే
రాశులుగా పోసి అమ్మి
ఖ్యాతి గడించిన ఈ మట్టిలో....
ఈనాడు బుక్కెడు మెతుకుకై
పిల్ల జల్లాతో సీమవాసులు
వలస పక్షుల్లా పట్టణాలకు
తరలిపోతున్నా....
ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదు...
అష్ట కష్టాలు పడి
అతివృష్టి అనావృష్టులను ఎదురీది
పండించిన పంటకు సరైన ధరలు దక్కక
చేసిన అప్పులకు
వడ్డీలు కట్టలేక
నష్టాల ఊబిలో కూరుకుని
అన్నదాతలు తల్లడిల్లి
నేలకు ఒరుగుతుంటే
ఏ సర్కారు నేనున్నానని భరోసానివ్వలేదు...
నాటి నుంచి నేటిదాకా
మా సీమ కన్నీరు చూసి
అయ్యో అన్న వారే తప్ప...!
ఆపన్న హస్తం అందించి ఆదుకున్న
దాఖలాలే లేవు....!
సర్కారుల వైఫల్యమో...?
అధికారుల అలసత్వమో...?
నాయకుల నిర్లక్ష్యమో ఏమోగానీ...!
నేటికీ గుక్కెడు నీటికై
మా సీమ అర్థిస్తూనే ఉంది
కన్నీరెడుతూనే ఉంది....!

- యం. రాజశేఖర్
సెల్ : 9381004519

136 శాతం ఉత్పాదకత

- ముగిసిన పార్లమెంట్ సమావేశాలు
- లోక్‌సభ 115 గంటలు...

  రాజ్యసభ 90.35 గంటలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 12 వరకు జరగాల్సి ఉండగా, మూడు రోజుల ముందుగానే సమావేశాలు ముగిశాయి. లోక్‌సభ 136 శాతం ఉత్పాదకత జరిగింది. 115 గంటల పాటు లోక్‌సభ కార్యకలాపాలు జరిగాయి. కేంద్ర బడ్జెట్‌పై 27.19 గంటల పాటు చర్చి జరిగింది. 181 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 30న చర్చకు సమాధానమిచ్చారు. జూలై 30 నుంచి ఆగస్టు 5 వరకు ఎంపిక చేసిన మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై చర్చ జరిగింది. అనంతరం డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. ఈ నెల 5న కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన బిల్లును లోకసభ ఆమోదించింది. ఈ సమావేశాల్లో 12 బిల్లులు ప్రవేశపెట్టగా, నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. ఫైనాన్స్ బిల్లు, కేటాయింపు బిల్లు, జమ్ము కాశ్మీర్ విభజన బిల్లు, ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును ఆమోదించారు.

15 రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో 86 ప్రశ్నలను సభ్యులు సభలోనే అడగగా, కేంద్ర మంత్రులు సమాధానం ఇచ్చారు. వివిధ అత్యవసర, ప్రజా ప్రాముఖ్యత కలిగిన 400 అంశాలను సభ్యులు లేవనెత్తారు. రూల్ 377 కింది 358 అంశాలను లేవనెత్తారు. 73ఎ కింద 25 స్టేట్‌మెంట్‌లు, ప్రభుత్వ పనికి సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రెండు స్టేట్‌మెంట్‌లు, బంగ్లాదేశ్, ఒలింపిక్స్‌లో రెజ్లర్ వినేష్ ఫోగట్ అనర్హత వంటి మూడు అంశాలపై సంబంధిత మంత్రులు స్టేట్‌మెంట్లు సహా మొత్తం 30 స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు.

ఒలింపిక్ క్రీడల కోసం ఇండియా సన్నాహాలకు సంబంధించి రూల్ 193 కింద స్వల్పకాలిక చర్చ జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టంపై రూల్ 197 కింద కాలింగ్ అటెన్షన్ మోషన్‌పై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో 65 ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. విమాన ఛార్జీల నియంత్రణకు చర్యలపై ఎంపి షఫీ పరంబిల్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చ జరిగింది.

రాజ్యసభలో కేంద్ర బడ్జెట్‌పై 21.48 గంటల పాటు చర్చ జరిగింది. వ్యవసాయం, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై చర్చ జరిగింది. బంగ్లాదేశ్ పరిస్థితులపై కేంద్ర మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాజ్యసభ మొత్తం 90.35 గంటల పాటు లోక్‌సభ కార్యకలాపాలు జరిగాయి. ఈ పార్లమెంట్ సమావేశాలను నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత, ధరలు పెరుగుదల తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి.

విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా జైరాం రమేష్ ప్రివిలేజ్ మోషన్

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా జైరాం రమేష్ శుక్రవారం రాజ్యసభలో ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టారు. కొన్ని ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల నుండి రాజ్యాంగం ఉపోద్ఘాతం తొలగించారని, సభను తప్పుదారి పట్టించారని పేర్కొంటూ జైరాం రమేష్ ప్రివిలేజ్ మోషన్ నోటీసును సమర్పించారు.

సభ్యులను కించపరచొద్దు

- రాజ్యసభ ఛైర్మన్ తీరుపై సభ్యుల ఆగ్రహం
- జయా బచ్చన్ పట్ల ధన్‌కర్

  వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రతిపక్షాల వాకౌట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తమ పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్త చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపి జయాబచ్చన్‌ను 'జయా అమితాబ్ బచ్చన్' అంటూ ధన్‌ఖర్ సంబోధించారు. దీనిపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సమయంలో లేచిన జయా.. తనకు జయా అమితాబ్ బచ్చన్ అని పిలవాలని లేదన్నారు. తాను ఒక ఆర్టిస్టును అని, శరీర భాషను అర్థం చేసుకోగలనని, మీ స్వరం ఆమోదయోగ్యంగా లేదని ఛైర్మన్‌ను ఆమె తప్పుపట్టారు. దీంతో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సీరియస్ అయ్యారు. 'ఇక చాలు. మీరు ఎవరైనా కావొచ్చు. కాని సభా మర్యాద పాటించాలి, డైరెక్టర్ ఆధీనంలోనే నటులు ఉంటారు' అని అన్నారు. 'మీరు సెలబ్రిటీవే కావొచ్చు. మీకే గుర్తింపు ఉందన్న భావనలోనే ఉండకండి. మేము కూడా గుర్తింపుతోనే ఈ స్థాయికి వచ్చాం' అని ధన్‌ఖర్ తీవ్ర స్వరం పెంచారు.

జయా అమితాబ్ బచ్చన్ అని పిలిచినందుకు క్షమాపణలు చెప్పాలని ఎంపి జయా బచ్చన్ డిమాండ్ చేశారు. జయా బచ్చన్‌కు తోటి సభ్యులు అండగా నిలిచారు. ఈ మేరకు ఛైర్మన్ తీరుకు నిరసనగా సోనియా గాంధీ సహా ప్రతిపక్ష ఇండియా ఫోరం ఎంపిలు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపిలతో కలిసి జయ బచ్చన్ మీడియాతో మాట్లాడారు. ఛైర్మన్ అన్-పార్లమెంటరీ భాష మాట్లాడుతున్నట్లు విమర్శించారు. 'మేము పాఠశాల విద్యార్థులం కాదు. మాలో కొందరు సీనియర్ సిటిజన్లు కూడా. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడటానికి లేచినప్పుడు మైక్‌ని స్విచ్ ఆఫ్ చేస్తున్నారని' అన్నారు. నువ్వో న్యూసెన్స్, బుద్ధీహీన్ అంటూ ఛైర్మన్ సభ్యులను కించపరుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. సెలబ్రిటీ అయితే ఏంటీ, మేం పట్టించుకోబోమని కూడా జగదీప్ అన్నారని ఆమె చెప్పారు. తాను ఎంపిని అని, ఇది తనకు ఐదో టర్మ్ అని, తాను మాట్లాడేది తనకు తెలుసు అని, పార్లమెంట్‌లో అందరూ మాట్లాడుతున్న తీరు, గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఛైర్మన్ తనకు క్షమాపణలు చెప్పాలని జయా డిమాండ్ చేశారు. గత నెల 29 (సోమవారం)న ఛైర్‌లో ఉన్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్.. జయా బచ్చన్‌ను మాట్లాడాలని కోరుతూ.. శ్రీమతి జయా అమితాబ్ బచ్చన్ జీ అని పిలిచారు. ఆ సమయంలో మాట్లాడేందుకు లేచిన జయా బచ్చన్ కొంత ఆవేశానికి గురయ్యారు. సర్, కేవలం జయా బచ్చన్ అని పిలిస్తే సరిపోతుందని ఆమె అన్నారు. అయితే, పార్లమెంట్ రికార్డుల్లో పూర్తి పేరు రాసి ఉందని, అందుకే జయా అమితాబ్ బచ్చన్ అని పిలవాల్సి వచ్చిందని డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ అన్నారు. ఇది చాలా కొత్తగా ఉందని, భర్త పేరుతోనే మహిళకు గుర్తింపు వస్తుందా? అని ఆమె ప్రశ్నించారు. మహిళలకు సొంతంగా ఉనికి లేదా? వాళ్లు సొంతంగా ఏమీ సాధించలేరా? అని బచ్చన్ అడిగారు. ఆ తరువాత కూడా జయ అమితాబ్ బచ్చన్ పేరుపై చర్చ జరిగింది. రాజ్యసభలో ఇప్పటికే రెండు సార్లు ఈ అంశంపై జయా బచ్చన్ అసహనం వ్యక్తం చేశారు. ఆమెను ఛైర్మన్ అలా పిలవడాన్ని వ్యతిరేకించారు.

కులగణన చేపట్టాల్సిందే

- జంతర్ మంతర్‌లో

  ఒబిసిల మహాధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఒబిసిలు ప్రధాని, ముఖ్యమంత్రుల పదవులు అడగడం లేదని, కులాల లెక్కలే తియ్యమంటున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అన్నారు. పదేళ్లుగా ఒబిసిలను విస్మరించినందుకే 400 సీట్లతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలికిన బిజెపి, సంకీర్ణ ప్రభుత్వంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో ఒబిసి మహా ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు ఎంపి మల్లు రవి, ఇతర పార్టీల నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఒబిసి నేతలు జాజుల మాట్లాడుతూ.. దేశంలో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ సమగ్ర కులగణన చేపట్టాలని, బిసిలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బిసిల కులగణన చేస్తే రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే మోడీ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బిసి మహిళకు సబ్ కోటా కల్పించాలన్నారు.

నీట్ పిజి వాయిదాను తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ : నీట్ పిజి పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ నెల 11న జరగనున్న ఈ పరీక్ష సందర్భంగా తమకు కేటాయించిన పట్టణాలకు చేరుకోవడం చాలా కష్టంగా ఉందని ఆరోపిస్తూ ఐదుగురు అభ్యర్థులు ఈ పిటీషన్ వేశారు. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటీషన్‌ను తిరస్కరించింది. 'మేం ఈ పరీక్షను రీషెడ్యూల్ చేయలేం. వాయిదా వేస్తే దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు, నాలుగు లక్షల మంది తల్లిదండ్రులకు సమాధానం చెప్పలేం' అని ధర్మాసనం పేర్కొంది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్ష జూన్ 23న జరగాల్సి ఉంది. ఇటీవల కొన్ని ప్రవేశ పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు నివేదికలు రావడంతో ఈ పరీక్షను కేంద్ర ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఈ నెల 11కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

మనీష్ సిసోడియా విడుదల

- 17 నెలల తరువాత బయటకు
- శిక్ష పేరుతో బెయిల్‌ను నిలుపుచేయలేం
- సిబిఐ, ఇడిలనుద్దేశించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- నియంతృత్వానికి చెంపపెట్టు : ఆప్

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీ లాండరింగ్ అభియోగాలను ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఆ వెంటనే ఆయన తీహార్ జైలు నుండి విడుదలయ్యారు. ఈ కేసులో

గతేడాది ఫిబ్రవరి 26న ఆప్ నేతను సిబిఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఇడి మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. దాదాపు 17 నెలలుగా ఆయన జైల్లోనే వున్నారు. ఆయన బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీం సిబిఐ,ఇడిలనుద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించి ప్రతి రోజూ కీలకమైనదేనని, లెక్కలోకి వస్తుందని పేర్కొంది. సత్వర విచారణ, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులు అత్యంత పవిత్రమైనవని వ్యాఖ్యానించింది. ఒక వ్యక్తి చేసిన నేరం చాలా తీవ్రమైనదన్న కారణంగా ఆ వ్యక్తికి శిక్షగా బెయిల్‌ను నిలుపుచేయలేమని పేర్కొంది. అపరిమితమైన కాలం ఆయనను జైల్లో వుంచడం వల్ల రాజ్యాంగంలోని 21వ అధికరణ కింద ఆయన స్వేచ్ఛ హక్కు ఉల్లంఘించబడిందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఇడి,

సిబిఐలు దాఖలు చేసిన కేసుల్లో సిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.10లక్షల పూచీకత్తుపై ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. ఆప్ నేత తన పాస్‌పోర్ట్‌ను అప్పగించాలని, ప్రతి సోమవారం పోలీసు స్టేషన్‌కు వచ్చి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ఢిల్లీ సెక్రటేరియట్‌కు వెళ్లకుండా సిసోడియాను నిషేధించాలని ఇడి, సిబిఐ చేసిన అభ్యర్థనను జస్టిస్ గవాయ్ తోసిపుచ్చారు. సమాజంలో ఆయనకు లోతైన మూలాలు వున్నాయని, ఆయన ఎక్కడకూ పారిపోలేరని, సాక్షులను లేదా సాక్ష్యాధారాలను ప్రభావితం చేయలేరని కోర్టు పేర్కొంది. విచారణ సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశాలు అస్సలు కనిపించడం లేదని పేర్కొంది. 493మంది సాక్షులు వున్నారని, వెయ్యికి పైగా డాక్యుమెంట్లు వున్నాయని, వాటికి సంబంధించి లక్షకు పైగా పేజీలు వున్నాయని తెలిపింది. విచారణను జాప్యం చేయడానికి విచారణా కోర్టులో పనికిమాలిన దరఖాస్తులను శిసోడియా దరఖాస్తు చేశారని ఇడి, సిబిఐ చేసిన వాదనను కోర్టు కొట్టిపారేసింది. సిబిఐ కేసులో 13, ఇడి కేసులో 14 అప్లికేషన్లు ఆయన పెట్టుకున్నారని జస్టిస్ గవాయ్ తెలిపారు. అనారోగ్యంతో వున్న తన భార్యను చూసేందుకు అనుమతి కోరడం, గల్లంతైన డాక్యుమెంట్లకు సంబంధించిన సమాచారం వరకు అనేక అంశాలపై ఆయన అప్లికేషన్లు పెట్టారని చెప్పారు. విచారణా కోర్టు వీటన్నింటినీ అనుమతించిందని, ఏ ఒక్కదాన్ని పనికిరానిదని కొట్టివేయలేదని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం శక్తి సామర్థ్యాల వల్లే విడుదలయ్యా : శిసోడియా

మనీష్ సిసోడియా, సుప్రీం ఆదేశాలతో శుక్రవారం సాయంత్రం తీహార్ జైలు నుండి విడుదలయ్యారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌కు రుణపడినట్లు భావిస్తున్నానని శిసోడియా వ్యాఖ్యానించారు. పెద్దసంఖ్యలో ఆప్ మద్దతుదారులు జైలు వద్దకు చేరుకుని తమ ప్రియతమ నేతకు స్వాగతం పలికారు. జైలు బయట వారినుద్దేశించి శిసోడియా మాట్లాడారు. ఢిల్లీ ప్రజల సంక్షేమం కోసం తాను బయటకు వచ్చానని వ్యాఖ్యానించారు. నియంతృత్వానికి చెంపపెట్టుగా, రాజ్యాంగమన్న అధికారాన్ని ఉపయోగించిన సమున్నత న్యాయస్థానానికి తాను కృతజ్ఞుడినని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఈ రెండింటి శక్తి సామర్థ్యాల వల్లనే తాను బెయిల్ పొందగలిగానని పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇదే అధికారంతో బయటకు వస్తారని ఆకాంక్షించారు. "ఈనాడు నిజం గెలిచింది. అంతిమంగా గెలుపు సాధించేది నిజమొక్కటే." అని ఢిల్లీ ముఖ్యమంత్రి అధికార హ్యాండిల్ అయిన టీమ్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇదే కేసులో కేజ్రీవాల్ కూడా తీహార్ జైల్లో వున్నారు.

మహిళలకు దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ లేదా ?

- హిజాబ్ నిషేధ ఉత్తర్వులపై స్టే

న్యూఢిల్లీ : కాలేజీ కేంపస్‌లో ముస్లిం విద్యార్థినులు హిజాబ్‌ను లేదా తమ మతానికి సంబంధించిన ఇతర చిహ్నాలను ధరించడాన్ని నిషేధిస్తూ ముంబయిలోని ఎన్.జి.ఆచార్య అండ్ డి.కె.మరాఠా కాలేజీ జారీ చేసిన ఆదేశాలపై సుప్రీం కోర్టు శుక్రవారం స్టే విధించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. "బొట్టు పెట్టుకోవడాన్ని మీరు నిషేధించగలరా? అని కాలేజీ తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదులను ప్రశ్నించింది. మత విశ్వాసాలతో సంబంధం లేకుండా అందరినీ సమానంగా చూసేందుకు, ఈ ఆదేశాలు జారీ చేశామంటూ కాలేజీ వినిపించిన వాదనలను జస్టిస్ కుమార్ ప్రశ్నించారు. "వారి పేర్ల వల్ల మతం వెల్లడి కావడం లేదా? నెంబర్లతో పిలుస్తారా?" అని జస్టిస్ కుమార్ ప్రశ్నించారు. మహిళలకు వారు ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. విద్యార్థులు పరస్పరం కలిసి చదువుకునేలా చూడాలని జస్టిస్ ఖన్నా సూచించారు. కేంపస్‌లో ఎలాంటి మతపరమైన కార్యకలాపాలకు అనుమతి లేదని, తరగతి గదుల్లో ముఖాన్ని కప్పివుంచేలా దుస్తులు ధరించరాదని పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను నవంబరుకు వాయిదా వేసింది.

ఖాన్ యూనిస్‌పై గంటల వ్యవధిలో 30సార్లు బాంబు దాడులు

- ప్రజలను ఖాళీ చేయాలంటూ మిలటరీ ఆదేశాలు
- వచ్చే వారం కాల్పుల విరమణ చర్చలు?

గాజా : దక్షిణ గాజా నగరమైన ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయిల్ బలగాలు మళ్లీ దాడులు ఆరంభించాయి. కేవలం కొద్ది గంటల వ్యవధిలోనే 30సార్లు బాంబు దాడులు జరిపాయి. ఇప్పటికే పలుమార్లు బాంబు దాడులతో ఖాన్‌యూనిస్ నగరాన్ని శిధిలాల దిబ్బగా మార్చారు. తాజా దాడులకు ముందు అక్కడ వున్న ప్రజలను ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ మళ్లీ ఆదేశాలు జారీ చేసింది. పలుమార్లు నగరాన్ని ఖాళీ చేసి వెళ్లి, మళ్ళీ వెనక్కి తిరిగి వస్తున్న ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గత 8 రోజుల్లో 9 గాజా సిటీ షెల్టర్ స్కూళ్లపై ఇజ్రాయిల్ బాంబుదాడులకు పాల్పడిందని యూరో మధ్యధరా సముద్ర ప్రాంత మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ తెలిపింది. నిర్వాసితులైన పాలస్తీనియన్లు తల దాచుకుంటున్న స్కూళ్లపై దాడులు చేయడాన్ని ఇటీవల కాలంలో ఇజ్రాయిల్ ఉధృతం చేసింది. గురువారం గాజా నగరంలో స్కూలుపై జరిగిన రెండు దాడుల్లో 15మంది పాలస్తీనియన్లు మరణించగా, మరో 30మంది గాయపడ్డారు. గత 8 రోజులుగా జరిగిన దాడుల్లో 79మంది మరణించగా, 143మంది గాయపడ్డారని, వీరిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలేనని పర్యవేక్షక సంస్థ తెలిపింది.

చర్చలకు ఇజ్రాయిల్ అంగీకారం

ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న సమయంలో ఆగస్టు 15న కాల్పుల విరమణ చర్చలను పునరుద్ధరించాలని ఇజ్రాయిల్, హమాస్ పక్షాలను కతార్, ఈజిప్ట్, అమెరికా దేశాలు కోరాయి. కైరోలో లేదా దోహాలో చర్చలు జరిపేందుకు ఇజ్రాయిల్ అంగీకరించింది. వచ్చే వారం తన ప్రతినిధి బృందాన్ని పంపడానికి ఆమోదించింది. హమాస్ ఇంకా దీనిపై స్పందించాల్సి వుంది. గాజాలో తక్షణమే యుద్ధం ఆపాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ కోరారు. వచ్చే వారం కాల్పుల విరమణపై చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకోవాలని ఈజిప్ట్, కతార్ మధ్యవర్తులు చేస్తున్న కృషికి ఆయన మద్దతు తెలిపారు. కాల్పుల విరమణ ప్రయత్నాలకు యురోపియన్ కమిషన్ ఉపాధ్యక్షుడు జోసెఫ్ బొరెల్ మద్దతిచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 40వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని పేర్కొన్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతాయన్న భయాందోళనలు అందరిలో నెలకొన్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో మధ్యవర్తిత్వం నెరపడానికి తమ పూర్తి మద్దతు వుంటుందని తెలిపారు.

శాంతిభద్రతల పునరుద్ధరణే తక్షణ ప్రాధాన్యత

- బాధ్యతలు చేపట్టిన యూనస్
- రక్షణశాఖతో సహా 27శాఖలు ఆయన వద్దనే
- విదేశాంగ, ఆర్థిక మంత్రుల నియామకం
- భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు పర్యవేక్షణకు కమిటీ



ఢాకా : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రక్షణ, విద్య, ఇంధనంతోసహా 27 మంత్రిత్వ శాఖలను తన వద్దనే వుంచుకున్నారు. దౌత్యవేత్త మహ్మద్ తుహిద్ హుస్సేన్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. బంగ్లాదేశ్ సెంట్రల్ బ్యాంక్ మాజీ గవర్నర్ సలావుద్దీన్ అహ్మద్‌ను ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రిగా నియమించారు. విద్యార్థి నేతలు, పౌర సమాజ ప్రతినిధులతో చర్చలు జరిపిన తర్వాతనే సలహాదారుల ఎంపిక జరిగింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో వివాదాస్పదమైన రిజర్వేషన్ కోటాపై ప్రజాగ్రహం పెల్లుబుకడంతో హసీనా ప్రభుత్వం పదవి నుండి వైదొలగాల్సి వచ్చింది. దాంతో మిలటరీ మద్దతు కలిగిన తాత్కాలిక ప్రభుత్వం గురువారం కొలువు దీరింది.

దేశంలో శాంతి భద్రతలను పునరుద్ధరించడమే తక్షణ ప్రాధాన్యత అని హోం శాఖ బాధ్యతలు చూస్తున్న సలహాదారు, రిటైర్డ్ బ్రిగేడియర్ జనరల్ ఎం.షెకావత్ హుస్సేన్ పేర్కొన్నారు. శాంతి భద్రతల అమలు యంత్రాంగాల్లో, సంస్థల్లో ప్రస్తుతం విశ్వాసం లోపించిందని, వారిలో ఆ విశ్వాసాన్ని పునరుద్ధరించి, పరిస్థితులను చక్కదిద్దడమే తమ రెండో ప్రాధాన్యత అని చెప్పారు. మైనారిటీలపై దాడుల వార్తల పట్ల పాలనా యంత్రాంగం తీవ్రంగా ఆందోళన చెందుతోందని చెప్పారు.

మైనారిటీల రక్షణకు బృందాలు

మైనారిటీల పరిరక్షణకు క్యుఆర్‌టి (క్విక్ రియాక్షన్ టీమ్స్-సత్వర ప్రతిస్పందన బృందాలు)లను విద్యార్థి నేతలు ఏర్పాటు చేశారు. మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో విద్యార్థి నాయకుడు నహీద్ ఇస్లామ్ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ అందరిదీ. ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా, దాడులకు గురవకుండా చూడడం తమ బాధ్యత అని చెప్పారు. వర్ణ వివక్షతో కూడిన దాడులు ఎప్పుడైనా, ఎక్కడైనా కూడా ప్రమాదకరమేనని యుఎన్ చీఫ్ గుటెరస్ వ్యాఖ్యానించారు.

ఢాకాలో వందలాదిమంది నిరసన

బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసను నిరసిస్తూ ఢాకాలో వందలాదిమంది శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. సోమవారం హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడగానే హిందువుల ఇళ్లు, వ్యాపార స్థలు, ఆలయాలపై దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఒక స్కూలు టీచర్ మరణించగా, 45మంది గాయపడ్డారు.

సరిహద్దు పర్యవేక్షణకు ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు

ఇండో-బంగ్లాదేశ్ సరిహద్దు (ఐబిబి) పొడవునా పరిస్థితుల పర్యవేక్షణకు ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించింది. లోక్‌సభలో ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేశారు. ఎడిజి, సరిహద్దు భద్రతా బలగాలు, తూర్పు కమాండ్‌లు ఈ కమిటీకి నేతృత్వం వహిస్తాయి. బంగ్లాదేశ్‌లోని సంబంధిత అధికారులతో ఈ కమిటీ సభ్యులు కమ్యూనికేషన్ సంబంధాలు కొనసాగిస్తారని తెలిపారు. బంగ్లాదేశ్‌లోని భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల రక్షణకు హామీ కల్పిస్తారని అన్నారు.

వివాహ వయసు 9ఏళ్లే !

- వివాదాస్పద బిల్లును తీసుకొచ్చిన ఇరాక్ ప్రభుత్వం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న హక్కుల కార్యకర్తలు

బాగ్దాద్ : బాలికల వివాహ వయసును తొమ్మిదేళ్లకు తగ్గించాలని ప్రతిపాదిస్తూ ఇరాక్ ప్రభుత్వం ఒక బిల్లును తీసుకొచ్చింది. 1959 పర్సనల్ స్టేటస్ లా ప్రకారం ప్రస్తుతం వివాహానికి చట్టబద్ధమైన వయసు 18సంవత్సరాలుగా వుంది. దీన్ని తొమ్మిదేళ్లకు తగ్గించనున్నారు. ఇదే గనక అమల్లోకి వస్తే ఇక బాల్య వివాహాలు ఎక్కువవుతాయని, మహిళల హక్కులు దెబ్బతింటాయని మహిళా హక్కుల కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇరాక్ న్యాయ శాఖ తీసుకొచ్చిన ఈ వివాదాస్పద బిల్లు పర్సనల్ స్టేటస్ లాను సవరించాలని భావిస్తోంది. ప్రతిపాదిత బిల్లుపై ఇప్పటికే సామాజిక కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. బాగ్దాద్‌లో ఆందోళనలు, ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే దేశం ముందుకు కాకుండా వెనక్కి వెళుతుందని మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ పరిశోధకులు సారా శాన్‌బార్ వ్యాఖ్యానించారు. ఈ సవరణ గనక అమలైతే కుటుంబ వ్యవహారాల్లో పురుషుల ఆధిపత్యం మరింత ఎక్కువవుతుందని ఇరాకీ వుమెన్స్ నెట్‌వర్క్ సభ్యురాలు తెలిపారు. కుటుంబ వ్యవహారాలను పరిష్కరించుకోవడానికి మతపెద్దలు కావాలా లేక పౌర న్యాయ వ్యవస్థ వుండాలా అని తేల్చుకోవడానికి పౌరులకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తోంది. ఈ బిల్లు వల్ల వారసత్వం, విడాకులు, పిల్లల కస్టడీ వంటి అంశాల్లో మహిళల హక్కులు కాలరాయడానికి దారి తీస్తుందని విమర్శకులు పేర్కొంటున్నారు.

యూట్యూబ్‌పై పెత్తనమా ?

- అది ప్రజల గొంతుక
- సెన్సార్‌షిప్ మంచిది కాదు
- స్వీయ నియంత్రణే మేలు
- ప్రసార సేవల బిల్లుపై మీడియా ప్రముఖుల ఆందోళన
- కొందరికే ముసాయిదా పంపడం ఏమిటని నిలదీత

అపర్ గుప్తా
ఇంటర్‌నెట్ ఫ్రీడం ఫౌండేషన్ కో కన్వీనర్

రితూకపూర్
డిజిపబ్ ప్రధానకార్యదర్శి,



రవీష్ కుమార్
ఎన్‌డిటివి ఇండియా మాజీ ఎడిటర్

అనంత్‌నాథ్
కార్వాన్ ఎడిటర్

న్యూఢిల్లీ : 'మీరు చెప్పేది ఇష్టం లేక ప్రభుత్వం మీ సంస్థను మూసేస్తుందేమోనని నిరంతరం భయపడుతుంటే అది భయానక వాతావరణాన్ని సృష్టించడమే అవుతుంది' అని ఎన్‌డి టీవీ మాజీ సంపాదకుడు రవిష్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రసార సేవల (నియంత్రణ) బిల్లు కారణంగా ఎదురయ్యే సవాళ్లు, ప్రభావాలపై డిజిపబ్ న్యూస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రసార బిల్లు రెండో ముసాయిదాను కొందరు ఎంపిక చేసిన మీడియా సంస్థలకు గత నెలలో విడుదల చేశారు. ధృవ్ రథి, రవిష్ కుమార్ వంటి డిజిటల్ కంటెంట్ రూపకర్తలను డిజిటల్ న్యూస్ బ్రాడ్‌కాస్టర్లుగా ఈ ముసాయిదా బిల్లు పరిగణిస్తోంది. తద్వారా వివిధ వేదికలు, మాధ్యమాలకు చెందిన డిజిటల్ రూపకర్తల కోసం నూతన నిబంధనలు, నియమాలను నిర్దేశిస్తోంది. ఈ బిల్లుతో సంబంధమున్న కీలక భాగస్వాములకు దాని ముసాయిదాను అందజేయకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పాత్రికేయుల సమావేశంలో రవిష్ కుమార్‌తో పాటు పాల్గొన్న 'క్వింట్' సహ-వ్యవస్థాపకురాలు, డిజిపబ్ ప్రధాన కార్యదర్శి రితూ కపూర్, 'ది కారవాన్' సంపాదకుడు, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అనంత్ నాథ్, ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ సహ-వ్యవస్థాపకుడు, న్యాయవాది అపర్ గుప్తా కూడా బిల్లుపై ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లుపై సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను సంప్రదించేందుకు డిజిపబ్ ప్రయత్నిస్తోందని, అయితే ఎన్ని లేఖలు రాసినా సమాధానం లేదని రితూ కపూర్ చెప్పారు.

గత కొన్ని సంవత్సరాలలో ఐటీ నిబంధనలు, డాటా రక్షణ చట్టం, టెలికం బిల్లు, నూతన ప్రెస్ చట్టం, నూతన క్రిమినల్ చట్టాలు వంటి విధానాలు, చట్టాలు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రసార బిల్లును పరిశీలించాల్సిన అవసరం ఏర్పడిందని అనంత్ నాథ్ తెలిపారు. 'ఇప్పటికే ఐదు వేర్వేరు చట్టాలు, చర్యల ద్వారా సమాచారాన్ని నియంత్రిస్తున్నారు. ఇదెలా ఉందంటే ఎవరైనా ప్రతిపక్ష పార్టీ నాయకుడిని జైలులో పెట్టారనుకోండి. సీబీఐ కేసులో ఆయనకు బెయిల్ వచ్చినా ఐటీ, ఈడీ కేసులు ఉంటాయి కదా..! అచ్చం అలాగే వుంది.' అని వ్యాఖ్యానించారు. నియంత్రణ విషయంలో తుది నిర్ణయం ప్రభుత్వానికి వదిలేయకూడదని అన్నారు. ఏదైనా నియంత్రణ అవసరమైతే అది స్వీయ నియంత్రణే అయి ఉండాలని, దానికి మించి ఇతర నియంత్రణ వ్యవస్థలు ఉండకూడదని చెప్పారు. బిల్లును ఎవరెవరికి పంపారో సాధ్యమైనంత త్వరగా బహిర్గతం చేయాలని, ముసాయిదా బిల్లును ప్రజలకు అందుబాటులో ఉంచాలని రవిష్ కుమార్ కోరారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిపిన సర్వేలు, వచ్చిన వ్యాఖ్యలు డిజిటల్ జర్నలిస్టుల సత్తా ఏపాటిదో, వారి ప్రభావం ఎంతో నిరూపించాయని రితూ కపూర్ గుర్తు చేశారు. ఎన్నికల తరుణంలోనే ముసాయిదా ను తీసుకొచ్చారన్న వాస్తవాన్ని విస్మరించకూడదని చెప్పారు. తమ ఆందోళన కేవలం బిల్లుపై మాత్రమే కాదని, దానిని తీసుకొచ్చిన తీరుపై కూడా అని తెలిపారు. 'గత కొన్ని సంవత్సరాలుగా మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్‌పై దాడులు జరుగుతున్నాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ బిల్లు సెన్సార్‌షిప్‌కు దారితీస్తుందేమోనన్నదే మా ఆందోళన' అని ఆమె అన్నారు.

గ్రామాల్లో సైతం యూట్యూబ్ ద్వారా లక్షలాది మంది క్రియేటర్లు కార్యక్రమాలు రూపొందిస్తూ డబ్బు సంపాదించుకుంటున్నారని, లఢక్ నుండి కన్యాకుమారి వరకూ ప్రతి యూట్యూబర్‌పై ఈ బిల్లు దాడి చేస్తుందని రవిష్ కుమార్ చెప్పారు. 'సమాచారాన్ని మదింపు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవడం ప్రతి యూట్యూబర్‌కు ఎలా సాధ్యం? అలాగే ఫిర్యాదుల కోసం అధికారిని ఎలా నియమించుకోగలరు? మా వంటి వ్యక్తులకు యూట్యూబే వేదిక. ప్రధాన స్రవంతి మీడియా మాకు ఉద్యోగాలు ఇవ్వలేదు. మా నోరు మూసే మార్గం కోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది. అయితే వారు తెలుసుకోవాల్సిన విషయం ఒకటుంది. యూట్యూబ్ ద్వారా మేమే దాని నోరు మూయించగలం. మీడియా వార్తలపై వారు దృష్టి కేంద్రీకరించి, పరిశీలించి ఉంటే పరిస్థితి మరింత మెరుగ్గా ఉండేది. బడా మీడియా సంస్థలు ఈ బిల్లుపై ఎందుకు నోరు మెదపడం లేదు? తమ భావ ప్రకటనా స్వేచ్ఛపై వారికి ఆందోళన లేదా?' అని ప్రశ్నించారు.

లక్షలాది మంది యువత ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన వార్తలను కోరుకుంటున్నారని, అందుకే వారు డిజిటల్ రూపకల్పన వైపు మళ్లి యూట్యూబ్ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్నారని రవిష్ కుమార్ తెలిపారు. యూట్యూబ్ నుండే వాస్తవ సమాచారాన్ని ప్రజలు కోరుకుం టున్నారని చెప్పారు. దీంతో ఇప్పుడు ప్రభుత్వం తమను నియంత్రించాలని అనుకుంటోందని, ఇబ్బందుల కారణంగా గోడీ మీడియా వెబ్‌సైట్ల నుండి వైదొలిగిన లక్షలాది మందిని తిరిగి వాటిలోకి పంపుతున్నారని అన్నారు.

ఐసిస్ ఉగ్రవాది అరెస్టు

న్యూఢిల్లీ : ఐసిస్ ఉగ్రవాది రిజ్వాన్ అలీని గురువారం రాత్రి ఢిల్లీ పోలీసులకు చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేసింది. విశ్వసనీయ సమాచారంతో ఢిల్లీలోని బయోడైవర్సిటీ పార్క్ వద్ద ఉన్న గంగా బక్షక్ష మార్గ్ సమీపంలో రాత్రి 11 గంటల సమయంలో రిజ్వాన్ అలీని అరెస్టు చేసినట్లు డిసిపి (స్పెషల్ సెల్-కౌంటర్ ఇంటెలిజెన్స్) ప్రతీక్ష్య గోదరా శుక్రవారం తెలిపారు. రిజ్వాన్ వద్ద నుంచి ఒక పిస్టల్, మూడు లైవ్ కాట్రిడ్జ్‌లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కమ్యూనిస్టు యోధునికి కన్నీటి వీడ్కోలు

- పరిశోధన నిమిత్తం బుద్ధదేవ్ భౌతికకాయం ఆస్పత్రికి అప్పగింత

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్యకు బెంగాల్ ప్రజానీకం కన్నీటి వీడ్కోలు పలికింది. కమ్యూనిస్టు యోధుని అస్తమయ వార్త తెలియడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో ప్రజానీకం కొల్‌కత్తాకు చేరుకుంది. ఒతో శుక్రవారం ఉదయం నుండే కోల్‌కత్తా వీధుల్లో జనప్రవాహం కనిపించింది. బుద్ధదేవ్ భట్టాచార్య ఫోటోలతోనూ, ఆయన రచనలు, ఉపన్యాసాల్లోని కోటేషన్లను ప్లకార్డుల్లో ప్రదర్శిస్తూ ప్రజానీకం కడసారి చూపుకోసం తరలివచ్చింది. దీంతో ఆయన భౌతిక కాయాన్ని అంతిమదర్శనం కోసం ఉంచిన ముజఫర్ అహ్మద్ భవన్ (సిపిఎం రాష్ట్ర కార్యాలయం) రోడ్డు కిక్కిరిసి పోయింది. అశ్రునయనాల మధ్య బుద్ధదేవ్ చివరి కోరిక మేరకు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ వైద్యశాలకు ఆయన భౌతిక కాయాన్ని అందచేశారు.

గురువారం దక్షిణ కోల్‌కతాలోని పామ్ అవెన్యూలో ఆయన ఉండే రెండు గదుల నివాసం నుంచి ఆయన భౌతిక కాయాన్ని మార్చురీ (పీస్ వరల్డ్)కు తీసుకు వెళ్లిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఉదయం అక్కడ నుండి పార్టీ కార్యాలయానికి తీసుకువచ్చారు. అప్పటికే ప్రజానీకంతో ఆ ప్రాంతం నిండిపోయింది. పార్టీ కార్యాలయంలో ఎర్ర జెండాతో కప్పివున్న బుద్ధదేవ్ భౌతికకాయాన్నిసిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్, ప్రకాష్ కరత్, బృందాకరత్, ఎంఎ బేబీ, నీలోత్పల్ బసు, రామచంద్రడోమ్, రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీమ్,

బుద్ధదేవ్ భౌతికకాయంపై అరుణపతాకాన్ని కప్పుతున్న దృశ్యం

బుద్ధదేవ్ అంతిమయాత్రకు హాజరైన సిపిఎం అగ్రనాయకులు, కార్యకర్తలు, అశేష ప్రజానీకం

సీనియర్ నాయకులు హన్నన్‌మొల్లా తదితరులు నివాళులర్పించారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంతిమయాత్ర ప్రారభమైంది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సహా సహా అశేష జన వాహిని అంతిమయాత్రతో కదిలింది. భట్టాచార్య భార్య మీరా కన్నీళ్లతో పార్టీ నాయకులు, వందలాది మంది అభిమానులతో పాటు రాజకీయ శ్రేణులు, సాధారణ ప్రజలతో పాటు పార్థివ దేహాన్ని తీసుకువేళ్లే వాహనం వెంట నడిచారు. అంతిమయాత్రకు ముందు భాగాన వందలాది మంది విద్యార్థులు రెడ్‌సెల్యూట్ నినాదాలతో కదిలారు. 'పోరాటానికి సిద్ధకండి' అంటూ 2016 ఎన్నికల సందర్భంగా బుద్ధదేవ్ ఇచ్చిన నినాదాన్ని అంతిమయాత్ర ముందు భాగాన పెద్ద బ్యానర్‌పై ప్రదర్శించారు. రోడ్డుకిరువైపున వేలాది మంది ప్రజలు కన్నీళ్లతో అంతిమ నివాళులర్పించారు. అంతిమయాత్ర సాగిన మార్గమంతా ప్రజానీకంతో కిక్కిరిసి పోవడంతో దినేష్ మజుందార్ భవన్ (డివైఎఫ్ఐ కార్యాలయం)తో పాటు అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వేదికలపైకి భౌతికకాయాన్ని తీసుకురాలేకపోయారు. దీంతో ఆ ప్రాంతాల్లోని ప్రజానీకం అంతిమయాత్రకు తీసుకువెడుతున్న వాహనం వద్దకే చేరి నివాళులర్పించారు. చనిపోయిన తర్వాత కూడా తన కండ్లు వేరొకరికి ఉపయోగపడాలనే తపనతో నేత్రదానంతోపాటు తన శరీరాన్ని దానం చేయాలని బుద్ధదేవ్ జీవించివున్న సమయంలో నిర్ణయించున్నారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని ఆస్పత్రికి అప్పగించారు. పూలమాలలు, ఎర్ర గులాబీలతో అనేక మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఆయన భౌతికకాయాన్ని కడసారి చూసేందుకు రహదారుల నిండా జనం బారులు తీరారు.

గన్‌సెల్యూట్‌ను తిరస్కరించిన బుద్ధదేవ్ కుటుంబం

బుద్ధదేవ్ భట్టాచార్య భౌతికకాయానికి గన్ సెల్యూట్ చేసేవిధంగా ఏర్పాట్లు చేయాలన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రతిపాదనను ఆయన కుటుంబ సభ్యులు తిరస్కరించారు. బుద్ధదేవ్ భట్టాచార్య ఎన్నడూ ఆడంబరాలను కోరుకోలేదని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ బుద్ధదేవ్ చివరి శ్వాస విడిచే వరకూ అత్యంత సాధారణ జీవితాన్నే కోరుకున్నారని, రెండు గదుల ఫ్లాట్‌లోనే నివసించారని చెప్పారు.

పంచాయతీలకు పంద్రాగస్టు నిధుల పెంపు

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల నిర్వహణకు గ్రామ పంచాయతీలకిచ్చే నిధులను 2011 జనాభా లెక్కల ప్రకారం 5వేలు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, అంతకంటే జనాభా అత్యధికంగా ఉండే పంచాయతీలకు రూ.25 వేలు అందించనున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు వేడుకల నిర్వహణ కోసం మైనర్‌పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని పెంచుతున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఇదే విధంగా రిపబ్లిక్ వేడుకల నిర్వహణ కోసం కూడా ఇదే విధంగా నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు డిప్యూటీ సిఎంను కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సిఎం తెలిపారు. స్వల్ప మొత్తాలతో వేడుకలను నిర్వహించడం పంచాయతీలకు భారంగా మారిందని వారు పవనకల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ వేడుకలైన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవాల విశిష్టత ఉట్టి పడేలా కార్యక్రమాల నిర్వహణ ఉండాల న్నారు. ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు15 విశిష్టత, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాసరచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు నిర్వహించాలన్నారు. పంచాయతీ పరిధిలోని స్వాతంత్ర్య సమర యోధులు, రక్షణ రంగం నుంచి వచ్చిన వారిని ,పారిశుద్ధ్య కార్మికులను సత్కరించాలని డిప్యూటీ సిఎం సర్పంచ్‌లకు సూచించారు. పారిశుద్ధ్యంపై గాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలని ఆయన కోరారు.

ధాన్యం డబ్బుల కోసం రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - నరసాపురం (పశ్చిమగోదావరి)

రైతులకు ధాన్యం డబ్బులు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి కౌలు రైతు, రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం 216 జాతీయ రహదారిపై కౌలురైతులు రాస్తారోకో చేపట్టారు. దీంతో అరగంట సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో సంఘటనా స్థలానికి నరసాపురం డిఎస్‌పి జి.శ్రీనివాస్, సిఐ, నరసాపురం, పాలకొల్లు రూరల్ ఎస్‌ఐలు రాస్తారోకోను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు, రైతులు పోలీసు అధికారులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు వచ్చి డబ్బులు ఎప్పుడు వేస్తారో సరైన సమాధానం చెబితే గానీ ఆందోళన విరమించబోమన్నారు. ఆందోళన వద్దకు చేరుకున్న ఆర్‌డిఓ అచ్యుత్ అంబరీష్ చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులు శాంతించకపోవడంతో ఆర్‌డిఓ పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శివరాంప్రసాద్‌తో మాట్లాడారు. దీనిపై శివరాంప్రసాద్ రైతులతో మాట్లాడారు. సోమవారం సాయంత్రానికి కచ్చితంగా ధాన్యం సొమ్ము చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలి

- విద్యాశాఖమంత్రి నారా లోకేష్
- 'సాల్ట్' ప్రాజెక్టుపై సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచాలని విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచబ్యాంకు సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్) ప్రాజెక్టుపై ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు-నేడు, సాల్ట్ వంటి పథకాలపై గత ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసిన్నట్లు కాగితాల్లో చూపుతోందని విమర్శించారు. ఇదే నిజమైతే గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షల మంది విద్యార్థులు ఎందుకు తగ్గారని ప్రశ్నించారు. ఈ అంశంపై లోతైన విశ్లేషణ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన విద్య అందించి మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్‌నెట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల స్థాయిలో

ఉండవల్లిలోని తన నివాసంలో 'సాల్ట్' ప్రాజెక్ట్ పై సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

ఎసెస్‌మెంట్ మరింత శాస్త్రీయంగా ఉండేవిధంగా డిజైన్‌లో మార్పులు చేయాలని సూచించారు. డిజిటలైజ్డ్ ఎసెస్‌మెంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వ హించి ఆన్‌లైన్‌కు అనుసంధానిచడంపై దృష్టిసారించాలని ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ సంస్థను ఆదేశించారు. టీచింగ్ టూల్స్ అబ్జర్వేషన్, ఆబ్జెక్టివ్ ఓరియంటెడ్ బోధనాపద్ధతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని లీడర్‌షిప్ ప్రతినిధులకు సూచించారు. వివిధ ఏజెన్సీలు నిర్వహిస్తున్న ఎసెస్‌మెంట్, శిక్షణా కార్యక్రమాలు అర్థవంతంగా, ఫలితాల మెరుగుదలకు దోహదపడేలా ఉండాలని తెలిపారు. ఇంటర్మీడియట్ లో మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయడానికి అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాప్రతినిధులంతా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం(పిటిఎం) సమావేశాలకు హాజరై తల్లిదండ్రుల మనోగతాన్ని తెలుసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల మెరుగైన పనితీరు కోసం తల్లులను భాగస్వాములను చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోనశశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా, సమగ్రశిక్షా డైరెక్టర్ బి శ్రీనివాసరావు, పిడబ్ల్యూసి ప్రతినిధులు సుచీంద్రకుమార్, సోనాల్ శివగుండే తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన

- చంద్రబాబు, లోకేష్‌లను ముద్దాయిలుగా చేర్చాలి : జగన్
- హత్యకు గురైన కార్యకర్త కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్ /మహానంది

రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోందని, శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. వైసిపి నాయకులను, కార్యకర్తలను మట్టు పెట్టేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పెద్ద సుబ్బరాయుడు హత్యే దీనికి నిదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై చంద్రబాబును, లోకేష్‌ను ముద్దాయిలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల నంద్యాల జిల్లా మహానంది మండలం సీతారామపురంలో వైసిపి కార్యకర్త పెద్ద సుబ్బరాయుడు హత్యకు గురవ్వడంతో ఆయన భార్య సుబ్బమ్మను, కుటుంబ సభ్యులను జగన్ శుక్రవారం పరామర్శించారు. హతుని కుటుంబీకులతో దాదాపు 45 నిమిషాలు మాట్లాడారు. జరిగిన ఘటన గురించి వారినడిగి తెలుసుకున్నారు. హతుని కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడు తూ వైసిపి తరఫున గత ఎన్నికల్లో

పెద్ద సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్

ఏజెంటుగా కూర్చున్న పెద్ద సుబ్బారాయుడును ఇంటికెళ్లి మరీ టిడిపి నాయకుడు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి తన రాజకీయ ఆధిపత్యం కోసం పోలీసులు ఎదుటే హత్య చేశాడని ఆరోపించారు. అడ్డుకోబోయిన పెద్ద సుబ్బారాయుడు భార్యపైనా దాడి చేశారన్నారు. కత్తులు, తుపాకులతో గ్రామంలో 40 మంది భయానక వాతావరణాన్ని సృష్టించారని అన్నారు. పోలీసులు ఈ హత్యను అడ్డుకోకపోగా, హంతకులు పారిపోవడానికి సహకరించారని విమర్శించారు హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ను ప్రభుత్వం మరిచిందని, హత్యా రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. వైసిపి వారిని అడ్డు తొలగించుకోండని, చంపేయండని అధికార పార్టీ ఎమ్మెల్యేలు మీటింగ్‌లు పెట్టి మరీ చెప్తున్నారంటే రాష్టంలో పాలన ఏ రకంగా ఉందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. జగన్ వెంట ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పాచక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్‌రెడ్డి, ఎస్‌వి మోహన్‌రెడ్డి, భూమా కిషోర్‌రెడ్డి ఉన్నారు.

వక్ఫ్ బిల్లుపై 31 మందితో జెపిసి

- ముగిసిన పార్లమెంట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు శుక్రవారం ముగిశాయి. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 12 వరకూ జరగాల్సి ఉండగా, మూడు రోజుల ముందుగానే ముగియడం గమనార్హం. లోక్‌సభలో 115 గంటలు, రాజ్యసభలో 90.35 గంటలు చర్చలు జరిగాయి. అంతకముందు వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రతిపక్షాల డిమాండ్ మేరకు కేంద్రప్రభుత్వం 31 మంది సభ్యులతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేసింది. వారిలో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపిలు ఉంటారని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రకటించారు. జెపిసి సభ్యులుగా బిజెపి ఎంపిలు జగదాంబికా పాల్, నిషికాంత్ దూబే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డికె అరుణ, కాంగ్రెస్ ఎంపిలు గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మొహమ్మద్ జావేద్, ఎస్‌పి ఎంపి మౌలానా మొహిబుల్లా నాద్వి, టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె ఎంపి ఎ రాజా, టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, జెడియు ఎంపి దిలేశ్వర్ కమైత్, శివసేన (థాకరే) ఎంపి అరవింద్ సావంత్, ఎన్‌సిపి (శరద్ పవార్) ఎంపి సురేష్ గోపీనాథ్, శివసేన (షిండే) ఎంపి నరేష్ గణపత్, ఎల్‌జెపి ఎంపి అరుణ్ భారతి, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసి పేర్లను ప్రతిపాదించారు. జెపిసి కోసం పది మంది సభ్యుల పేర్లను సిఫార్సు చేయాలని రాజ్యసభను కోరారు. కేంద్రం ప్రతిపాదనను లోక్‌సభ ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మొదటి వారం చివరి రోజున కమిటీ రిపోర్టును సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కులను కాపాడండి

- ఎంపిలు, పార్టీలకు జర్నలిస్టు సంఘాల పిలుపు
- 13 డిమాండ్లతో చార్టర్ విడుదల

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ - న్యూఢిల్లీ : పెరుగుతున్న ముప్పుల నుంచి పత్రికా స్వేచ్ఛను, జర్నలిస్టు హక్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సభ్యులు, రాజకీయ పార్టీలకు నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఎజె), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డియుజె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్), దేశవ్యాప్తంగా ఉన్న అనుబంధ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు 13 డిమాండ్లతో చార్టర్‌ను విడుదల చేశాయి. 18వ లోక్‌సభ ఏర్పడిన తరువాత తొలి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ డిమాండ్లను విడుదల చేశాయి. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశ ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇచ్చారని, అయినప్పటికీ మీడియాపై దాడులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని సంఘాలు పేర్కొన్నాయి. ప్రతి ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ మీడియా, జర్నలిజం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని, దురదృష్టవశాత్తూ గత పదేళ్లుగా దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాయి. దేశంలో పత్రికా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, జర్నలిస్టు హక్కులను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తాలని ఎంపిలను, రాజకీయ పార్టీలను జర్నలిస్టు సంఘాలు అభ్యర్థించాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, చిన్న, స్వతంత్ర వార్తా ప్రసారకర్తలను నియంత్రించడానికి ఉద్దేశించిన బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (రెగ్యులేషన్) బిల్లు 2023 యొక్క తాజా ముసాయిదాలోని వివాదాస్పద, రహస్య నిబంధనలపై చర్చలు నిర్వహించాలని జర్నలిస్టుల యూనియన్‌లు ఎంపిలు, పార్టీలకు పిలుపునిచ్చాయి. జర్నలిస్టులపై దుర్వినియోగం అవుతున్న దేశద్రోహం, పరువు నష్టం, ఉపా వంటి అన్ని చట్టాలపై సమీక్షించి, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. అక్రిడేషన్ ఉన్న మీడియా వ్యక్తులకు విరివిగా ప్రవేశం కల్పించాలని కోరాయి. మొదటి, రెండో ప్రెస్ కమిషన్ల తరహాలో స్వతంత్ర మీడియా కౌన్సిల్‌ను, మీడియా కమిషన్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొన్నేళ్ల నుంచి వేతనాలు పెరగక సమస్యలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు ఉపశమనం కలిగించే విధంగా తాజా వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని, గౌరవప్రదమైన పెన్షను, రిస్క్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను కూడా కల్పించాలని కోరాయి. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపర్చిన అన్ని భాషలను ప్రోత్సహించేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని డిమాండ్ చేశాయి. ఏకపక్ష అరెస్టులు, విచారణ నుంచి రక్షించడానికి జర్నలిస్టులకు ఒక ప్రత్యేక చట్టాన్ని డిమాండ్ చేశాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, స్ట్రింగర్లు, కన్సల్టెంట్ల సంక్షేమం, సామాజిక భద్రతకు సరైన చట్టపరమైన నిబంధనలు రూపొందించాలని సంఘాలు కోరాయి.

విరాళం అందించిన బాలికకు ఆశీస్సులు అందిస్తున్న కేరళ సిఎం విజయన్

వయనాడ్ నిధుల సేకరణకు మూడు గంటల పాటు భరతనాట్యం

- 13 ఏళ్ల తమిళ బాలికకు కేరళ సిఎం విజయన్ ఆశీస్సులు
- రూ.15 వేలు సిఎం సహాయనిధికి విరాళం

తిరువనంతపురం : కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటంతో వేలాది మంది ప్రజలు నష్టపోయారు. ప్రకృతి ప్రకోపానికి ధన, ప్రాణ నష్టాన్ని ఎదుర్కొన్నారు. మరెందరో నిరాశ్రయులయ్యారు. బాధితులను ఆదుకోవటం కోసం ప్రతి ఒక్కరూ చేయి-చేయి కలిపి, నిధులు సేకరిస్తున్నారు. తమిళనాడుకు చెందిన 13 ఏళ్ల బాలిక హరిణిశ్రీ వినూత్నంగా చేసిన కృషిని కేరళ ప్రభుత్వం ఎక్స్ వేదికగా ప్రశంసించింది. "తమిళనాడు బాలిక హరిణిశ్రీ.. నిధులను సేకరించేందుకు వరుసగా 3 గంటల పాటు భరతనాట్యం ప్రదర్శించింది. ఆమె తన పొదుపుతో సహా రూ.15,000 సిఎండిఆర్ఎఫ్‌కు విరాళంగా ఇచ్చింది" అని వివరించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బాలికను కలుసుకుని ఆశీస్సులు అందజేశారు.

ఆర్మీ ఆపరేషన్ పూర్తి

కేరళలోని వాయనాడ్‌లోని చూరల్‌మల, ముండక్కైలో గతనెల 30న భారీ కొండచరియలు విరిగిపడి 300 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆర్మీ సిబ్బంది, ఎస్ఓజీ అధికారులు, అటవీ అధికారులతో కూడిన ప్రత్యేక బృందం అడవిలోని సూజిప్పారాలోని సన్‌రైజ్ వ్యాలీలో సోదాలు నిర్వహిస్తున్నది. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో రెస్క్యూ, సెర్చ్ ఆపరేషన్‌లో భాగమైన భారత ఆర్మీ సిబ్బందికి వయనాడ్ జిల్లా యంత్రాంగం వీడ్కోలు నిర్వహించింది. భారత సైన్యం.. పది రోజుల పాటు రెస్క్యూ ఆపరేషన్‌ను పూర్తి చేసింది. భారత సైన్యం వెళ్లటానికి సిద్ధమవుతున్న తరుణంలో.. రెస్క్యూ ఆపరేషన్‌ను ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ఫైర్ ఫోర్స్, కేరళ పోలీసుల బలగాలకు అప్పగిస్తారు. తిరువనంతపురం, కోజికోడ్, కన్నూర్, బెంగళూరు నుంచి 500 మంది సభ్యులతో కూడిన ఇండియన్ ఆర్మీ బెటాలియన్ తిరిగి వెళ్లటానికి సిద్ధంగా ఉంది.

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

- మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ప్రజాశక్తి-కొత్తచెరువు

గత పదేళ్లుగా దేశంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, ప్రయివేటును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేలా కుట్ర చేస్తోందని, ఇలాంటి వాటిని నిరసిస్తూ ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు విద్యార్థులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవ్వాలని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రయివేటీకరణ చేయడానికి అడుగడుగునా కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యను ప్రతిష్ట పరచడంలో పూర్తిగా విఫలం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో విద్యారంగంపై పూర్తిగా నిర్లక్ష్యం కొనసాగిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. కాగా కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతున్నా విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన, అమ్మఒడి పథకాలు నేటికీ అందలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం వాటిని అందించాలన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యను కాషాయీకరణ చేస్తూ విద్యార్థులను మతోన్మాద శక్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. శాస్త్రీయ విద్యా విధానం వైపు విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో సంక్షేమ హాస్టళ్లను నిర్మించాలని, నియోజకవర్గ కేంద్రాల్లో ఐటిఐ, డిగ్రీ కళాశాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు.

తగ్గుతున్న గోదావరి నీటిమట్టం

- 7,56,949 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి - పోలవరం

కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ రాష్ట్రాల నుంచి గోదావరిలో కలుస్తున్న ఉప నదులు, కొండ వాగుల నీటితో గోదావరి నీటిమట్టం గత రెండు రోజులుగా క్రమక్రమంగా పెరిగింది. భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గడంతో గోదావరిలో నీటిమట్టం క్రమక్రమంగా తగ్గుతూ వస్తుంది. శుక్రవారం నాటికి గోదావరి నీటిమట్టం స్వల్పంగా తగ్గడంతో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 7,56,949 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు అధికారులు దిగువకు విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 31.500 మీటర్లు, స్పిల్ వే దిగువున 22.860 మీటర్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.90 అడుగులకు చేరుకుంది.

ప్రొద్దుటూరు-బెంగళూరుకు కొత్త రైలును ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రొద్దుటూరు నుంచి బెంగళూరుకు కొత్త రైలు ఏర్పాటు చేయాలని కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి ఢిల్లీలో శుక్రవారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి కోరారు. రాయలసీమలోని అన్ని జిల్లాలకు వై.ఎస్.ఆర్ జిల్లా కేంద్రబిందువు వంటిదని, కానీ దురదష్టవశాత్తు ప్రస్తుతం కడప జిల్లా నుంచి బెంగళూరుకు ఇప్పటివరకు ఎలాంటి రైల్వే సర్వీసులు లేవని , దీనివల్ల ఐటి ఉద్యోగులు, అనారోగ్య సమస్యలతోను, ఇతర పనుల తో కడప జిల్లా నుంచి బెంగళూరు వెళ్లే ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలియజేశారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న కడప -బెంగళూరు రైల్వే లైన్ ఇప్పటివరకు 260 కిలోమీటర్స్‌కు గాను 28 కిలోమీటర్ల పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. ప్రొద్దటూరు నుంచి బెంగళూరుకు వయా ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం తాడిపత్రి, గుత్తి జంక్షన్ మార్గం ద్వారా కొత్త రైల్వే సర్వీస్‌ను తక్షణం ప్రారంభించాలని కోరారు. లేదా ప్రస్తుతం నంద్యాల జంక్షన్ నుంచి మూడు రైళ్లు బెంగళూరుకు వెళ్తున్నాయి. వాటిలో ట్రైన్ నంబరు 17211 ను నంద్యాల జంక్షన్ నుంచి బనగానపల్లె, కోయిలకుంట్ల , జమ్మల మడుగు, ప్రొద్దటూరు, ఎర్రగుంట్ల, , ముద్దనూరు, కొండాపురం, తాడిపత్రి, గుత్తి జంక్షన్ ద్వారా మళ్లించి బెంగళూరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

kotak Kotak Mahindra Bank

ఆస్తి ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయం

నమోదిత కార్యాలయం : 27బికెసి, సి-27, జి-బ్లాక్ బంద్ర కుర్ల కాంప్లెక్స్ బంద్ర (ఈస్ట్) ముంబయి-400051
శాఖా కార్యాలయం : 185, 2వ అంతస్తు, మౌంట్ రోడ్డు, అన్నా సలై, చెన్నై- 600 006 (ల్యాండ్ మార్క్: ఎమ్‌జి కార్ షోరూము పైన మరియు తౌజండ్ లైట్స్ మెట్రో రైల్వే స్టేషన్‌కు తర్వాత)

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనతో చదువుతూ రూల్ 8(5) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ అనుకూలంగా రుణాన్ని అప్పగించిన తర్వాత "పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" (ఇకపై "పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్" గా సూచిస్తారు) పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్" గా సూచించబడుతుంది) యొక్క అధీకృత అధికారి క్రింద వివరించిన స్థిరాస్తి (ఇకపై సెక్యూర్డ్ అసెట్ గా పిలువబడుతుంది) స్వాధీనం చేసుకోవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖా పెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన/దిగువ వివరించిన స్థిరాస్తిని బ్యాంక్ ద్వారా 12.12.2019న "ఎక్కడ ఉంది అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమైన ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. **లోన్ ఎకౌంట్ నం.: NHL/VJWD/0217/358022** క్రింద **1. మెసెర్స్.అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రెసిడెంట్ శ్రీ.అనిల్ కుమార్, శ్రీ.ఎ.పురుషోత్తమ నాయుడు, శ్రీ.కె.దామోదర్ నాయుడు, శ్రీ.కాకర్ల అనిల్ కుమార్, శ్రీమతి. కె.శారద, శ్రీమతి. కాకర్ల రోజ మరియు శ్రీమతి. మొవ్వ రజని** నుండి బ్యాంకుకు రావల్సిన రికవరీ కొరకు ఉన్న **రూ.9,43,61,595/- (తొమ్మిది కోట్ల నలభై మూడు లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)** 08.08.2024 నాటికి బకాయితో పాటు రియలైజేషన్ వరకు తదుపరి వర్తించే వడ్డీ. వివరాలు క్రింది విధంగా

ప్రత్యేకం	వివరాలు
వేలం తేది	04.09.2024
వేలం సమయం	మ.12.00 గం. నుండి 1.00 గం. 5 నిమిషముల అపరిమిత పొడిగింపుతో
రిజర్వు ధర	రూ. 3,50,00,000/- (మూడు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (ఇఎమ్‌డి)	రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయులు మాత్రమే)

ఇఎమ్‌డితో కెవైసి సమర్పించడానికి చివరి తేదీ : 03.09.2024, సా.5.00 గం. వరకు (ఐఎస్‌టి)

సెక్యూర్డ్ అసెట్ వివరణ : ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ స్థలం మొత్తం కొలత 822.22 చ.గ.లు. (687-458 చ.మీ.లు. క్రింద వివరించిన స్థలం పార్శిల్స్ కలిగి ఉన్నాయి : **స్థలం పార్శిల్ నం.-1** కృష్ణాజిల్లా, విజయవాడ పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం డిఓ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.258/3 సైట్ విస్తీర్ణం 411-11 చ.గ.లు. (343-72 చ.మీ.లు. హద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ముప్పవరపు సీతారామయ్య ద్వారా విక్రయించబడిన ఆస్తి, ఉత్తరం : ముప్పవరపు సీతారామయ్య ద్వారా అమ్మబడిన ఆస్తి, దక్షిణం : పొన్నం లక్ష్మీ నారాయణ ఆస్తి. **స్థలం పార్శిల్ నం.-2 :** కృష్ణాజిల్లా, విజయవాడ పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం డిఓ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.258/3 సైట్ విస్తీర్ణం 411-11 చ.గ.లు. (343-72 చ.మీ.లు. హద్దులు : తూర్పు : 40 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ముప్పవరపు సీతారామయ్య ద్వారా ఇతరులకు అమ్మబడిన ఆస్తి, ఉత్తరం : పొన్నం మణిప్రభ ద్వారా అమ్మబడిన ఆస్తి, దక్షిణం : దొప్పలపుడి మౌనిక ఆస్తి. ప్రస్తుత మున్సిపల్ చిరునామా : డో.నం.8-167/1 వద్ద, శ్రీ లక్ష్మి ఎన్‌క్లేవ్ వద్ద, కానూరు గ్రామ పంచాయతీ, పెనమలూరు మండలం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

తెలిసిన భారాలు	లేవు

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు గమనించవలసింది ఏమనగా ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటర్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం ద్వారా సెక్యూరిటీ వడ్డీని అమలు చేయవచ్చు. విక్రయం క్రింద ఉన్న ఆస్తులకు సంబంధించి ఏవైనా స్పష్టీకరణ/రిక్వైర్‌మెంట్ ఉంటే శ్రీ.విశాల్ ఆదిశేషన్ (+91 9941016600) మరియు శ్రీ.రాజేంద్ర దహియ (+91 8448264515) ను బిడ్డరు సంప్రదించవచ్చును. స్పష్టీకరణల కొరకు బ్యాంక్ ఐవిఆర్ నం.(+91-9152219751) ను కూడా బిడ్డరు సంప్రదించవచ్చు. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అందించిన లింక్ **https://www.kotak.com/en/bank-auctions.html** బ్యాంక్ వెబ్‌సైట్ అనగా.. **www.kotak.com** మరియు/లేదా **http://bankauctions.in/** వద్ద చూడవచ్చు.

ప్రదేశం : విజయవాడ (ఆంధ్రప్రదేశ్)
తేది: 10.08.2024

అధీకృత అధికారి
కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ శాఖ

केनरा बैंक Canara Bank (A Government of India Undertaking) सिंडिकेट Syndicate

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ శాఖ: గ్రౌండ్ ఫ్లోర్, రైల్ నిలయం ప్రక్కన, సర్కిల్ ఆఫీస్ భవనం, సికింద్రాబాద్-500 026.ఫోన్ : 040-27725259

విక్రయ నోటీసు

రిఫ్ : **7700-BR/2752-211/DNR/2024-25** తేది : 08.08.2024

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులు జెఎస్ఎన్ కాలనీ శాఖ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేయడమైనది. తదనంతరం కెనరా బ్యాంక్ యొక్క ఎఆర్ఎమ్ శాఖకు బదిలీ చేయబడింది. "ఏది ఎక్కడ ఉన్నదో " "అది అక్కడ అలాగే " మరియు "ఏమైనా ఉన్నది" ప్రాతిపదికన 11/09/2024న విక్రయించబడును. **మెసెర్స్.జె వి అబాకస్ నెట్ కామ్ ప్రైవేట్ లిమిటెడ్, దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ.గంగుల జయ ప్రకాష్, తండ్రి. లేట్ జి.నరసింహారావు ప్రాతినిధ్యం, మరియు డైరెక్టర్లు 1. శ్రీ ఎమ్‌వివి సత్యనారాయణ, తండ్రి. ఎమ్.వెంకటేశ్వరరావు, 2. శ్రీ. కె.వీర సత్యనారాయణ, తండ్రి. కె.కృష్ణారావు మరియు హామీదారులు 1. శ్రీమతి. జి.హైమావతి, భర్త. నరసింహారావు నుండి కెనరా బ్యాంక్‌కు రావల్సిన** బకాయి రికవరీ కొరకు ఉన్న **రూ.6,51,16,278.56/- (30.06.2024 నాటికి కాంట్రాక్టువల్ బకాయిలు)** ప్లస్ వర్తించని వడ్డీ.

రిజర్వు ధర : రూ.17,65,000/- మరియు ధరావత్తు : రూ.1,76,500/-.
ధరావత్తు 09.09.2024న సా.5.00 గం. లేదా అంతకు ముందు డిపాజిట్ చేయవలెను.

స్థిరాస్తుల పూర్తి వివరణ మరియు వివరాలు :లాట్ నం.1 : ఎ.పి.-520001, విజయవాడ, వించిపేట, మహాలక్ష్మి గుడి వీధి వద్ద శ్రీమతి. గంగుల హైమావతి పేరు మీద ఉన్న గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నంబరు 13732/2006 ఇంటి ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ ఇంటి నం.8-9-34 కొలత 44 చ.గ.లు. మరియు హద్దులు : ఉత్తరం : ఎమ్.శ్రీరామమూర్తి ఆస్తి, దక్షిణం : ఎ.సత్యనారాయణ ఆస్తి, తూర్పు : ఓ. గోపాలం కాంపౌండ్, పడమర : మున్సిపల్ రోడ్డు.

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎటువంటి తెలియని భారాలు లేవు. ఏది ఏమైనప్పటికీ బిడ్డర్లు బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తిపై ప్రభావం చూపే భారాలు మరియు ఆస్తుల శీర్షిక గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు తెలియజేయవలసి ఉంటుంది మరియు ఇ-వేలంలో పాల్గొనవలసి ఉంటుంది. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి కెనరా బ్యాంక్ లో కేటాయించిన "ఇ-వేలం" అందించిన లింక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లేదా అధీకృత అధికారి, ఎఆర్ఎమ్ శాఖ, కెనరా బ్యాంక్, ఫోన్ నం.: 040-27725259/ 27725260 ఏవైనా పని దినములలో కార్యాలయ సమయంలో సంప్రదించగలరు.

తేది: 08-08-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

తహశీల్దార్ల నియామకాలకు ఉత్తర్వులు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో 21 మంది తహశీల్దార్‌లను నియమిస్తూ కలెక్టర్ షాన్ మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయ మెజిస్ట్రీరియ ల్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా ఎ.విశ్వనాథ శాస్త్రి, ల్యాండ్ రిఫార్మ్స్ ఆర్డరైజ్డ్ ఆఫీసర్ స్పెషల్ తహశీల్దార్‌గా కె.రఘురామయ్య, కాకినాడ ఆర్‌డిఒ కార్యాలయ ఎఒగా పి.త్రినాథరావు, కాకినాడ ఆర్‌డిఒ కార్యా లయం కెఆర్‌ఆర్‌సి తహశీల్దారుగా వి.అమ్మాజీ, తొండంగి తహశీల్దార్‌గా విఎస్‌వివికెవిఆర్ .మొరార్జీ, కోటనందూరుకి టి.సుభాష్, తునికి జివిఎస్.ప్రసాద్, జగ్గంపేటకి జెవిఆర్.రమేష్, కిర్లంపూడికి జె.చిరంజీవి, ప్రత్తిపాడుకు ఎం.సూర్యప్రభ, ఏలేశ్వరంకి ఆర్‌వి.వెంకటేశ్వర రావు, రౌతులపూడికి కెవి,మాధవరావు, శంఖ వరంకు ఎస్ పోతురాజు, పెద్దాపురంకి సిహెచ్. వెంకటలక్ష్మి, సామర్లకోటకి కె.చంద్రశేఖర రెడ్డి, పిఠాపురంకి ఎస్‌ఎల్‌ఎన్.కుమారి, యు.కొత్త పల్లికి జి.చిన్నారావు, గొల్లప్రోలుకి కెవివి. సత్యనారాయణ, కాకినాడ అర్బన్‌కి వి.జితేంద్ర, కరపకి పివివి.గోపాలకృష్ణ, కాజులూరుకి ఎల్.శివకుమార్‌లను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

బకాయిల కోసం ఎదురుచూపు

- 10 వారాలుగా పనిచేసినా అందని వేతనం
- ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు

వామపక్షాల పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టింది. అప్పటినుండి పేదల కుటుంబాల్లో ఈ చట్టం వెలుగు నింపింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోంది. కూలీల వేతనాలు అందించడం లేదు. పని చేసిన వారికి 10 వారాలైనా కూలి అందక వారు ఆర్థికఇబ్బందులుపడుతున్నారు.

ప్రజాశక్తి-ఆత్రేయపురం (కోనసీమ జిల్లా)

కోనసీమ జిల్లాలోని 22 మండలాల్లో 2లక్షల23వేల జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఆర్థిక సంవత్సరంలో 1 లక్షా 51 వేల కుటుంబాలు ఉపాధి హామీ పనులు చేశారు. ఒక్కొక్క వేతనదారునికి సగటున రోజుకు రూ.291.54 వేతనం చెల్లించనున్నారు. పనిచేసిన వేతనదారులకు రూ.127 కోట్ల వేతనాలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.49 కోట్లు వేతన దరుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు డబ్బు లు జమయ్యాయి. ఇంకా రూ.78 కోట్లు బకాయిలు పెండింగ్లో ఉన్నాయి.

మండలంలో 8,300 జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం 6 వేల కుటుంబాలు పనులు చేస్తున్నారు. సగటున ఒక్కొక్క కుటుంబానికి 41 రోజులు కల్పించారు. వీరికి ఒక్క రోజుకు రూ.298 వేతనం అందేలా అధికారులు మస్తర్లు వేశారు. మే నెల రెండో వారం నుంచి జులై నెలాఖరు వరకు 10 వారాలపాటు పనులు చేసిన నేటికీ వేతన దారుల వ్యక్తిగత అకౌంట్లోకి ఒక రూపాయి కూడా జమ కాకపోవడంతో వారు కార్యాలయాల, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కొక్కరికీ సగటున రూ.16 వేల నుంచి రూ.19 వేల వరకు వేతనం రావాల్సి ఉంది. నేటికీ బ్యాంక్ ఖాతా కూడా డబ్బులు జమ కాక బయట అప్పు దొరక తినడానికి తిండి లేక పస్తులు ఉంటున్నామంటూ ఉపాధి వేతనదారులు ఆవేదన చెందుతున్నారు.

మండలంలో 17 గ్రామాలో వేతనదారులు వేసవి సీజన్లో జూలై నెల చివరి వరకు ఒక లక్షా 88 వేల 763 మంది పనులు చేశారు. వీరికి రావాల్సిన బకాయి రూ.1 కోటి 96 లక్షలు వేతన దారుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు డబ్బులు జమ కావలసి ఉంది. వేతన దారులు ఉపాధి కార్యాలయానికి వెళ్లి అడుగుతుంటే డబ్బులు మీ వ్యక్తిగత ఖాతాకు జమవుతాయి. బ్యాంకు వెళ్లి చూసుకోండి అని చెబు తున్నారు. బ్యాంకు కు వెళితే డబ్బులు రాలేదు అని చెప్పడంతో వెను తిరుగుతున్నారు.

తమ్మిలేరుకు తగ్గిన వరద

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరులో తమ్మిలేరు వరద ఉధృతి తగ్గింది. దీంతో ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణ, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి మున్సిపల్ అధికారులు, ఎంహెచ్ఒ డాక్టర్ మాలతి ఆధ్వర్యాన తంగళ్ళమూడి ప్రాంతంలోని ఆరు డివిజన్ల పరిధిలో శానిటేషన్ పనులు ప్రారంభమయ్యాయి. వరద ఉధృతి తగ్గడంతో తంగెళ్లమూడి వంతెన సమీపంలోని అన్నా క్యాంటీన్ పక్కన ఏటుగట్టున నివాసం ఉంటున్న 13 కుటుంబాల వారు వారి ఇళ్లకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో బ్లీచింగ్, ఫాగింగ్ చేశారు. అదేవిధంగా టైటాస్ నగర్, రాణి నగర్, కుమ్మరరేవు, తాపీ మేస్త్రి కాలనీ, మొదలగు ప్రాంతాల్లో శానిటేషన్ పనులు చేపట్టారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010.
Tel No. 0866-2474781, Cell: 7625079119. Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987PLC008699

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9 (1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా /కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మొగల్‌రాజపురం విజయవాడ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనము చేసుకొని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు** చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతల నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన **తేది : 30-08-2024న** అమ్మటకు నిర్ణయించడమైనది.

క్ర సం.	చిరునామాతో ఋణగ్రహీతలు / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది	ది. 09-08-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)	రిజర్వు ధర	ధరావత్తు	ఆస్తి యొక్క వివరములు
1	శ్రీమతి రాజేశ్వరి రాంపిల్ల (ఋణగ్రహీత) మరియు శ్రీ మోహన్ కృష్ణ రాంపిల్ల (సహ ఋణగ్రహీత)	06-07-2023	రూ. 26,84,028/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల ఎనభై నాలుగు వేల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	రూ. 15,00,000/- (అక్షరాలా పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 1,50,000/- (అక్షరాలా ఒక లక్షా యాభై వేల రూపాయలు మాత్రమే)	కృష్ణా జిల్లా, విజయవాడ, విద్యాధరపురం గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 19/7 వద్ద మొత్తం 3100 చ॥గ॥ల విస్తీర్ణంలోని నిర్మించిన పవన్ స్వర్ణశ్రీ టవర్స్ నందు అవిభక్త వాటా 29.52 చ॥గ॥ల ఆస్తితో పాటు పింత్ ఏరియా 790 చ॥అ॥లు, కామన్ ఏరియా 20 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥ మరియు స్కూటర్ పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 8కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 14, **పడమర :** కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము మరియు ఫ్లాట్ నెం. 7, **ఉత్తరం :** శూన్యాకాశము మరియు ఫ్లాట్‌నెం. 9. **స్థలమునకు హద్దులు : తూర్పు :** నరసింహారావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, 30 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు, **పడమర :** బుచ్చయ్య గారి ఆస్తి, **దక్షిణం :** సితార థియేటర్, **ఉత్తరం :** ఆళ్ళ వెంకట అప్పారెడ్డి గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి. **ఏవైనా ఇతర తనఖాలు : లేవు.** (Google Co-ordinates 16.504694, 80.687218
2	శ్రీ గణాల శివకుమార్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి గణాల లీలావాణి (సహ ఋణగ్రహీత)	16-09-2023	రూ. 37,32,359/- (అక్షరాలా ముప్పై ఏడు లక్షల ముప్పై రెండు వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	రూ. 25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 2,50,000/- (అక్షరాలా రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం, ఆర్.ఎస్.నెం. 99/5బి వద్ద మొత్తం 125.34 చ॥గ॥ల ఆస్తినందు అవిభక్త వాటా 41.66 చ॥గ॥ల ఆస్తితో పాటు 1120 చ॥అ॥ల విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో ఫస్ట్ ఫ్లోర్‌లోని ఒక ఫ్లాట్. **హద్దులు : ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** మోరల బాల వెంకట సునీత గారి ఆస్తి, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** రాయవరపు గణేష్ గారి ఆస్తి. **ఏవైనా ఇతర తనఖాలు : లేవు.** (Google Co-ordinates 16.548946; 80.642116)
3	శ్రీ ఓగిరాల రాఘవ (అప్లికెంట్) మరియు శ్రీమతి ఓగిరాల శ్రీజ (సహ అప్లికెంట్)	07-04-2021	రూ. 62,12,977/- (అక్షరాలా అరవై రెండు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)	రూ. 20,00,000/- (అక్షరాలా ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ పరిధి, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు పంచాయితీ, సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం. 173/4బి, ఆర్.ఎస్.నెం. 173/4, సమీప డి.నెం. 18-800 వద్ద మొత్తం 615 చ॥గ॥ల నివాస భూమినందు నిర్మించిన శ్రీ సాయి నీలిమ టవర్స్ నందు అవిభక్త వాటా 38.43 చ॥గ॥లు లేదా 32.131 చ॥మీ॥ విస్తీర్ణంలోని స్థలముతో పాటు ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా 743 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 1కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఆర్. శివలింగం గారి ఆస్తి, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** 15 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** జలసుతరం కాళిదాసు గారి ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కి జాయింట్ గోడ, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** 15 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** కారిడార్. **ఏవైనా ఇతర తనఖాలు : లేవు.** (Google Co-ordinates 16.504645; 80.687304)

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ **www.canfinhomes.com** వద్ద లభించును. క్రింద తెలిపిన లింకు అనగా ఇందుమూలముగా తెలియజేయడమేమనగా **https://www.canfinhomes.com/SearchAuction.aspx** ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు **www.bankauctionwizard.com**

తేది : 09-08-2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

15 రోజుల్లో సోలార్‌ప్లాంట్ పునరుద్ధరణ

- కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

ద్వారపూడి గ్రామం వద్ద కొండపై ఉన్న సోలార్ ప్లాంట్‌ను 15 రోజుల్లో పునరుద్ధరించాలని కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు స్పష్టంచేశారు. శుక్రవారం తన ఛాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేసి, సోలార్ ప్లాంట్ పరిస్థితి పై కలెక్టర్ ఆరా తీశారు. నెడ్ కాప్ ఆధ్వర్యంలో 4.8 కోట్ల రూపాయల ఖర్చుతో 2017లో ప్లాంట్ ఏర్పాటు చేశారని, పదేళ్ల వరకు కాంట్రాక్టరే నిర్వహణ చూడాల్సి ఉందని కార్పొరేషన్ కమిషనర్ మల్లయ్య నాయుడు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం ప్యానెల్స్ అన్నీ పాడైపోయాయని, వాటిని పునరుద్ధరించడానికి కనీసం 2 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని నెడ్ కాప్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ప్లాంట్‌ను నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల నష్టం జరిగిందని, కాంట్రాక్టర్‌కు, నెడ్ కాప్ అధికారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాత ఫైల్ తీసి నోటీసులు జారీ చేయడంతోపాటు టెండర్, అగ్రిమెంట్ కాపీలను వెంటనే సబ్‌మిట్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇఇ శ్రీనివాసరావు, నెడ్‌కాప్ అధికారులు పాల్గొన్నారు.

స్థానికులకే వంద శాతం ఉద్యోగాలు

జిల్లాలోని అన్ని కర్మాగారాల్లో, చిన్న మధ్య తరహా పరిశ్రమల్లో స్థానిక ఉద్యోగాలు నిబంధనల మేరకు 75 శాతం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. గత వారం జరిగిన సమావేశంలో అన్ని కంపెనీలలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ అధికారులు కర్మాగారాల్లో తనిఖీలు నిర్వహించారు. నూరు శాతం స్థానికత ఉన్నట్లు శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో నివేదికలను అందించారు. ప్రతి నెలా 25లోపు ఈ మూడు శాఖలు నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి అరుణ పాల్గొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	వెంకట చక్రపాణి భట్టిప్రోలు/భట్టిప్రోలు రంజిత్/ **LBHYD00005390010**	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పాయకాపురం వద్ద ఉన్న డో.నం.77-149-19 వద్ద, ప్రస్తుత మూల్యాంకనం నం.1073184132, మూల్యాంకనం నం.505108, ఎల్.ఐ.జి.నం.1-242, పాత మూల్యాంకనం నం.43179, ఆర్.ఎస్.నం.28 భాగం బేరింగ్ ప్లాట్ నం.ఎల్.ఐ.జి.నం.1-242, మున్సిపల్ వార్డు నం.20 రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 100 చ.గ.లు. లేదా 83.613 చ.మీ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు రెసిడెన్షియల్ భవనం అందులో అన్నీ సౌలభ్య హక్కులు మరియు దాని అనుబంధమైన ఫిక్చర్లు. ఉత్తరం : 30 అ.లు. వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నం.217 లో ఆస్తి, తూర్పు : మనకొండ వీర నాగేశ్వరరావు ఆస్తి, పడమర : 30 అ.లు. వెడల్పు రోడ్డు./ లాంఛనప్రాయ స్వాధీనత 06.08.2024	19/02/2024 Rs. 17,16,491.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 09 అగస్టు, 2024
ప్రదేశం : విజయవాడ

అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., తరపున

Home First Finance Company India Limited — DEMAND NOTICE U/s 13(2)

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

DEMAND NOTICE U/s 13(2)

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తిని తాకట్టు ద్వారా రుణం పొందియున్నారు మరియు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత, హామీదారుగా దిగువ పేర్కొన్న మీరు వున్నారు. మీరు చెల్లించుటలో డిఫాల్టి చెందినందున, దీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి యాక్ట్) యొక్క నియమాల క్రింద, మీ రుణ ఖాతా **03.01.2024**న నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్, మీరు పేర్కొన్న చిరునామాలకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(13)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసు **03.01.2024**న జారీచేయబడినది మరియు అట్టి నోటీసులో పేర్కొన్నది ఏమనగా మీకు మంజూరైన వివిధ రుణాలను తిరిగిచెల్లించుటలో మీరు డిఫాల్టి చెందారని ఉంది. కావున ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)కు నియమాలలో సర్ఫేసి చట్టం లోని సెక్షన్ 13(2) యొక్క నియమాల ప్రకారం ప్రస్తుత ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది.

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీత(ల) & హామీదారు(ల) పేరు& చిరునామా	స్వాధీనం చేసుకొను సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి పూర్తి బకాయి ప్లస్ తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలు (రూ.లలో)
1.	నల్లూరి సుజాత, నల్లూరి రవితేజ	కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పెనమలూరు మండలం, ఎస్ఆర్ఓ పటమట, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007లోగల ఆర్ఎస్ నెం.5/3, ప్లాట్ నెం.9(డోర్ నెం.18-14 దగ్గర)లోని 1100చ.అ.ల ప్లింత్ ఏరియా, 100చ.అ.ల ప్లింత్ ఏరియా, 40చ.అ.ల స్కూటర్ పార్కింగ్ ఏరియాతో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.402. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.8:62', దక్షిణం: ఫ్లాట్ నెం.2:40', పడమర: ఫ్లాట్ నెం.10:62', ఉత్తరం: 33 అ.ల వెడల్పు పంచాయితీ రోడ్-40'	2,020,590

పై పేర్కొన్న మొత్తాలను వడ్డీ& ఖర్చులతో ఈనోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌**కు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, లేనిచో, ఏదైతే, రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసు కొనుటతోసహా సెక్యూర్డ్ అసెట్స్ అన్ని లేదా ఏదేని ఒకటి లేదా మరిన్ని పై సదరు చట్టం యొక్క నియమాల క్రింద అవసరమైన చర్యను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** తీసుకొంటుంది. దిగువ వాటితోపాటు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌**కు అందుబాటులోగల అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్స్‌రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారలతో సహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొంటుంది (2) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ మరియులీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారాలతోసహా సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ మరియు మీచే బదిలీచేయబడినట్లైతే బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ రియలైజేషన్ మరియు అన్ని హక్కుల్లో రద్దుఅవుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) యొక్క నియమాలలో, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా హోమ్ ఫైస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు హైపోతికేటెడ్/ తాకట్టుచేసిన మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ ఏదేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలు (మీ వ్యాపారంకు ఇతరత్రా)గా కాని బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 10-08-2024

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	అనిమిశెట్టి శివరామకృష్ణ/ అనిమిశెట్టి వెంకటేశ్వరమ్మ/ **LBVJW00005945954**	షెడ్యూల్-ఎ : కృష్ణా రిజిస్ట్రార్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ ఏరియా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ పంచాయతీ ఏరియా, యనమలకుదురు గ్రామంలోని ఆర్.ఎస్.నం.86/1 లో ఇంటి సైట్ విస్తీర్ణం 217.36 చ.గ.లు. ఉన్న డాక్యుమెంట్ నం.7972/2020 హద్దులు : తూర్పు : 30 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు 30.00 అ.లు., దక్షిణం : రావి కొండల రావు ఆస్తి 66.00 అ.లు., పడమర : ధనేకుల కృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి 30.00 అ.లు., ఉత్తరం : వెలివల శిల్ప ఆస్తి 64.5.00 .లు. పై నాలుగు సరిహద్దుల మధ్య 217.36 చ.గ.లు. లేదా 181.74 చ.మీ.లు. పేర్కొనబడని 108.68 చ.గ.లు. అవిభక్త విస్తీర్ణం 36.22 చ.గ.లు. లేదా 30.29 చ.మీ.లు., షెడ్యూల్-బి యొక్క పేర్కొనబడని ఉమ్మడి వాటా బయట మొత్తం విస్తీర్ణం "రూపాల్ నివాస్" యొక్క పేరు మరియు శైలిలోని రెండవ అంతస్తు ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1 క్రింద మొత్తం ఎ షెడ్యూల్ సైట్ లో పూర్తయిన గ్రూప్ ఇంటి నిర్మాణం. ఉన్న హద్దులు : తూర్పు : లిఫ్ట్, మెట్లు మరియు కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, పై నాలుగు సరిహద్దుల మధ్య "రూపాల్ నివాస్"లోని గ్రూప్ ఇంటి అపార్టుమెంట్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1 విస్తీర్ణం 800 చ.అ.లు. ప్లింత్ ఏరియా మరియు 150 చ.అ.లు. కామన్ ఏరియా, కార్ పార్కింగ్ మరియు అన్నీ ఉపకరణాలతో పాటు, మెట్లు, లిఫ్ట్, డ్రైనేజి, నీటి కనెక్షన్, బోర్ మోటారు, ఫ్లాట్ కొరకు విద్యుత్ మీటరు మరియు విద్యుత్ డిపాజిట్ మరియు ఫ్లాట్‌కు వర్తించే అన్నీ సౌకర్యాలు. ఈ సేల్ డీడ్ నేను మీ పేరు మీద అమలు చేశాను, నేను చెప్పిన ఆస్తిలో నిరవధిక ఉమ్మడి హక్కులు మరియు మీ ఆధీనంలో ఉన్న అన్ని సౌలభ్యం హక్కులను మీకు అమ్ముతాను.	16/05/2024 Rs. 22,83,424.00/-	విజయవాడ
2.	బొద్దికొల ప్రశాంత్/సరిమల సుధారాణి/ **LBVJW00004902079**	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం విజయవాడ, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.35/4 లో కవర్ చేయబిన ఆర్.సి.సి. భవనం కలిగి ఉన్న గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు స్థలం కొలిచే పరిధి 108 చ.గ.లు. లేదా 90.30 చ.మీ.లు. సైట్ హద్దులు : (కొలిచే ఏరియా కొలిచే పరిధి 108 చ.గ.లు. లేదా 90.30 చ.మీ.లు. ఉత్తరం : 21 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు-36 అ.లు., దక్షిణం : క్లయింటు ఆస్తి, తూర్పు : 21 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు 27 అ.లు., పడమర : చెన్నుపాటి పద్మావతి ఆస్తి 27 అ.లు./ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 06.08.2024	19/03/2024 Rs. 58,15,443.00/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 09 అగస్టు, 2024
ప్రదేశం : విజయవాడ

అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., తరపున

Home First Finance Company India Limited — DEMAND NOTICE U/s 13(2)

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

DEMAND NOTICE U/s 13(2)

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి తాకట్టు ద్వారా రుణం పొందియున్నారు మరియు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతగా దిగువ పేర్కొన్న మీరు వాన్నారు. మీరు చెల్లించుటలో డిఫాల్టి చెందియున్నారు, దీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (సర్ఫేసి యాక్ట్) యొక్క నియమాల క్రింద, మీ రుణ ఖాతా **03.08.2024**న నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ మీచే చూపిన చిరునామాలకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(13) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసు **03.08.2024**న జారీచేయబడినది మరియు అట్టి నోటీసులో పేర్కొన్నది ఏమనగా మీకు మంజూరైన వివిధ రుణాలను తిరిగిచెల్లించుటలో మీరు డిఫాల్టి చెందారని వాంది. కావున ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)కు నియమాలలో సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాల ప్రకారం ప్రస్తుత ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది.

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీత(ల) & హామీదారు(ల) పేరు& చిరునామా	స్వాధీనం చేసుకొను సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి పూర్తి బకాయి ప్లస్ తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలు (రూ.లలో)
1.	కగ్గ శ్రీనివాసరావు, కగ్గ నాగమణి	డోర్ నెం: 273 పడమర వైపు, పొత్తూరు, పొత్తూరు గ్రామం& జిపి, గుంటూరుజిల్లా, నలాడు సబ్-డివిజన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. సరిహద్దులు: ఉత్తరం: కె.నాగమ్మ ఆస్తి, దక్షిణం: వేల్పూరి పోలయ్య ఆస్తి, తూర్పు: కగ్గ శ్రీను & పాత్‌వే ఆస్తి, పడమర: వై.వీరయ్య ఆస్తి (1వ ఐటం సైట్)	Rs.1,244,650
2.	కామేశ్వర రావు, ముకిరి వర లక్ష్మి	కామేశ్వర రావు, గుంటూరు డివిజన్, తెనాలి డివిజన్, తెనాలి వెస్ట్ సబ్ డివిజన్, కట్టెవరం ఏరియా, సోమసుందర పాలెం గ్రామపంచాయతీ, డోర్‌నెం:416/1, 416/2, 416/3, 416/5, ఫ్లాట్ నెం:2, బ్లాక్ నెం.9 దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522202. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.1, దక్షిణం:12 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: యు.శంకరరావు ఆస్తి, పడమర: 10 అ.ల వెడల్పు రోడ్డు	Rs. 872,258
3	పెయ్యల అనూష, పెయ్యాల జోసెఫ్ తంబి	డోర్ నెం:5-84, అనూష, ఆర్.ఎస్.నెం: 420, డోర్ నెం.5-84, తమిరిస, నందివాడ గ్రామం, గుడివాడ, ఆంధ్ర ప్రదేశ్-521327. సరిహద్దులు: ఉత్తరం: వాకళ్లగడ సుజాతకు చెందిన ఆస్తి, దక్షిణం: గూడవల్లి అరుణకు చెందిన ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: పెయ్యల సౌరిబాబుకు చెందిన ఆస్తి.	Rs. 632,116

పై పేర్కొన్న మొత్తాలను వడ్డీ& ఖర్చులతో ఈనోటీసు ప్రచురణ తేది నుండి 5196 (పాతది), న్యూ మున్సిపల్ నెం.17-2-180, విస్తీర్ణం 300చ.గ.లు, చవాని నది అలీ బేగ్, హైదరాబాద్, తెలంగాణ-500023 నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌**కు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, లేనిచో, ఏదైతే, రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసు కొనుటతోసహా సెక్యూర్డ్ అసెట్స్ అన్ని లేదా ఏదేని ఒకటి లేదా మరిన్ని పై సదరు చట్టం యొక్క నియమాల క్రింద అవసరమైన చర్యను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** తీసుకొంటుంది. దిగువ వాటితోపాటు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌**కు అందుబాటులోగల అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్స్‌రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారలతో సహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొంటుంది (2) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ మరియులీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారాలతోసహా సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ మరియు మీచే బదిలీచేయబడినట్లైతే బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ రియలైజేషన్ మరియు అన్ని హక్కుల్లో రద్దుఅవుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) యొక్క నియమాలలో, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా హోమ్ ఫైస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు హైపోతికేటెడ్/ తాకట్టుచేసిన మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ ఏదేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలు (మీ వ్యాపారంకు ఇతరత్రా)గా కాని బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 10-08-2024

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ & రెగ్యులేటరీ అథారిటీ
భారత ప్రభుత్వం
ఎన్‌సియుఐ బిల్డింగ్, 4వ అంతస్తు, 3, సిరి ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, ఆగస్ట్ క్రాంతి మార్గ్, హౌజ్ ఖాస్, న్యూఢిల్లీ-110016,
టెలి నం. 49536496, 49092978.

ఫైల్ నం.WDRA-HR0Dep(DDAF)/1/2024-HR/1842 తేది: 02.08.2024

వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ (డబ్ల్యుడిఆర్ఏ) కింది పోస్టుల కోసం కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు/స్వయంప్రతిపత్తి/ చట్టబద్ధమైన సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన సిబ్బంది నుండి డిప్యూటేషన్/అబ్సార్ప్షన్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది:

క్ర.సం.	పోస్టు పేరు	ఖాళీల సంఖ్య	పకటన నంబరు & తేది
1.	డిప్యూటీ డైరెక్టర్ (స్ట్రాటజీ రిస్క్ అండ్ రీసెర్చ్) (లెవెల్-11 (రూ.67700-208700) (7వ సీపిసి)	01	No. WDRA-HR0Dep(DDSR)/1/2023-HR/1771 Dated 24.07.2024
2.	డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ మరియు కాంట్రాక్టర్స్) (లెవెల్-11 (రూ.67700-208700) (7వ సీపిసి)	01 (యాంటిసిపెటెడ్)	No. WDRA-HR0Dep(DDAF)/1/2024-HR/1730 Dated 16.07.2024
3.	డిప్యూటీ డైరెక్టర్ (స్టేక్‌హోల్డర్స్ అవేర్‌నెస్ అండ్ అవుట్‌రీచ్) (లెవెల్-11 (రూ. 67700-208700) (7వ సీపిసి)	01 (యాంటిసిపెటెడ్)	No. WDRA-HR0Dep(DDAF)/1/2024-HR/1730 Dated 16.07.2024
4.	ప్రిన్సిపల్ ప్రైవేట్ సెక్రటరీ (పిపిఎస్) (లెవెల్-11 (రూ.67700-208700) (7వ సీపిసి)	01	No. WDRA-HR0Dep(DDSR)/1/2023-HR/1771 Dated 24.07.2024
5.	డిప్యూటీ డైరెక్టర్ (లీగల్) (లెవెల్-11 (రూ.67700-208700) (7వ సీపిసి)	01	No. WDRA-HR0Dep(DDSR)/1/2023-HR/1771 Dated 24.07.2024
6.	పర్సనల్ అసిస్టెంట్ లేదా స్టెనో (లెవెల్ 4 (రూ.25500-81100) (7వ సీపిసి)	01	No. WDRA-HR0Dep(PAL4)/1/2022-HR/1734 Dated 18.07.2024

వివరణాత్మక సమాచారాన్ని అథారిటీ వెబ్‌సైట్: www.wdra.gov.in లో చూడవచ్చు. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న నిర్ణీత ఫార్మాట్‌లో దరఖాస్తులను ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ఖాళీ సర్క్యులర్ ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు అసిస్టెంట్ డైరెక్టర్ (హ్యూమన్ రీసోర్స్), వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ, న్యూఢిల్లీకి సమర్పించవచ్చు.
సవరణలు మొదలైనవి, ఏదైనా ఉంటే, డబ్ల్యుడిఆర్ఏ వెబ్‌సైట్‌లో ఉంచబడుతుంది.

సం/-
(వెనిత సోలొమాన్)
అసిస్టెంట్ డైరెక్టర్ (హెచ్ఆర్)

CBC 08109/12/0004/2425

స్వాధీనతా ప్రకటన
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీస్: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098.

ఏదైతే, సెక్యూర్డు క్రెడిటర్ల యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (రూల్ 3)తో చదువగల సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఆ తరువాత, సెక్యూర్డు క్రెడిటర్స్, SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద కమీదట EARC గా పేర్కొనబడును వివిధ ట్రస్టీల యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో స్వంతగా/ వ్యవహరిస్తున్న ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి ఫైనాన్షియల్ అసెట్స్‌ను కేటాయించింది. సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క షూస్‌లోకి EARC ప్రవేశించింది మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్స్, గ్యారంటీలు, తాకట్టు క్రిందగల వాటితోపాటుగా ఫైనాన్షియల్ అసెట్స్‌కు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇంట్రెస్ట్స్‌ను రుణగ్రహీత సంబంధించి EARC వారికి ఇవ్వబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని అన్ని హక్కులను EARC వినియోగిస్తుంది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రతి ఆస్తికి ఎదురుగా పేర్కొన్న తేదిన దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.

క్ర. సం.	అసైనర్ పేరు	ట్రస్టు పేరు	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత (ల) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది	స్వాధీనతా స్టేటస్
1.	గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)	EARC TRUST SC- 438	HM/0219/H/17/100444	1) వావిలాల ఏడుకొండలు (రుణగ్రహీత) 2) వావిలాల బుల్లెమ్మ, 3) సుధాకర్ వావిలాల (సహ-రుణగ్రహీతలు)	27/04/2024 & రూ.6,93,313.62/- (రూపాయలు ఆరులక్షల తొంభైమూడు వేల మూడువందల పదమూడు & అరవై రెండు పైసలు మాత్రమే)	05/08/2024	లాంఛనప్రాయ స్వాధీనత
ఆసి వివరణ: డోర్ నెం.209/ఏ/సి1, పాత డోర్ నెం.7-6-858, కొత్త మున్సిపల్ డోర్ నెం.36-28-1570, 1వ లైన్, సంజీవయ్య నగర్, సుందర రామయ్య నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, విస్తీర్ణం 382.5చ.అ.లు, నాగేంద్రస్వామి దేవాలయం పిన్ కోడ్-522001లోని మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: 5'8" ఉమ్మడి రోడ్డు, పడమర: వావిలాల కొండ గురవయ్య ఇల్లు, ఉత్తరం: జాలి చిన కోటయ్య ఇల్లు, దక్షిణం: వావిలాల ఆంజనేయులు ఇల్లు.							
2.	గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)	EARC TRUST SC- 438	HM/0053/H/18/100030	1) గొరిపర్తి కోటేశ్వరరావు (రుణగ్రహీత) 2) గొరిపర్తి వెంకట సుజాత (సహ రుణగ్రహీత)	27/04/2024 & రూ.8,89,249.93/- (రూపాయలు ఎనిమిదిలక్షల ఎనభైతొమ్మిది వేల రెండువందల నలభైతొమ్మిది & తొంభై మూడు పైసలు మాత్రమే)	06/08/2024	లాంఛనప్రాయ స్వాధీనత
ఆసి వివరణ: ఆర్.ఎస్. నెం.184/3ఏ2, 184/1డి, డోర్ నెం: 1-31, హైస్కూల్ దగ్గర, రమణపూడి గ్రామం, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర, విస్తీర్ణం 2880చ.అ.లు, హైస్కూల్ దగ్గర, పిన్ కోడ్-521322 లోని మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: 15 అ.ల ఉమ్మడి మార్గం, పడమర: కె. అబ్రహం ల్యాండ్, ఉత్తరం: జి.సుబ్రమణ్యం ఇల్లు, దక్షిణం: ఎం.గంగయ్య ఇల్లు.							
3.	గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)	EARC TRUST SC- 438	HM/0385/H/17/100029	1) భేతాళ కరుణాకర్ (రుణగ్రహీత) 2) బేతాళ మంగా (సహ-రుణగ్రహీతలు)	27/04/2024 & రూ.4,72,423.42/- (రూపాయలు నాలుగు క్షల డెబ్బిరెండు వేల నాలుగువందల ఇరవై మూడు & నలభై రెండు పైసలు మాత్రమే)	06/08/2024	లాంఛనప్రాయ స్వాధీనత
ఆసి వివరణ: రీ సర్వే నెం.163/5, డోర్ నెం.3-42 దగ్గర, రజకుల వీధి దగ్గర, మల్లేశ్వరం గ్రామం & పంచాయతీ, బంటుముల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని విస్తీర్ణం 586చ.అ.లు, ఆంజనేయస్వామి దేవాలయం పిన్ కోడ్-534237లోని మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: కందుల రామారావు ఇల్లు, పడమర: 15'0" వెడల్పాటి రోడ్డు, ఉత్తరం: గొర్ల చింతయ్య ఖాళీ స్థలం, దక్షిణం: 20'0" వెడల్పాటి రోడ్డు.							
4.	గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)	EARC TRUST SC- 438	HM/0219/H/18/100032	1) జగ్గారపు సీతారాం బాబు (రుణగ్రహీత) 2) జగ్గారపు పద్మావతి, 3) జగ్గారపు సుబ్బారావు (సహ-రుణగ్రహీతలు)	27/04/2024 & రూ.19,97,776.25/- (రూపాయిలు పంతొమ్మిదిలక్షల తొంభైఏడు వేల ఏడువందల డెబ్బైఆరు & ఇరవై ఐదు పైసలు మాత్రమే)	05/08/2024	లాంఛనప్రాయ స్వాధీనత
ఆసి వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, గుంటూరు నగరం, నేతాజీ నగర్, గుజ్జనగుండ్ల ప్రాంతం, కొరెటిపాడు గ్రామం, డోర్ నెం.260/ఏ లోని, విస్తీర్ణం 72 1/2 చ.గ.ల సైటు, డోర్.నెం.1-33-81, అసెస్‌మెంట్ నెం.900/853 కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ (440చ.అ.లు) కలిగిన ఆస్తిలోని తాకట్టు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: తోట సుబ్బులు ఆస్తి 331/2'.0"; దక్షిణం: మున్సిపల్ రోడ్, 19 %2.0"; పడమర: మున్సిపల్ రోడ్, 33-1/2ః.0"; మరియు ఉత్తరం: శ్రీను ఆస్తి, 19-1/2".0".							

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత యొక్క శ్రద్ధను కోరుతున్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ప్రదేశం: విజయవాడ
తేది: 10-08-2024

సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss
Asset Reconstruction

Chola
Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: చోల క్రెస్ట్, సూపర్ బి, సి54& సి55,
4 తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, **కాలం (ఎ)**లో సూచించబడినది, **కాలం (సి)**లో దిగువ వివరించిన స్థిరాస్తులు వివరించబడినవి, తాకట్టుపెట్టిన/చార్జ్‌చేయబడిన ఆస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనంచేయబడినవి ఏదైతే, **కాలం (డి)**లో వివరించినట్లుగా హౌసింగ్ **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.
ఇందుమూలంగా రుణగ్రహీత/తాకట్టుదారులు/చట్టబద్ద వారసులు, చట్టబద్ద ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), ఎగ్జిక్యూటర్‌లు, అడ్మినిస్ట్రేటర్‌లు, సక్సెసర్స్ మరియు సదరు రుణగ్రహీతలు/తాకట్టుదారులు (మరణించినవారు) యొక్క అసైన్, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద **కాలం (ఎ)**లో సూచించుట జరిగింది.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అనగా., https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

	[A]	[B]	[C]	[D]	[E] & [F]	[G]
క్ర. సం.	ఖాతా నం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, తాకట్టుదారుల పేర్లు	రికవరీచేయాల్సిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ డెట్స్)	స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ వివరణ	[illegible]	రిజర్వు ధర / ధరావత్తు	వేలం తేది& సమయం
1	రుణ ఒప్పంద నం. **HL03GUT000011797,** రాంబాబు విశ్వనధూని, విశ్వనధూని వెంకటేశ్వరమ్మ, జగదీష్ కన్నన్, **అందరి నివాసం:** డోర్ నం.:1-255, సంపత్ బాబూ కాలనీ, ఆర్‌కె రెసిడెన్సీ, చెరుకపల్లె, ఆం.ప్ర.-522309 **మరియు:** అభయ సాయి అపార్టుమెంట్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.203, ఆర్‌సి కాలేజీ దగ్గర, బేతపుడి గ్రామ పంచాయతి, రేపల్లె మండలం, గుంటూరు, శ్యామల నగర్, 2వ లేన్, రెపల్లె-522265.	**09.08.2024** నాటికి బకాయి **రూ.33,76,905/-** (రూపాయలు ముప్పై మూడు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల ఐదు మాత్రమే)	గుంటూరు జిల్లా, రేపల్లె సబ్-డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, బేతపుడి గ్రామపంచాయతి ఏరియా.ఐటెం నం.1: బేతపుడి గ్రామం, అభయ సాయి అపార్టుమెంట్ దగ్గరలో దానిలో అపార్టుమెంట్‌తో 798.6చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం. 7-173 దగ్గరతో డోర్ నం.338/9, 11 నుండి 16. ఖాళీ సైటు సరిహద్దులు: తూర్పు: విచరపు నాగమయిచేత వదిలిన 12అ.ల వెడల్పు రోడ్డు 160'7", దక్షిణం: జె.ఎల్.బి. రోడ్, 45'0", పడమర: మునగాల పాపయ్య & ఇతరులకు చెందిన సైటు, 161'.0", ఉత్తరం: గోగినేని సుధాకర్ రావుకు చెందిన సైటు, 42'.6", పై సరిహద్దుల్లో మొత్తం 798-6చ.గ.లు లేదా 670.82చ.మీ.లలో 1/16వ వాటా అనగా., 49.91చ.గ.ల విడదీయలేని మరియు సూచించజాలని భాగం. ఐటెం నం.2: అభయ సాయి అపార్టుమెంట్ యొక్క మొదటి అంతస్తులో సదరు ఐటెం నం.1 పై ఫ్లాట్ నం.203, సరిహద్దులు: తూర్పు: 4అ.ల వెడల్పు ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. అన్ని ఫిక్షర్స్& ఫిటింగ్స్‌తో అభయ సాయి అపార్టుమెంట్ యొక్క మొదటి అంతస్తు వద్ద ఫ్లాట్ నం.203తోపాటు బాల్కనీ& కార్ పార్కింగ్ & మొ॥వాటితోసహా ఒక 1130చ.అ.ల ప్లింత్ ఏరియా.	[illegible]	**రూ.18,10,000/-** (రూ. పద్దెనిమిది లక్షల పది వేలు మాత్రమే) **రూ. 1,81,000/-** (రూ. ఒక లక్ష ఎనభై ఒక్క వేల మాత్రమే)	**13.09.2024న మ.2:00గం.ల నుండి సా.4.00గం.లు** (టెండరు పత్రం యొక్క నియమాలలో ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

1. పరిశీలన తేది& సమయం: 11.09.2024
2. కనీస బిడ్ పెంపుదల మొత్తాలు: 10,000/-
3. బిడ్ / ధరావత్తు మొత్తాలు/పాల్గొనుటలో అభ్యర్థన లేఖ దాఖలుచేయుటకు చివరి తేది: 12.09.2024న సా॥5గం.ల వరకు.

రుణ ఒప్పందాల నియమాలతో వర్తించబడు తదుపరి వడ్డీతోపాటు చెల్లించు/రియలైజేషన్ తేదీ వరకు వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.in. పై ఇవ్వబడిన లింకును చూడండి.
ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు వారికి సమాచారం ఉన్నంత వరకు **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారి **శ్రీ రాజోలు సాయి కిషోర్** ను అతని మొబైల్ నం.**9603972369**, ఇ-మెయిల్ ఐడి:. rajolusai@chola.murugappa.com. **శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖావి 7305990872** పై స్థిరాస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించి రుణభారాలు ఏమీ లేవు.

తేది: 09.08.2024,
ప్రదేశం: విజయవాడ.

సం/- అదీకృత అదికారి,
మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్& ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున.

డెంగీ ఫియర్...

- ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ
- ప్లేట్‌లెట్స్ సాకుతో రూ.వేలల్లో వసూలు
- ఆందోళనలో రోగుల బంధువులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్స్ డెంగీ జ్వర పీడితుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. వర్షాకాలం దాటి శీతాకాలం వచ్చినా అప్పుడప్పుడు వర్షాలు పడుతుండడంతో జిల్లాలోని చాలా చోట్ల నీటి నిల్వలు ఉండడంతో దోమల, ఈగల సంతతి పెరిగిపోతుంది. వీటితో పాటు ప్రస్తుతం రాత్రి వేళ చల్లటి వాతావరణం ఉండడంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, జలుబుతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక సాధారణ, వైరల్ ఫీవర్‌లు వచ్చిన ప్రజలు హడలిపోతున్న తరుణమిది. ఈ భయమే ప్రైవేట్ ఆసుపత్రులకు, డయాగ్నస్టిక్ సెంటర్లకు ఆదాయం తెచ్చి పెడుతోంది. దీంతో ఎన్‌ఎస్-1 పరీక్ష నిర్వహించి పాజిటివ్ రాగానే డెంగ్యూగా నిర్ధారించేస్తున్నారు. కేవలం ఎన్‌ఎస్-1 పరీక్ష ద్వారా డెంగ్యూ నిర్ధారణ చేయలేమని వైద్య ఆరోగ్యశాఖ అధికారుల చెబుతున్నారే తప్ప డెంగ్యూ కాకపోయినా అందుకు తగ్గట్టుగా చికిత్సలు అందిస్తూ ప్రజలను అమాయకులను చేసి దోచుకుంటున్న వారిపై మాత్రం దష్టి సారించడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాల్లో ఇప్పటి వరకు అధికారుల గణాంకాల ప్రకారం డెంగీ కేసులు జనవరి నుంచి 72, మలేరియా 6 నమోదయ్యాయని పేర్కొంటున్నా నిత్యం పదుల సంఖ్యలో పలు ఆసుపత్రుల్లో డెంగ్యూకు సంబంధించిన చికిత్సలను అందిస్తుండడం గమనార్హం. ఎవరైనా జ్వరంతో ఆసుపత్రికి వస్తే అన్ని రకాల పరీక్షల పేరుతో, ఆసుపత్రిలో బెడ్‌కు ఛార్జీలకు, చికిత్స ప్రారంభించాక అయ్యో ఖర్చుకు హద్దే ఉండడం లేదని వాపోతున్నారు.

డెంగీ సాకుతో పలు రకాల పరీక్షలు

జ్వరంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే డెంగ్యూగానే నిర్ధారించి చికిత్సను అందిస్తున్నారు. వైరల్ ఫీవర్‌తో వచ్చిన రోగులకు డెంగ్యూ చికిత్సనే అందిస్తున్నారు. ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులు డయాగ్నొస్టిక్ సెంటర్లతో కుమ్మక్కై చిన్నపాటి జ్వరానికి సైతం రక్త పరీక్షలు చేయిస్తూ కొద్ది మొత్తంలో రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గినా డెంగ్యూకు అందించే చికిత్స మాదిరి చికిత్సలు అందిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది. ఒకవేళ డెంగ్యూ అని నిర్ధారణ అయిన రెండు నుంచి మూడు రోజుల వరకు చికిత్సలు అందించిన ప్లేట్‌లెట్స్ పెరగక పోవడం వల్ల పరిస్థితి విషమిస్తుందని భయపడి కుటుంబికులు రోగిని విశాఖపట్నం లేదా విజయవాడ తరలించి చికిత్సలు చేయించుకుంటున్నారు. ఈ తరహా తరలింపునకు ఆర్‌ఎంపిలు ఏజెంట్లుగా మారిపోతున్నారు. రోగులను కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి కమీషన్ల ద్వారా తిరిగి ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు.

ప్లేట్‌లెట్స్ చూపించి దోపిడీ

డెంగీ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ ఎక్కువ సంఖ్యలో పడిపోవటం పరిపాటి. ఈ సమస్యను ప్రధానంగా చూపించి పలు ప్రైవేట్ ఆసుపత్రులు దోచుకుంటున్నాయి. సాధారణంగా ప్లేట్‌లెట్స్ ఒక్క డెంగ్యూ జ్వరంలోనే కాక వైరల్ ఫీవర్స్, చికున్‌గున్యా, రక్త సంబంధిత సమస్యతోను తగ్గుతుంటాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్లేట్‌లెట్స్ ఎప్పుడు తగ్గినా అంత ప్రమాదకరం కావు. ప్రతి వ్యక్తి శరీరంలో సాధారణంగా లక్ష నుంచి మూడున్నర లక్షల వరకు ప్లేట్‌లెట్స్ ఉంటాయి. ఆయా సమస్యలు వచ్చినప్పుడు వీటి సంఖ్య కొంత మేర తగ్గినప్పటికీ ప్రాణానికి హాని కలిగేంత స్థాయిలో తగ్గేందుకు అవకాశం ఉండదని పేర్కొంటున్నారు. డెంగ్యూ భారినపడిన వారిలో కూడా 10-20 వేలకు ప్లేట్‌లెట్స్ తగ్గినప్పుడు మాత్రమే ప్రమాదకరమని ప్రభుత్వ వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ప్రైవేట్ ఆసుపత్రుల్లో జ్వరంతో వచ్చిన వెంటనే పరీక్షలు అంటూ అవసరమున్నా లేక పోయినా చికిత్సలు చేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీని ఆరోగ్యశాఖ అరికట్టాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు.

సంక్షేమంపై చిన్నచూపు

- 8 నెలలుగా డైట్ ఛార్జీలు పెండింగ్
- భారంగా మారిన నిర్వహణ
- పెరిగిన ధరలతో కష్టంగా మెనూ అమలు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

సంక్షేమ వసతి గృహాల సమస్యలపై కూటమి ప్రభుత్వం సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. దాదాపు 8 నెలలగా వంట బిల్లులు (డైట్ ఛార్జీలు) విడుదల చేయకపోవడంతో హాస్టళ్ల నిర్వహణ భారంగా మారిందంటూ వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలు, కిరాణా సరుకుల దుకాణదారులు అరువు ఇవ్వలేమంటూ చేతులెత్తేస్తుండడంతో అప్పులు చేసి మెనూ అమలు చేసే పరిస్థితి ఏర్పడింది. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని వస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ అమలు చేయాలంటే మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటుమని, మెనూ ఛార్జీలను సవరించి పెంచాలని కూటమి ప్రభుత్వాని కోరుతున్నారు.

కాకినాడ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22 పోస్ట్ మెట్రిక్, 12 ప్రీమెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో సుమారు 4 వేల మంది పిల్లలు ఏటా చదువుతున్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 17 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 1058 మంది, 23 ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 1048 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు.

నెలలు తరబడి పెండింగ్

మెనూ బిల్లులు గత 8 నెలలుగా పెండింగ్లో ఉన్నాయి. బిసి సంక్షేమ విద్యార్థులకు సుమారు రూ.70 లక్షలు, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలకు సుమారు రూ.50 లక్షలు పెండింగులో ఉన్నాయి. నెలలు తరబడి బిల్లులు విడుదల కాకపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టతరంగా మారిందంటూ పలువురు వార్డెన్లు ఆవేదన చెందుతున్నారు. కాకినాడలోని ఒక బిసి కాలేజీ వసతి గృహంలో సుమారు 100 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరికి నెలకు రూ.1.60 లక్షలు డైట్ ఛార్జీలు ఖర్చు అవుతుండగా 8 నెలలుగా పెండింగ్ ఉన్నాయి. దీనివలన పాలు, గుడ్లు, కూరగాయలు సరఫరా చేస్తున్న వెండర్లు సరుకులు వేయలేమని చేతులు ఎత్తేస్తున్న పరిస్థితి ఉందని, తమపై వెండర్లు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని వార్డెన్లు తెలిపారు.

మెనూ అమలుకు అష్టకష్టాలు

పెరిగిన ధరలతో పోల్చితే నిర్వహణ కష్టంగా మారిందని, పిల్లలకు సరైన పౌష్టికాహారం పెట్టాలంటే కుదరడం లేదని పలువురు వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పులు, పప్పులు, నూనె, గుడ్డు, చికెన్, గ్యాస్ ఇలా అన్ని ధరలు విపరీతంగా పెరిగాయని దాంతో ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు చేయడం కష్టంగా మారిందని, ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. మూడు, నాలుగో తరగతి విద్యార్థుల కోసం గతంలో నెలకు ఒక్కొక్కరికీ రూ.1000 (రోజుకి రూ.33) డైట్ ఛార్జీ ఇస్తుండగా గతేడాది ఫిబ్రవరిలో రూ.1,150కు (రోజుకి రూ.38) పెంచింది. ఐదు, పదో తరగతి చదువుకునే వారి ఛార్జీలను రూ.1,250 (రోజుకి రూ.42) నుంచి రూ.1,400 (రోజుకి రూ.47) గా చేశారు. ఇంటర్, ఆపై విద్యార్థులకు రూ.1,400 నుంచి రూ.1,600 (రోజుకి రూ.53) కు మాత్రమే పెంచారు. రోజూ ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనం కలిపి ఒక్కొక్కరికీ ప్రభుత్వం ఈ మొత్తం మాత్రమే అందజేస్తున్నది. అయితే బయట మార్కెట్‌లో భోజనం చేయాలంటే రూ.100 తక్కువ లేదు. టిఫిన్ తినాలన్నా రూ.30 నుంచి 40 ఖర్చు అవుతోంది. ఈ పరిస్థితుల్లో రూ.38 నుంచి రూ.53 ఇస్తున్నందున ఏ మేరకు మెనూ ఛార్జీలను అమలు చేయాలని వార్డెన్లు వాపోతున్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. టమోటా కిలో రూ.100, పచ్చిమిర్చి రూ.80, ఇతర కూరగాయల ధరలు రెట్టింపు అయ్యాయి. కందిపప్పు రూ.170, ఆయిల్ రూ.100 నుంచి రూ.160 అమ్ముతున్నారు. పెరిగిన ధరలతో మెనూ అమలు చేయడం చాలా కష్టమని వార్డెన్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయడంతోపాటు మెనూ ఛార్జీలను పెంచి సంక్షేమ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని వార్డెన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్కింప్లిపై రూ.80 కోట్ల నిధుల సమీకరణ

న్యూఢిల్లీ : స్పెషాలిటీ కెమికల్స్ పరిశోధన, తయారీదారు స్కింప్లిపై 9.5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.80) నిధులు సమీకరించి నట్లు వెల్లడించింది. ఆగస్టు8న సీరిస్-ఎ రౌండ్‌లో ఫండింగ్‌ను పొందినట్లు పేర్కొంది. ఈ రౌండ్‌కు ఓమ్నివోర్‌తో పాటుగా బెర్టెల్స్‌మన్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ నాయకత్వం వహించగా ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు 3వన్4 క్యాపిటల్, బీనెక్స్ట్ కీలక మద్దతును అందించాయని ఆసంస్థ ఫౌండర్లు సలిల్ శ్రీవాస్తవా, సచిన్ సంతోష్ తెలిపారు.

IKF Home Finance
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్లాట్ నం.30/ఎ, సర్వే నం.83/1, మై హౌమ్ ట్విజ్, 11వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, 400/220/132కెవి జిఐఎస్ సబ్-స్టేషన్ ప్రక్కన, ఏపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జి సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-081. ఫోన్:040-23412083, . www.ikfhomefinance.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 9(1)తో చదువబడే రూల్8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టబడినవి/ చార్జ్‌చేయబడినవి. ఏవైతే, వాటిని **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత **స్వాధీనంచేయబడినవి,** మరియు పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు బకాయి పడిన మిగతా రుణ మొత్తాలను రికవరీచేయుటకు కొరకు ఇ-వేలం ద్వారా **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది"** అనే ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలసిన రుణ భారాలు, స్వాధీనతా విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు, వేలం తేది& సమయం యొక్క వివరాలు ఇందు దిగువ కూడా ఇవ్వబడినవి:

రుణగ్రహీత పేరు: శ్రీమతి అనురాధా మంథెన, భర్త సత్యనారాయణ రాజు మంథెన, (2) శ్రీమతి అనురాధా మంథెన భర్త సత్యనారాయణ రాజు మంథెన (రుణగ్రహీ)/ సహ-రుణగ్రహీత యొక్క చట్టబద్ద వారసులు, **(3) ఎం. హర్షిత, తండ్రి సత్యనారాయణ రాజు మంథెన,** మైనర్, ప్రతినిధియైన వారి వాస్తవ హామీదారు తల్లి శ్రీమతి అనురాధా మంథెన, **(4) ఎం. హర్షిత, తండ్రి కీ॥శే॥ సత్యనారాయణ రాజు మంథెన,** మైనర్, ప్రతినిధియైన వారి వాస్తవ హామీదారు తల్లి శ్రీమతి అనురాధా మంథెన, **(5) శ్రీ సత్యనారాయణ రాజు మంథెన, తండ్రి కృష్ణమూర్తి రాజు,** మరణించారు ప్రతినిధియైన అతని చట్టబద్ద వారసులు (సహ-రుణగ్రహీత), **(6) ఎం. రామచరన్ వర్మ, తండ్రి కీ॥శే॥ సత్యనారాయణ రాజు మంథెన,** మైనర్, ప్రతినిధియైన వారి వాస్తవ హామీదారు తల్లి శ్రీమతి అనురాధా మంథెన, **(7) ఎం. రామచరన్ వర్మ, తండ్రి కీ॥శే॥ సత్యనారాయణ రాజు మంథెన,** మైనర్, ప్రతినిధియైన వారి వాస్తవ హామీదారు తల్లి శ్రీమతి అనురాధా మంథెన, చట్టబద్ద వారసులు, **క్ర.సం.1,3,5&6 ల చిరునామా:** డోర్ నం.9-9, శివాలయం వీధి, ఎనికెపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521108. **క్ర.సం. 2,4&7ల చిరునామా:** ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3, జ్ఞానశ్రీ రెసిడెన్సీ, శివాలయం వీధి, ఎనికెపాడు, కృష్ణా జిల్లా-521108.
లోన్ ఖాతా నం.: LNVJY01019-200001612 **డిమాండ్ నోటీసు తేది: 17.03.2023.**
బకాయి మొత్తాలు: 16.03.2023 నాటికి వడ్డీ & వ్యయాలు మొ॥వాటితో **రూ.8,27,049/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరువై ఏడు వేల నలభై తొమ్మిది మాత్రమే)**

షెడ్యూలు-ఎ:: స్థిరాస్తి వివరణ
కృష్ణా జిల్లా, గునడాలా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ ఈస్ట్, ఎంకిపాడు గ్రామపంచాయతి ఏరియా, ఎంకిపాడు గ్రామం వద్దగల ఆర్.ఎస్.నం.213/6 లో 189.0చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 14చ.గ.ల విడదీయలేని ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 340.0చ.అ.లు నిర్మాణ ఏరియా, 60.0చ.అ.ల ఉమ్మడి ఏరియా, 20.0చ.అ.ల పార్కింగ్ ఏరియాతో **"జ్ఞానశ్రీ రెసిడెన్సీ"** మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3 ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **ల్యాండ్ సరిహద్దులు: ఉత్తరం:** పొదిలి నరసింహా రావు ఆస్తి-45.30అ.లు, **దక్షిణం:** బత్తిన వేంకటేశ్వర రావు ఆస్తి-38.0అ.లు, **పడమర:** 6.0 వెడల్పు రోడ్డు 44.30అ.లు, **ఉత్తరం:** నయని రామకాంతారకం-38.0అ.లు, **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-4, **పడమర:** ఉమ్మడి కారిడార్, మెట్లు, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.

రిజర్వు ధర: రూ.7,00,000/-; ధరావత్తు (ఇఎండి): రూ.70,000/- బిడ్ పెంపుదల: రూ.5,000/-.

వేలం తేది: 28.08.2024, సమయం: మ॥ 12.00గం.ల నుండి మ॥ 01.00గం.లు వరకు.
అమ్మకం ముగింపు వరకు, ఒకవేళ బిడ్ కొనసాగినచో, ప్రతి బిడ్ కొరకు ఐదు నిమిషాల అపరిమిత పొడిగిందపుతో

ఏవేని సందేహాల కొరకు దయచేసి సంప్రదించండి:	శ్రీ బల్ల కరుణాకర్ రెడ్డి, మొబైల్: 7995545355, శ్రీ ఖాసిం వలి షేక్, ఫోన్ నం: 9492927472.

కెవైసి పత్రాలు& ధరావత్తుతోపాటు బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుచేయుటకు చివరి తేది: **26.08.2024న సా॥ 04:00గం.లు**
ఆస్తి పరిశీలన: ముందస్తు అనుమతితో ఏదేని పనిదినమున **24.08.2024న లేదా ముందుగా సా॥ 5:00గం.లకు ముందు.**

నియమాలు& షరతులు: (1) ఆసక్తిగల బిడ్డరుదారు ధరావత్తు రుజువు అనగా., యుటిఆర్ నంబరును ఇ-వేలంలో పాల్గొనుట కొరకు అభ్యర్థన లేఖ, సెల్ఫ్-అటెస్టెడ్ కాపీలుతోపాటు రుజువలను దాఖలుచేయవలెను అవి: (1) గుర్తింపు రుజువు (కెవైసి) అనగా., ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు మొ॥నవి, (2) ప్రస్తుత చిరునామా-సమాచార రుజువు, (3) బిడ్డరుదారు యొక్క పాన్ కార్డు, (4) వాలిడ్ ఇ-మెయిల్ ఐడి, (5) సంప్రదించాల్సిన నంబరు (6) ఒరిజినల్ పత్రాల స్కాన్డ్ కాపీలును ఇ-మెయిల్ ఐడి:Recovery@ikfhomefinance.com.కు దాఖలుచేయవలెను మరియు ఈ చిరునామాకు దాఖలుచేయగలరు: ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీసు, మై హోమ్ ట్విట్జా, 11వ అంతస్తు, ఎం హోటల్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, బి/ఎస్ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్, రాయిదుర్గ్, హైదరాబాద్, తెలంగాణ-500081. **(2) ధరావత్తు (ఇఎండి) వివరాలు: ధరావత్తు మొత్తాన్ని ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా డిపాజిట్‌చేయవలెను: ఖాతా నం.: 11520200014177, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152, బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: విజయవాడ-520 002. (3)** తదుపరి సందేహాల కొరకు బిడ్డరుదారు సంప్రదించండి: ఇ-వేలం తేదీకి ముందు, బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** బిల్డింగ్ 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గాం, హర్యానా-122015, https://www.bankeauctions.com, హెల్ప్ లైన్ +91-124-4302020/21/22/23/24, +91-9700333933, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com & telangana@c1india.com,

తేది: 09.08.2024, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్
వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం & ప్రజా పంపిణీ
(డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్), భారత ప్రభుత్వం
మనక్ భవన్, 9 బహదూర్ షా జాఫర్ మార్గ్, న్యూఢిల్లీ-110002

ప్రకటన నెం.03/2024/హెచ్‌ఆర్‌డి (డిప్యూటేషన్)

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పరిధిలోని చట్టబద్ధమైన సంస్థ. భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ. ఇది దేశంలో స్టాండర్డైజేషన్, ప్రోడక్ట్ అండ్ సిస్టమ్ సర్టిఫికేషన్, బంగారు/వెండి ఆభరణాల హాల్‌మార్కింగ్, లాబొరేటరీ టెస్టింగ్ మొదలైన రంగంలో కార్యకలాపాలను చేపడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణీకరణ మరియు ధృవీకరణకు కూడా బిఐఎస్ బాధ్యత వహిస్తుంది.

కింది పోస్టుల కోసం వ్యవసాయ రంగంలో డిప్యూటేషన్‌పై 03 ఖాళీల భర్తీకి కేంద్ర ప్రభుత్వం/ రాష్ట్ర ప్రభుత్వం/ విశ్వవిద్యాలయాలు/ గుర్తింపు పొందిన పరిశోధనా సంస్థలు/ చట్టబద్ధమైన/ అటానమస్ ఆర్గనైజేషన్లు/పిఎస్‌యులలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు లేదా సాంకేతిక నిపుణుల నుండి **బిఐఎస్** దరఖాస్తులను ఆహ్వానిస్తుంది:

1) 7వ సీపిసి ప్రకారం పే మ్యాట్రిక్స్‌లోని లెవెల్-11లో సైంటిస్ట్- సి
2) 7వ సీపిసి ప్రకారం పే మ్యాట్రిక్స్‌లోని లెవెల్-12లో సైంటిస్ట్- డి

1) అర్హత మరియు అనుభవం అవసరం:

పోస్ట్ పేరు	డిప్యుటేషన్ కోసం విద్యా అర్హతలు	డిప్యుటేషన్ కోసం అనుభవం
శాస్త్రవేత్త- సి	**అవసరం:** అగ్రికల్చర్‌లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/సంస్థ నుండి బ్యాచిలర్ డిగ్రీ మరియు 60% మార్కులతో కింది విభాగాల్లో ఏదైనా మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉండాలి (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విషయంలో 50% మార్కులు): i) వ్యవసాయ శాస్త్రం ii) సాయిల్ సైన్సెస్ / సాయిల్ సైన్స్& అగ్రికల్చరల్ కెమిస్ట్రీ iii) అగ్రికల్చరల్ ఎంటమాలజీ/ ఎంటమాలజీ iv) అగ్రికల్చరల్ కెమికల్స్ / కెమిస్ట్రీ **కావాల్సినది:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/సంస్థ నుండి డాక్టరేట్ డిగ్రీ	(ఎ) (i) రెగ్యులర్ ప్రాతిపదికన సారూప్య పదవిని కలిగి ఉండటం; లేదా; (ii) పే మ్యాట్రిక్స్‌లో లెవల్ 10 (రూ.56100-177500)లో రెగ్యులర్ ప్రాతిపదికన అపాయింట్‌మెంట్ తర్వాత రెండర్ చేసిన గ్రేడ్‌లో ఐదేళ్ల సర్వీస్ లేదా తత్సమానం; మరియు (బి) స్టాండర్డైజేషన్ లేదా క్వాలిటీ అస్యూరెన్స్ లేదా టెస్టింగ్ లేదా ప్రొడక్షన్ లేదా డిజైన్ లేదా రీసెర్చ్ రంగంలో నాలుగు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.
శాస్త్రవేత్త-డి		(ఎ) (i) రెగ్యులర్ ప్రాతిపదికన సారూప్య పదవిని కలిగి ఉండటం; లేదా (ii) పే మ్యాట్రిక్స్‌లో లేదా తత్సమానంలో లెవల్ 11 (రూ.67700-208700)లో రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం తర్వాత అందించబడిన గ్రేడ్‌లో ఐదేళ్ల సర్వీస్‌తో, మరియు (బి) స్టాండర్డైజేషన్ లేదా క్వాలిటీ అస్యూరెన్స్ లేదా టెస్టింగ్ లేదా ప్రొడక్షన్ లేదా డిజైన్ లేదా రీసెర్చ్ రంగంలో ఎనిమిది సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

2) వేతనాలు: సైంటిస్ట్-సి కి 7వ పీసిపి ప్రకారం పే మ్యాట్రిక్స్‌లో లెవల్-11, సైంటిస్ట్-డి, కొరకు 7వ పీసిసి ప్రకారం పే మ్యాట్రిక్స్‌లో లెవల్-12 డి.ఏ, హెచ్‌ఆర్‌ఏ మరియు కేంద్ర ప్రభుత్వ ధరలకు రవాణా భత్యం. బ్యూరో యొక్క నియమాల ప్రకారం ఇతర ప్రయోజనాలలో పెన్షన్ కంట్రిబ్యూషన్, గ్రాట్యుటీ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ మరియు ఎల్‌టిసి.
3) డిప్యుటేషన్ కాలం : 02 సంవత్సరాలు
4) గరిష్ట వయస్సు: 56 సంవత్సరాలు (దరఖాస్తు చివరి తేదీ నాటికి)
5) స్టేషన్: ఢిల్లీ-ఎన్‌సిఆర్
6) ఎలా దరఖాస్తు చేయాలి: అభ్యర్థులు, ఏ కేటగిరీతో సంబంధం లేకుండా, పోస్ట్‌కు అవసరమైన అర్హత ప్రమాణాలను పూర్తి చేసేవారు, **అనుబంధం 1**లో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో సరైన ఛానెల్ ద్వారా తమ దరఖాస్తులను వయస్సు, అర్హతలు మరియు అనుభవానికి సంబంధించిన ధృవీకరణ పత్రాల కాపీలతో పాటుగా **"హెడ్ (హెచ్‌ఆర్‌డి), బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్, న్యూఢిల్లీ-110002"** వారికి చేరునట్లుగా పంపించాలి.
7) వివరణాత్మక ప్రకటన బిఐఎస్ వెబ్‌సైట్: www.bis.gov.in లో అందుబాటులో రాన్నాయి. దరఖాస్తులు **10.08.2024 నుండి చివరి తేదీ 23.09.2024** వరకు ఆమోదించబడతాయి,కవరు కుడివైపు మూలన ఉన్న "సైంటిస్ట్-సి/సైంటిస్ట్-డి పోస్ట్ కోసం దరఖాస్తు"అని వ్రాసి ఉన్న ఎన్వలప్‌లో **రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్‌పోస్ట్** ద్వారా మాత్రమే దరఖాస్తు పంపాలి. దరఖాస్తుల సమర్పణ యొక్క ఇతర మార్గాలు/విధానాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబడవు.
8) దరఖాస్తు రుసుము: నిల్
9) బిఐఎస్ ఎటువంటి కారణాలను కేటాయించకుండా ప్రక్రియను సవరించడం/ రీషెడ్యూల్ చేయడం/ రద్దు చేయడం/సస్పెండ్ చేయడం వంటి హక్కును కలిగి ఉంది. బిఐఎస్ యొక్క నిర్ణయమే అంతిమమైనది మరియు దీనికి సంబంధించి ఎటువంటి అప్పీల్ స్వీకరించబడదు.

తేదీ: 10 ఆగస్టు 2024
ప్రదేశం: న్యూఢిల్లీ

హెడ్ (హెచ్‌ఆర్‌డి)
బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

CBC 08103/12/0008/2425

ఆర్‌జియుకెటిలో కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటి నూజివీడు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండో జనరల్ కౌన్సెలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌లకు కలిపి 238 మందిని పిలువగా 134 మంది ప్రవేశాలు పొందారు. ఆర్‌కె వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌లకు కలిపి 518 మందిని పిలువగా 310 మంది ప్రవేశాలు పొందారు.

సిటియులో యుజి అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విసి ప్రొఫెసర్ కట్టమని తెలిపారు. బిఎస్సీ కెమిస్ట్రీ, బోటని, జియాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్, బిబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లలో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఇటీవల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) నిర్వహించిన సియుఇటి పరీక్ష రాసిన వారంతా దరఖాస్తు చేసేందుకు అర్హులని తెలిపారు.

అతి తక్కువ ఫీజులతో, అత్యున్నత విద్యా ప్రమాణాలు గలిగిన విద్య అందించబడుతుందని, దానితోపాటు విద్యార్ధి సర్వతోముఖాభివృద్ధికి, ఉద్యోగ ఉపాది కల్పనకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.

యుజి ప్రోగ్రామ్‌లకు దరఖాస్తు చేయదలచిన వారు www.ctuap.ac.in లేదా https://ctuapcuet.samarth.edu.in ద్వారా తమ పేరును ఈనెల 16వం తేదీ లోగా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్‌ను లేదా ఫోన్ నెంబర్ 0892296033ను గాని యూనివర్సిటీ పనివేళలలో సంప్రదించాలని విసి తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న కార్మిక శాఖ మంత్రి సుభాష్

ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజాశక్తి-అంబాజీపేట (కోనసీమ జిల్లా)

తనపై పేటిఎం బ్యాచ్ చేసిన ఆరోపణలు నిరూపిస్తే వెంటనే మంత్రికి శాసన సభ్యత్వానికి రాజీనామా చేసేందుకు సిద్ధమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సవాల్ విసిరారు. కోనసీమ జిల్లా అంబాజీపేటలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌లో గంజాయి సప్లై చేసేవాళ్లు పట్టుబడితే తన అనుచరులంటూ ఒక పత్రిక, చానెల్‌లో ఆరోపిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. గంజాయి సప్లై చేసేవాళ్లు, అమ్మేవాళ్లు వివరాలు తెలిపితే వాళ్ల వివరాలు గోప్యంగా ఉంచి ప్రభుత్వంతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా రూ.5 వేలు పారితోషం ఇస్తానని ప్రకటించారు. మాదకద్రవ్యాలు వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలై, తమ భవిష్యత్తును పాడు చేసుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని భరోసా కల్పించారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల నేతత్వంలో సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలలో భాగస్వాములై ప్రోత్సహిం చాలని ఆయన కోరారు. సమావేశంలో పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్య నారాయణ, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, జనసేన ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, బొంతు పెదబాబు, అరిగెల సూరిబాబు, వాసంశెట్టి చినబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS — Translating Dreams into Reality
CIN No.: L85110KA1987PLC008699
డి.నెం.4-1-1, గాయత్రీ ప్లాజా, 1వ అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్: 0863-2333064, సెల్: 76250 79146
ఇ-మెయిల్: guntur@canfinhomes.com

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
APPENDIX-IV-A [see proviso to rule 9 (1)]

తేది : 09.08.2024 ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

తేది : 02-08-2024 ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — కానూరు బ్రాంచి (14621): 6-102/1, కార్మెల్ చర్చి దగ్గర, కానూరు - 520007

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE - 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

తేది : 07-08-2024 స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

షెడ్యూల్ ఆస్తి

తేది : 02-08-2024 ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తేది : 05-08-2024 ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తేది : 31-07-2024 ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తేది : 12-07-2024 ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'డబుల్ ఇస్మార్ట్'తో ఎంజాయ్ చేస్తారు : సంజయ్‌దత్

'తెలుగు సినిమా డైనమిక్స్‌ని మార్చిన తెలుగు డైరెక్టర్ పూరీ జగన్నాథ్ సార్. డబుల్ ఇస్మార్ట్‌లో నన్ను భాగం చేసి బిగ్‌బుల్ చూపిస్తున్నందు మీకు థ్యాంక్స్. రామ్‌తో పనిచేయటంతో చాలా మజా వచ్చింది. డబుల్ ఇస్మార్ట్‌ని ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు' అని బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ అన్నారు. రామ్ పోతినేని, కావ్యా థాపర్ జంటగా పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మించారు. ఈనెల 15న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాను విడుదల చేస్తుంది. మణిశర్మ సంగీతాన్ని అందించారు. 'బిగ్‌బుల్..' అంటూ సాగే పాటని ముంబైలో జరిగిన ఈవెంట్‌లో విడుదల చేశారు. భాస్కరభట్ల రవికుమార్ సాహిత్యాన్ని అందించారు. ఈ పాటని పృథ్వీ చం, సంజన కల్మంజే పాడారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ 'డబుల్ ఇస్మార్ట్'తో ఉత్తరాది ప్రేక్షకుల ముందుకు రావటం ఆనందంగా ఉంది. సంజయ్‌దత్‌తో పనిచేయటం గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. పూరీ జగన్నాథ్ మాట్లాడుతూ 'సంజయ్ బాబాకి నేను బిగ్ ఫ్యాన్‌ని.ఆయన 'డబుల్ ఇస్మార్ట్ ' చేయటం చాలా హ్యాపీగా ఉంది' అని అన్నారు. ఈ వేడుకలో ఛార్మీ, కావ్యా థాపర్, పూరి కనెక్ట్స్ సిఇఒ విష్, నటుడు ఆలీ మాట్లాడారు.

సుప్రీంకోర్టులో 'లాపతా లేడీస్' చిత్ర ప్రదర్శన

భారత సర్వోన్నత న్యాయస్థానం 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటోంది. కోర్టు ఆవరణలోని ఆడిటోరియంలో బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్' చిత్రాన్ని శుక్రవారం ప్రదర్శించారు. లింగ సమానత్వం ఇతివృత్తంగా రూపొందించిన ఈ చిత్రాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, రిజిస్ట్రీ సభ్యులు తిలకించారు. ఈ సినిమా స్క్రీనింగ్‌కు చిత్ర నిర్మాత, బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్‌తోపాటుగా చిత్ర దర్శకులు కిరణ్‌రావు హాజరయ్యారు. సమాజంలో లింగ సమానత్వం అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తి నొక్కిచెప్పడంలో భాగంగా ఈ స్క్రీనింగ్ జరిగింది. ఈ చిత్రం ప్రస్తుతం నెట్‌ఫ్లిక్‌లో ప్రసారమవుతోంది. కిరణ్‌రావు, అమీర్‌ఖాన్, జ్యోతిదేశ్ పాండే 'లాపతా లేడీస్ చిత్రాన్ని నిర్మించారు. మార్చి 1న ఈ సినిమా విడుదలైంది. ఈ చిత్రంలో నితాన్షి గోయెల్, ప్రతిభారంతా,స్పర్ష్ శ్రీ వాస్తవ, ఛాయా కదమ్, రవి కిషన్ నటించారు. రామ్ సంపత్ సంగీతాన్ని అందించారు.కొత్తగా పెళ్లయిన ఇద్దరు గ్రామీణ ప్రాంతానికి చెందిన వధువులు రైలు ప్రమాదంలో తప్పిపోయిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 48వ టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రం ప్రదర్శితమై సినీ ప్రేమికుల నుంచి ప్రశంసలు అందుకుంది.

ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ మూవీ లాంచ్

ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో కొత్త సినిమా శుక్రవారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తారక్, ప్రశాంత్ నీల్ కుటుంబాలతోపాటుగా నిర్మాతలు కూడా పాల్గొన్నారు. గతంలోనే ఈ ప్రాజెక్టు ప్రకటించినా ప్రస్తుతం షూటింగ్ దశకు వచ్చింది. ఎన్టీఆర్ 'దేవర'తో బిజీ ఉన్న విషయం తెలిసిందే. ప్రశాంత్ నీల్ 'సలార్' పూర్తిచేశారు. ఇప్పుడు ఎన్టీఆర్ సినిమా ప్రారంభోత్సవం రోజునే విడుదల తేదీ కూడా ప్రకటించారు. 2026 జనవరి 9న విడుదల చేస్తామంటూ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఇదే సమయంలో ప్రశాంత్ నీల్ 'సలార్ 2' కూడా పూర్తిచేస్తానని కూడా ప్రకటించారు.



రెజ్లింగ్‌లో అమన్‌కు కాంస్యం

పిన్న వయస్కుడిగా రికార్డు

పారిస్: రెజ్లింగ్ పురుషుల 57కిలోల విభాగంలో అమన్ సెహ్రావత్ కాంస్యం పతకం సాధించాడు. శుక్రవారం జరిగిన కాంస్య పతక పోటీలో అమన్ 13-5పాయింట్ల తేడాతో డారెన్ కర్జ్(ప్యూర్టోరికా)ను చిత్తుచేశాడు. ఈ విజయంతో ఒలింపిక్స్‌లో పతకం సాధించిన పిన్న వయస్కుడిగా(21ఏళ్ల 24రోజులు) రికార్డుపుటల్లోకెక్కాడు. అంతకుముందు ఈ రికార్డు పివి సింధు(21ఏళ్ల ఒక నెల 14రోజులు) పేర ఉండేది. హోరాహోరీ పతక పోరులో అమన్ తొలుత 1-3తో వెనుకబడ్డా.. ఆ తర్వాత వరుసగా పాయింట్లు సాధించి భారత్‌కు ఐదో కాంస్య పతకాన్ని ఖాయం చేశాడు. సెమీస్‌లో జపాన్‌కు చెందిన హిగూచి చేతిలో 0-10తో ఓడిన అమన్.. కాంస్య పతక పోటీలో సత్తాచాటాడు. స్వర్ణ పతక పోటీలో హిగూచి 4-2పాయింట్ల తేడాతో అమెరికాకు చెందిన స్పెన్సర్ రిచర్డ్ లీపై విజయం సాధించాడు. రజత పతకం అమెరికాకు దక్కింది. ఈ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ విభాగంలో భారత్‌కు దక్కిన ఏకైక పతకం ఇదే. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో బజరంగ్ పునియా 65కిలోల విభాగంలో కాంస్యం, 57కిలోల విభాగంలో రవి దహియ రజిత పతకాలు సాధించారు.

శ్రీజేశ్‌కు అరుదైన గౌరవం

మను భాకర్‌తో కలిసి ముగింపు వేడుకల పతాకధారిగా అవకాశం

హాకీ ఆటగాళ్లు ఒక్కొక్కరికి పంజాబ్ రూ.కోటి, ఒడిస్సా రూ.15లక్షలు నజరానా



పారిస్: భారత హాకీజట్టు గోల్‌కీపర్ శ్రీజేశ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో పతాకధారిగా భారత యువ షూటర్ మను భాకర్‌తో కలిసి త్రివర్ణ పతకాన్ని మోయనున్నాడు. భారత ఒలింపిక్ సంఘం(ఐఒఎ) శుక్రవారం తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. క్రీడాకారుల అభీష్టం మేరకు శ్రీజేశ్‌ను కూడా పతాకధారిగా ఎంపిక చేసినట్లు ఐఒఎ అధ్యక్షురాలు పటిటి ఉష వెల్లడించారు. శ్రీజేశ్ గత రెండు దశాబ్దాలకుపైగా భారత్ క్రీడలకు, హాకీకి అద్భుతమైన సేవలందించారన్నారు. జావెలిన్ త్రోలో రజతం సాధించిన నీరజ్ చోప్రాతో తాను మాట్లాడా నని.. ముగింపు వేడుకల్లో శ్రీజేశ్ పతాకధారిగా ఉండేందుకు అతడు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. 'మీరు నన్ను అడగకపోయినా.. నేను శ్రీ భాయ్ పేరు సూచిస్తాను' అని నీరజ్ పేర్కొన్నట్లు ఉష తెలిపారు. ఇక, పారిస్ ఒలింపిక్స్‌లో భారత యువ షూటర్ మను భాకర్ రెండు పతకాలు సాధించి సత్తా చాటిన విషయం తెలిసిందే. తాజాగా భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది. అనంతరం సీనియర్ గోల్ కీపర్ శ్రీజేశ్ తన హాకీ కెరీర్‌కు వీడ్కోలు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో అతడికి ఈ అరుదైన గౌరవం లభించడం విశేషం. గురువారం రాత్రి ఉత్కంఠభరితంగా సాగిన పురుషుల హాకీ కాంస్య పతక పోటీలో భారత్ 2-1గోల్స్ తేడాతో స్పెయిన్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. దీంతో వరుసగా రెండో ఒలింపిక్స్‌లోనూ భారత్ కాంస్య పతకంతో సత్తా చాటింది. స్వర్ణ పతక పోటీలో నెదర్లాండ్స్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో జర్మనీని చిత్తుచేసింది. నిర్ణీత సమయం ముగిసే సరికి ఇరుజట్లు 1-1గోల్స్‌తో సమంగా నిలువగా.. షూటౌట్‌లో నెదర్లాండ్స్ 3-1గోల్స్‌తో గెలిచింది. దీంతో నెదర్లాండ్స్‌కు స్వర్ణం, జర్మనీకి రజత పతకాలు దక్కాయి. ఇక మహిళల విభాగంలో కాంస్య పతకం అర్జెంటీనా చేజిక్కించుకోగా.. నెదర్లాండ్స్-చైనా జట్ల మధ్య స్వర్ణ పతక పోటీ జరగనుంది.

భారత జూనియర్ హాకీ టీమ్ ప్రధాన కోచ్‌గా శ్రీజేశ్

సీనియర్ గోల్ కీపర్ శ్రీజేశ్‌ను భారత జూనియర్ హాకీ టీమ్ ప్రధాన కోచ్‌గా ఎంపికయ్యాడు. అతడిని జూనియర్ పురుషుల టీమ్‌కు ప్రధాన కోచ్‌గా నియమిస్తూ హాకీ ఇండియా(హెచ్‌ఐ) నిర్ణయం తీసుకుంది. కేరళకు చెందిన శ్రీజేశ్ 2004లో జాతీయ జూనియర్ జట్టులోకి అరంగేట్రం చేసి 2024లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

పంజాబ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టు సభ్యులకు భారీ నజరానా లభించనుంది. హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని హాకీ జట్టు సభ్యులు ఒక్కొక్కరి కోటి రూపాయలు చొప్పున నగదు ప్రైజ్‌మనీని అందజేయనున్నట్లు పంజాబ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ శుక్రవారం ఎక్స్(ట్విటర్)లో ఈ విషయాన్ని వెల్లడించారు.

ఒడిస్సా ప్రభుత్వం రూ.15లక్షలు...

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టు సభ్యులకు భారీ నజరానా లభించనుంది. హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని హాకీ జట్టు సభ్యులు ఒక్కొక్కరి రూ.15లక్షల చొప్పున నగదు ప్రైజ్‌మనీని అందజేయనున్నట్లు ఒడిస్సా ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అలాగే కోచ్, సహాయ సిబ్బందికి రూ.10లక్షలు చొప్పున్న అందజేయ నున్నట్లు ముఖ్యమంత్రి మోహన్ చరణ్ తెలిపారు. ఒడిస్సా హాకీ ఆటగాడు అమిత్ రోహిదాస్‌కు రూ.4కోట్లు నగదును ప్రత్యేక బహుమతిగా అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

వివేక్ సాగర్‌కు డిఎస్పీ ఉద్యోగం..

మధ్యప్రదేశ్ హాకీ ప్లేయర్ వివేక్ సాగర్ ప్రసాద్‌కు ఆ రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో వివేక్ సాగర్‌కు ప్రభుత్వం తరపున రూ.కోటి రివార్డుతో పాటు గౌరవ డిఎస్పీగా ఉద్యోగం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 52ఏళ్ల తర్వాత తొలిసారిగా భారత్ ఒలింపిక్స్‌లో వరుసగా రెండో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీజట్టు

పతకాల పట్టిక(టాప్-10)

దేశం	స్వ	ర	కా	మొ
1. చైనా	32	25	20	77
2. అమెరికా	31	38	36	105
3. ఆస్ట్రేలియా	18	15	14	47
4. ఫ్రాన్స్	14	19	22	55
5. బ్రిటన్	14	19	22	55
7. జపాన్	13	8	13	34
6. ద.కొరియా	13	8	7	28
8. ఇటలీ	11	11	11	33
10. జర్మనీ	11	9	8	28
9. నెదర్లాండ్స్	11	6	9	26
65. ఇండియా	0	1	5	6

గమనిక: స్వ:స్వర్ణం, ర:రజతం; కా:కాంస్యం; మొ:మొత్తం

మీకోసం

తులసి ఆకులు నీళ్లలో వేసుకొని ప్రతిరోజూ తాగుతుంటే గొంతు ఇన్ఫెక్షన్ తగ్గుతుంది.

జీవన సౌరభం

పనిచేసే ప్రతిసారీ సత్ఫలితాలు రాకపోవొచ్చు. కానీ పని చేయకపోతే ఏ ఫలితమూ రాదు.

JEEVANA జీవన the family

రైతుకు ప్రోత్సాహం



ఒకసారి రవి చదివే పాఠశాలకు ఒక దాత వచ్చి పిల్లలందరికీ కొంత డబ్బులు ఇచ్చి వారికి ఇష్టమైన తినుబండారాలు కొనుక్కొమ్మని చెప్పాడు. పిల్లలు విరామ సమయంలో అక్కడికి దగ్గర్లో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి తమకిష్టమైనది కొనుక్కున్నారు. రవి మాత్రం ఏమీ కొనుక్కోకుండా దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.

అప్పుడు అతని మిత్రుడు వేణు, రవితో 'ఒరేయ్! ఆ తాత మనకు ఏదైనా కొనుక్కోమని డబ్బు ఇస్తే నీవు ఏమి కొనుక్కోలేదు సరి కదా ఎవరికోసమో దిక్కులు చూస్తున్నావు? నీకు ఎవరు కావాలి రా?' అని అడిగాడు.

అప్పుడు రవి 'అరేయ్! నేను ఒక ముసలమ్మ వద్ద కొనుక్కోవాలని చూస్తున్నాను. ఆమె కోసమే ఎదురు చూస్తున్నాను' అన్నాడు.

ఇంతలో ఆ ముసలమ్మ అక్కడికి పండ్లు, దోసకాయలతో వచ్చింది. రవి ఆమె వద్దకు వెళ్లి వాటిని కొనుక్కున్నాడు. తరగతిలోనికి తిరిగి వెళ్ళిన తర్వాత మాస్టారు అందర్నీ ఏమి కొనుక్కున్నారని ప్రశ్నించారు. అందరూ తాము కొనుక్కున్న వాటి గురించి చెప్పారు. రవి పండ్లు, దోస కాయలను కొనుక్కున్నాడని వేణు చెప్పేసరికి అందరూ నవ్వారు.

అప్పుడు మాస్టారు వారిని వారించి, 'రవీ! అందరికీ భిన్నంగా నువ్వు ఈ పండ్లు, దోసకాయలను ఎందుకు కొనుక్కున్నావో తెలుసుకోవచ్చా?' అని అడిగారు. అప్పుడు రవి 'మాస్టారూ! ఈ పండ్లు, దోసకాయలను తింటే మంచిదని నా అభిప్రాయం. వీటిని తినడం వల్ల మన శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. వాటిని కొనడం ద్వారా ఒక రైతును ప్రోత్సహించినట్లు అవుతుంది. ఆ ముసలమ్మకు ఒక మనవడున్నాడు. ఒకరోజు అతడు ఒక బెలూన్ కోసం మారాం చేసాడు. ఆమె వద్ద డబ్బులు లేవు. నేను ఇవ్వబోతే తీసుకోకుండా, 'తరువాత ఎప్పుడైనా కొనిపెడతానులే బాబూ. ఊరికే డబ్బులు ఇవ్వొద్దు' అంది. అందుకే ఆమె వద్ద వీటిని కొన్నాను మాస్టారు' అని రవి చెప్పాడు. అది విని మాస్టారుతో పాటు తరగతి పిల్లలంతా రవిని అభినందించి ఆ మరునాడు వారు కూడా పండ్లను, దోసకాయలను ఆ ముసలి అవ్వ వద్ద కొనుక్కొని తిన్నారు. పండ్ల బుట్ట అంతా ఖాళీ అవ్వడంతో ముసలమ్మ ఎంతో సంతోషించింది.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, ధర్మపురి, 99085 54535



బొమ్మలతో పదాలు

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన జంట బొమ్మల ఇంగ్లీషు పేర్లను కలిపి రాస్తే, మరో పదం వస్తుంది. ట్రై చేయండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

ఏల యశ్వంత్, 8వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలం : నిజాంపేట్, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఒకే సరిహద్దు - ఇద్దరు అమ్మలు

నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవి



అర్షద్ నదీమ్ తల్లి రజియా పర్వీన్

అటు పాకిస్తాన్... ఇటు ఇండియా. ఈ రెండు దేశాల మధ్య ఏ మ్యాచ్ అయినా సరే పోటాపోటీగా సాగాల్సిందే! ఒలింపిక్స్‌లో గురువారం జరిగిన జావెలిన్ త్రో ఫైనల్స్ కూడా దీనికి మినహాయింపు కాదు. ఫైనల్స్‌లో పాకిస్తాన్‌కు చెందిన అర్షద్ నదీమ్, భారత్ క్రీడాకారుడు నీరజ్ చోప్రాల మధ్య పోటాపోటీ నెలకొందనగానే రెండు దేశాల్లోనూ ఉత్కంఠ! క్రీడాభిమానులు టీవీలకు అతుక్కుపోయి మరీ చూశారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో అర్షద్ నదీమ్ 92.97 మీటర్లు జావెలిన్ విసిరి స్వర్ణం సాధించారు. నీరజ్ చోప్రా 89.45 మీటర్లతో రజత పతాకాన్ని పొందిన విషయం తెలిసిందే.

రెండు దేశాల్లో నెలకొన్న భావోద్వేగ పరిస్థితులకు భిన్నంగా వీరిద్దరి తల్లులు స్పందించారు. ఆశ్చర్యకరంగా వీరి స్పందన ఒకే మాదిరి ఉంది! సరిహద్దులకు చెరో వైపు, వేరు వేరు దేశాల్లో ఉన్న వీరు... అమ్మ ఎవరికైనా అమ్మేనని నిరూపించారు. ఇద్దరు క్రీడాకారులపై వీరు కురిపించిన ప్రేమ వర్షం సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యింది. క్రీడా స్ఫూర్తికి అసలైన అర్థంగా నిలిచింది. 'గోల్డ్ జిస్ కా హై, వో భీ హమారా హీ లడ్కా హై. యే బాత్ సిర్ఫ్ ఏక్ మా హె, కెహ్ శక్తి హై' ఇదీ వారి స్పందన...!

నీరజ్ కూడా మా అబ్బాయే...

'మీరు అలా అడుతున్నారేంటి. నీరజ్ కూడా మా అబ్బాయే' ఇది అర్షద్ నదీమ్ తల్లి రజియా పర్వీన్ స్పందన. మ్యాచ్ అనంతరం పాకిస్తాన్‌కు చెందిన 'ఇండి ఉర్దూ' అనే ఛానల్ రిపోర్టర్ నీరజ్ చోప్రాపై సాధించిన విజయం గురించి మాట్లాడమని అడిగినప్పుడు క్షణం కూడా ఆగకుండా ఆమె నోటివెంట వచ్చిన మాటలివి! ఆ తరువాత 'మీకు సందేహం అక్కర్లేదు. నీరజ్ గెలుపు కోసం కూడా నేను ప్రార్థించాను. నిజానికి వారిద్దరు మంచి స్నేహితులు. ఇంకా చెప్పాలంటే సోదరుల్లాంటి వారు. మ్యాచ్‌లోనే పోటీపడతారు. ఇద్దరిలో ఎవరు గెలిచినా మాకు సంతోషమే, ఇద్దరూ గెలిస్తే మహా సంతోషం' అని ఆమె అన్నారు.

పారిస్ ఒలింపిక్స్ జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా రికార్డు పతకం సాధించాడు. గురువారం అర్ధరాత్రి జరిగిన ఫైనల్లో నీరజ్(89.45మీ.) రెండోస్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నాడు. అర్షద్ నదీమ్(పాకిస్తాన్ 92.97మీ.) స్వర్ణం, పీటర్ ఆండర్సన్(గ్రెనెడా 88.54మీ.) కాంస్య పతకం సాధించారు.

బంగారం కూడా మా బిడ్డకే ...

'బంగారం కూడా మా బిడ్డకే వచ్చింది. మేము చాలా సంతోషంతో ఉన్నాం' అని నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవి స్పందించారు. మీడియా ప్రతినిధులు ఆమెను చోప్రా రజతం సాధించడం, పాకిస్తాన్‌కు చెందిన అర్షద్ స్వర్ణం పొందడంపై మాట్లాడమని కోరగా ఆమె స్పందించిన తీరిది. ' రజతం పొందిన చోప్రా మాత్రమే మా బిడ్డ కాదు. బంగారం గెలిచిన అర్షద్ కూడా మా బిడ్డే! మేం చాలా సంతోషంగా ఉన్నాం. అర్షద్ చాలా మంచివాడు. బాగా ఆడతాడు. మాకు ఆ తేడా లేదు. వారిద్దరు మరిన్ని పతకాలు సాధించాలని కోరుతున్నా'. అని ఆమె అన్నారు.

స్నేహం ఇలా..

గతంలో చాలాసార్లు నదీమ్‌కి మద్దతుగా నిలిచాడు. ఈ ఏడాది ప్రారంభంలోనే నదీమ్ 'తన దగ్గరున్న జావెలిన్ దెబ్బతిందని, కొత్త పరికరం కావాలని పారిస్ ఒలింపిక్స్ కంటే ముందుగానే దాన్ని సమకూర్చమ'ని అభ్యర్థిస్తూ ఆ దేశ జాతీయ ఫెడరేషన్‌కి ఓ లేఖ రాశాడు. దీన్ని తెలుసుకున్న నీరజ్ ఎంతో ఆవేదనగా నదీమ్‌కి సాయపడమని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరాడు.

'నదీమ్ ఇలాంటి పరిస్థితిలో ఉండడం నమ్మశక్యంగా లేదు. కొత్త జావెలిన్ త్రో కొనుక్కోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న నదీమ్ మేటి ఆటగాడు. అలాంటి వాడికి జావెలిన్ తయారీ దారులైనా ముందుకొచ్చి సాయం చేయాలి. అప్పుడే ఓ ఆటగాడికి నిజమైన మద్దతు దొరికినట్లు' అని చెబుతూ నదీమ్‌కి సాయపడమని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68